PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 132 | విజయవాడ, శనివారం 14 డిసెంబర్ 2024 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Saturday 14 December 2024 | Rs

రాష్ట్రాన్ని అదాని ప్రదేశ్‌గా మార్చారు

- కార్పొరేట్ల కోసమే జమిలి ఎన్నికలు : వి శ్రీనివాసరావు
- సిపిఎం ప్రకాశం జిల్లా మహాసభ సందర్భంగా చీమకుర్తిలో భారీ ప్రదర్శన, బహిరంగ సభ

8

రాజ్యసభకు ముగ్గురు ఏకగ్రీవం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సానా సతీష్ | బీదా మస్తాన్‌రావు | ఆర్ కృష్ణయ్య

రాష్ట్రం నుంచి రాజ్యసభ సభ్యులుగా టిడిపి నుంచి సానా సతీష్, బీదా మస్తాన్‌రావు, బిజెపి నుంచి ఆర్ కృష్ణయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాజ్యసభ బరిలో ఎవరూ లేకపోవడంతో వీరి ఎన్నిక లాంఛన ప్రాయమైంది. ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు చీఫ్ ఎలక్టోరల్ అధికారి వివేక్ యాదవ్ శుక్రవారం వెల్లడించారు. రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైనట్లు ధ్రువీకరణ పత్రాలను ముగ్గురు అభ్యర్థులు ఎన్నికల రిటర్నింగ్ అధికారి నుంచి అందుకున్నారు. తాము ఏకగ్రీవంగా ఎన్నికయ్యేందుకు సహకరించిన సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు.

దశ దిశ మార్చడమే లక్ష్యం

'స్వర్ణాంధ్ర విజన్ 2047' ఆవిష్కరణలో చంద్రబాబు • పరిశ్రమలు ఎక్కడొచ్చినా రైతుల భాగస్వామ్యం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర దశ, దిశను మార్చి తెలుగు జాతిని ప్రపంచంలో ఉన్నతస్థానంలో నిలపడమే స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. విజయవాడలోని ఇందిరాగాంధీ స్టేడియంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో స్వర్ణాంధ్ర విజన్ - 2047 డాక్యుమెంటును ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్‌తోపాటు మంత్రులూ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తొలుత మహిళలు, విద్యార్థులతో కొద్దిసేపు చంద్రబాబు మాట్లాడారు. ప్రకృతి వ్యవసాయ మహిళా రైతులను పలకరించారు. స్టాళ్లను పరిశీలించారు. విజన్ డాక్యుమెంటులో భాగస్వాములైన వారితోనూ చర్చించారు. డాక్యుమెంట్ ఆవిష్కరణ సందర్భంగా అందరూ దానిపై సంతకాలు చేశారు. ఆవిష్కరణ అనంతరం సిఎం మాట్లాడుతూ దేశాన్ని అగ్రదేశంగా మార్చాలనే లక్ష్యంతో వికసిత భారత్ 2047ను కేంద్రం తీసుకొచ్చిందని, దానిలో భాగంగానే రాష్ట్రంలో విజన్ 2047 తీసుకువచ్చామని చెప్పారు. గతంలో రూపొందించిన విజన్ 2020 స్ఫూర్తితో 2047 రూపొందించామని తెలిపారు. పేదరిక నిర్మూలన, ఉపాధి కల్పన, నైపుణ్యం మానవ వనరుల అభివృద్ధి, నీటి భద్రత, రైతు వ్యవసాయ సాంకేతికత, ప్రపంచస్థాయి పంపిణీ, శక్తి, ఇంధనాల వ్యయ నియంత్రణ, పరిపూర్ణ ఉత్పాదకత వంటి విధానాలతో తాజా విజన్ రూపొందించినట్లు చెప్పారు. 2047 నాటికి తలసరి ఆదాయాన్ని 42 వేల డాలర్లకు చేర్చాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామన్నారు. వ్యవసాయం, పారిశ్రామిక, సేవా, టెక్ ఇలా అన్ని రంగాల్లో ప్రపంచ మార్కెట్‌తో పోటీపడేలా ప్రత్యేక కార్యాచరణలో ముందుకెళుతున్నామని సిఎం చెప్పారు.

స్వర్ణాంధ్ర విజన్ - 2047 డాక్యుమెంటును ఆవిష్కరిస్తున్న చంద్రబాబు, పక్కన పవన్‌కల్యాణ్, లోకేష్ తదితరులు

20 పాలసీలు కూడా

విజన్ డాక్యుమెంట్‌తోపాటు 20 పాలసీలను రాష్ట్రప్రభుత్వం తీసుకొచ్చినట్లు చంద్రబాబు చెప్పారు. రాబోయే రోజుల్లో రూ.20 లక్షల కోట్ల నుండి రూ.30 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి రావాలని, ఐదేళ్లలో 20 లక్షల మందికి ఉపాధి కల్పించాలనే ఆలోచనతో విజన్ డాక్యుమెంట్ తెచ్చినట్లు చెప్పారు. ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ వల్ల రాష్ట్రం ఎనర్జీ హబ్‌గా తయారవుతుందని, ఇందులో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు రావాలని, 7.50 లక్షల మందికి ఉపాధి కల్పించాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు తెలిపారు. ఎక్కడ పరిశ్రమలు వస్తే అక్కడ రైతులను భాగస్వాములను చేయాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోందని పేర్కొన్నారు. అమరావతి రైతులపై కేసులను విత్‌డ్రా చేసుకుంటామని చెప్పారు.

వ్యవస్థల బలోపేతంతోనే ప్రజలకు మేలు : పవన్ కల్యాణ్

వికసిత్ భారత్‌లో ఎపి మొదటిస్థానంలో నిలవాలని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో అందరి సహకారం అవసరమని, వ్యవస్థల బలోపేతంతో ప్రజలకు మేలు జరుగుతుందని పేర్కొన్నారు. శక్తి, సంపద, సమగ్రాభివృద్ధితో రాష్ట్రాన్ని తీర్చిదిద్దడమే ఏకైక లక్ష్యంగా స్వర్ణాంధ్ర 2047 డాక్యుమెంట్ తీసుకొచ్చినట్లు చెప్పారు. రాష్ట్రంలో సకాలంలో వైద్య సదుపాయాలు అందని గ్రామాలు 2,854 ఉన్నాయని అధికారులు చెప్పారని, గత ప్రభుత్వం దుబారాను నిలువరిస్తే 1,400 గ్రామాల్లో సదుపాయాలు కల్పించేవారమన్నారు. వ్యవస్థలను గాడిలో పెట్టడంలో కార్యనిర్వాహక యంత్రాంగం కీలకమని తెలిపారు. ఒత్తిళ్లు, భయాలకు అతీతంగా అందరూ పనిచేస్తే అభివృద్ధి కష్టమేమి కాదన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పయ్యావుల కేశవ్, బిసి జనార్ధన్‌రెడ్డి, లోకేష్ తదితరులు మాట్లాడారు.

అల్లు అర్జున్‌ను అరెస్టు చేసి తీసుకెళ్తున్న పోలీసులు

అల్లు అర్జున్ అరెస్టు

- 14 రోజుల రిమాండ్... బెయిల్ మంజూరు చేసిన హైకోర్టు
- ఉత్తర్వులు ఆలస్యంతో రాత్రికి చంచల్‌గూడ జైలులోనే

ప్రజాశక్తి- హైదరాబాద్, అమరావతి బ్యూరోలు

పుష్ప-2 బెనిఫిట్ షో సందర్భంగా హైదరాబాద్ సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటన కేసులో నిందితుడిగా ఉన్న పాన్ ఇండియా స్టార్ అల్లు అర్జున్‌ను చిక్కడపల్లి పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. అనంతరం నాంపల్లి కోర్టు 14 రోజులు రిమాండ్ విధించడం, చంచల్‌గూడ జైలుకు ఆయన్ను తరలించడం, హైకోర్టు బెయిల్ మంజూరు చేయడం వంటి పరిణామాలు చకచకా చోటుచేసుకున్నాయి. అయితే, బెయిల్ ఉత్తర్వులు జైలు అధికారులకు చేరడంలో అనూహ్యంగా జాప్యం చోటుచేసుకుంది. రాత్రి 11 గంటల వరకు ఉత్తర్వులు అందలేదు. దీంతో శుక్రవారం రాత్రికి ఆయన్ను జైలులోనే ఉంచుతున్నట్లు అధికారులు ప్రకటించారు. ఉదయం నుండి చోటుచేసుకున్న ఈ నాటకీయ పరిణామాలు తీవ్ర ఉత్కంఠను రేకెత్తించాయి. అంతకుముందు పోలీసులు శుక్రవారం ఉదయం 11.45 గంటల సమయంలో జూబ్లిహిల్స్‌లోని ఆయన నివాసంలో అదుపులోకి తీసుకున్నారు. అనంతరం చిక్కడపల్లి మిగతా 7లో

నెత్తుటి తడారని దండకారణ్యం

- బీజాపూర్‌లో మళ్లీ ఎదురు కాల్పులు
- ఇద్దరు మావోయిస్టులు మృతి

ప్రజాశక్తి - చర్ల

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా దండకారణ్యంలో మరోమారు ఎదురుకాల్పులు జరిగాయి. వరుస ఎన్‌కౌంటర్లతో దండకారణ్యం నెత్తురోడుతూనేవుంది. మూడు రోజుల పాటు వరుస ఎన్‌కౌంటర్ జరగడంతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కాగా, శుక్రవారం నేంద్రా అడవుల్లో మావోయిస్టుల ఏరివేతకు భద్రతా బలగాలు కూంబింగ్ చేపట్టాయి.

ఈ క్రమంలో జరిపిన కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు చనిపోయారు. ఈ ఆపరేషన్‌లో డిఆర్‌జి, సిఆర్‌పిఎఫ్, బస్తర్ ఫైటర్స్ విభాగాలకు చెందిన జవాన్లు పాల్గొన్నారు. మృతిచెందిన మావోయిస్టులను.. రూ.లక్ష రివార్డు కలిగిన ఏరియా సిఎన్‌ఎం అధ్యక్షులు కవ్వాసి అంగ, నేంద్ర ఆర్‌పిసి జనతం సర్కార్ ఉపాధ్యక్షులు సోమద కల్మాగా పోలీసులు గుర్తించారు. వీరి మృతదేహాలతో పాటు పెద్ద మొత్తంలో ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్టు జిల్లా ఎస్‌పి జితేంద్ర యాదవ్ తెలిపారు. కాగా తప్పించుకున్న మరికొందరు మావోయిస్టుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నట్టు వెల్లడించారు. కాగా, ఇటీవల బీజపూర్ జిల్లా గంగులూరు పోలీస్ స్టేషన్ పరిధి ముంగా అటవీప్రాంతం, గురువారం అంబూజ్‌మడ్-నారాయణ్ పూర్-దంతెవాడ సరిహద్దు ప్రాంతం, శుక్రవారం బీజాపూర్ జిల్లా బాసగూడ అటవీప్రాంతంలో జరిగిన వరుస ఎన్‌కౌంటర్లలో 10 మంది మావోయిస్టులు మృతి చెందిన విషయం తెలిసిందే.



15న అల్పపీడనం

- విపత్తుల నిర్వహణ సంస్థ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

దక్షిణ అండమాన్ సముద్రంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ఈ నెల 15 నాటికి అల్పపీడనంగా మారుతుందని ఎపి విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. ఈ నెల 17న 48 గంటల్లో పశ్చిమ వాయువ్య దిశగా తమిళనాడు తీరం వైపు కదిలే అవకాశం ఉంటుందని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ తెలిపారు. అల్పపీడనం ప్రభావంతో 16న ప్రకాశం, నెల్లూరు, రాయలసీమ జిల్లాల్లో అక్కడక్కడా మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. 17న కోస్తా, రాయలసీమలో విస్తారంగా మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని, చెదురు మదురుగా భారీ వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. రైతులు వ్యవసాయ పనుల్లో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

ఇది సంవిధాన్...సంఘ్ రూల్ బుక్ కాదు

- దేశానికి రాజ్యాంగం రక్షణ కవచం
- పదేళ్లలో దానిని బద్దలు కొట్టేందుకు బిజెపి యత్నం
- ప్రైవేటీకరణతో రిజర్వేషన్లు బలహీనపరిచేందుకు కుట్ర
- లోక్‌సభలో తొలి ప్రసంగంలో ప్రియాంక గాంధీ

లోక్‌సభలో తొలిసారి ప్రసంగిస్తున్న ప్రియాంక గాంధీ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

దేశానికి రాజ్యాంగం ఒక సురక్షణ కవచమని, ఆ కవచాన్ని బద్దలు కొట్టేందుకు గత పదేళ్లుగా కేంద్రంలో బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వం చేయని ప్రయత్నం లేదని కొత్తగా ఎన్నికైన వయనాడ్ కాంగ్రెస్ ఎంపి ప్రియాంకాగాంధీ ధ్వజమెత్తారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా శుక్రవారం లోక్‌సభలో జరిగిన ప్రత్యేక చర్చలో ప్రియాంక గాంధీ మాట్లాడారు. లోక్‌సభలో తొలిసారి ప్రసంగించిన ఆమె కేంద్రంపై విమర్శనాస్త్రాలు సంధించారు. 'రాజ్యాంగం దేశానికి ఒక సురక్షా కవచం. ఇది దేశ పౌరులకు రక్షణ కల్పిస్తుంది. పౌరుల హక్కులకు, భావ ప్రకటనా స్వేచ్ఛకు, దేశ సమైక్యతకు కవచం. అలాంటి రాజ్యాంగాన్ని బద్దలు గొట్టేందుకు బిజెపి ప్రభుత్వం చూడడం దారుణమని అన్నారు. ప్రైవేటీకరణ, లేటరల్ ఎంట్రీ ద్వారా రిజర్వేషన్లను బలహీనపర్చేందుకు యత్నిస్తున్నారని ఆమె విమర్శించారు. కులగణన విషయంలో కేంద్ర సర్కారు అనుసరిస్తున్న వైఖరిపై కూడా ఆమె మండిపడ్డారు. సంభాల్, మణిపూర్‌లో జరిగిన హింసాత్మక ఘటనలపై నరేంద్ర మోడీ చలించలేదని, రాజ్యాంగమనేది సంవిధాన్, సంఘ్ రూల్ బుక్ కాదని ఎద్దేవా చేశారు. ప్రధాన మంత్రి నుదిటితో రాజ్యాంగాన్ని తాకారు. కానీ, సంభాల్, హత్రాస్, మణిపూర్‌లో న్యాయం కోసం ప్రజలు అభ్యర్థిస్తున్నా అతని నుదుటిపై ముడతలు లేవు అని తూలనాడారు. లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి ఆశించిన ఫలితాలు వచ్చి వుంటే ఈపాటికి రాజ్యాంగాన్ని మార్చేసేదని ఆమె విమర్శించారు. 'దేశంలో ప్రతిదానికి నెహ్రూ హయాం గురించి మిగతా 7లో

జిఓ 117 రద్దు చేస్తాం

- పాఠశాల విద్యలో సంస్కరణలు అనివార్యం
- చాగంటి సూచనలతో పాఠ్యాంశాల రూపకల్పన
- ఉపాధ్యాయ సంఘాల సమావేశంలో మంత్రి లోకేష్

ఉపాధ్యాయ సంఘాల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి లోకేష్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రభుత్వ పాఠశాలల్లో ఫలితాల సాధనే లక్ష్యంగా సంస్కరణలు అమలు చేయడం అనివార్యమని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల సంఖ్య ప్రతి ఏటా తగ్గుతూ వస్తోందని, డ్రాపవుట్స్ కూడా పెరుగుతున్న నేపథ్యంలో సంస్కరణలు అమలు చేయాలని చెప్పారు. ఇప్పుడు అమలు చేయలేకపోతే రాబోయే పదేళ్లలో ప్రభుత్వ విద్యావ్యవస్థ మనుగడే ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందన్నారు. సంస్కరణల అమల్లో కొన్ని పొరపాట్లు జరిగితే సంబంధిత నిర్ణయాలను వెనక్కి తీసుకోవడానికి వెనకాడబోమని చెప్పారు. ఉపాధ్యాయ సంఘాల నాయకులతో ఉండవల్లిలోని తన నివాసంలో శుక్రవారం సమావేశమయ్యారు. జిఓ 117 రద్దు, 100 రోజుల ప్రణాళిక, ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు తదితర అంశాలపై నాలుగు గంటల పాటు సుదీర్ఘంగా చర్చించారు. సంస్కరణల అమల్లో భాగంగా ప్రతి పాఠశాలకు స్టార్ రేటింగ్ ఇస్తున్నామని లోకేష్ అన్నారు. 20 మంది కంటే తక్కువ విద్యార్థులున్న పాఠశాలలు 30 శాతం ఉన్నాయని, 300 పాఠశాలల్లో సున్నా అడ్మిషన్లు నమోదయ్యాయని వెల్లడించారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ విద్యావ్యవస్థను బలోపేతం చేసేందుకు ఉపాధ్యాయుల సహకారం అవసరమని కోరారు. జిఓ 117ను రద్దు చేసి ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించామని చెప్పారు. చిన్నపిల్లలు నాలుగైదు కిలోమీటర్ల నుంచి పాఠశాలలకు రావడం కష్టమని తెలిపారు. అపార్ ఐడి నమోదులో వస్తున్న సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక ప్రణాళిక రూపొందించామన్నారు. ఫలితాల విషయంలో ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలతో పోటీపడాలని చెప్పారు. ఫలితాల మెరుగుదలకు ప్రభుత్వం, ఉపాధ్యాయులతోపాటు తల్లిదండ్రులు కూడా బాధ్యత తీసుకోవాలన్నదే తమ ఉద్దేశమని తెలిపారు. ఇందుకు అనుగుణంగా విధివిధానాలు రూపొందిస్తున్నామని చెప్పారు. ఎస్‌సి, ఎస్‌టి కాలనీల్లోని ప్రాథమిక పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రముఖ ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు సూచనల మేరకు బాలల్లో నైతిక విలువలు, మహిళలను గౌరవించేలా పాఠ్యాంశాలు రూపొందిస్తామని చెప్పారు. విధి నిర్వహణలో మరణించిన ఉపాధ్యాయుల కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాలు చేపడతామని తెలిపారు. ఉపాధ్యాయులకు యాప్‌ల మిగతా 7లో

ఒంగోలు పోలీసు కస్టడీకి విజయపాల్

ప్రజాశక్తి- ఒంగోలు బ్యూరో

మాజీ ఎంపి, ప్రస్తుత డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో అరెస్టయి రిమాండులో ఉన్న సిఐడి విశ్రాంత అదనపు ఎస్‌పి విజయపాల్‌ను రెండు రోజులు పోలీసు కస్టడికి కోర్టు అనుమతించింది. దీంతో ఆయనను విచారణ నిమిత్తం ఒంగోలుకు పోలీసులు శుక్రవారం తీసుకొచ్చారు. గుంటూరు జైలులో ఉన్న విజయపాల్‌ను లోతుగా విచారించేందుకు రెండు రోజులు కస్టడీకి ఇవ్వాలని ప్రత్యేక విచారణ అధికారి, ప్రకాశం ఎస్‌పి దామోదర్... కోర్టును కోరారు. ఆయన విజ్ఞప్తి మేరకు కోర్టు ఇందుకు అనుమతి ఇస్తూ ఆదేశాలు జారీ చేసింది. శుక్రవారం మధ్యాహ్నం ఆయనను గుంటూరు నుంచి ప్రకాశం జిల్లా ఎస్‌పి కార్యాలయానికి తీసుకొచ్చి విచారించారు. శనివారం కూడా విచారించి తిరిగి జైలుకు అప్పగించనున్నారు. విజయపాల్‌ను ఇటీవల కూడా ఒంగోలుకు తీసుకొచ్చి విచారించారు.

అలహాబాద్ హైకోర్టు జడ్జిపై అభిశంసనకు నోటీసు

న్యూఢిల్లీ : విహెచ్‌పి కార్యక్రమంలో విద్వేష ప్రసంగం చేసిన అలహాబాద్ హైకోర్టు జడ్జి శేఖర్ కుమార్ యాదవ్ అభిశంసన కోరుతూ రాజ్యసభ సెక్రటరీ జనరల్‌కు ప్రతిపక్ష ఎంపిలు శుక్రవారం నోటీసు అందజేశారు. రాజ్యసభకు చెందిన ఆరుగురు సభ్యుల బృందం ఈ నోటీసు అందజేసింది. మత సామరస్యానికి భంగం కలిగించేవిధంగా, రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ జస్టిస్ శేఖర్ యాదవ్ విద్వేష పూరిత ప్రసంగం చేశారని నోటీసులో ఆరోపించారు. స్వతంత్ర ఎంపి కపిల్ సిబాల్ నేతృత్వంలోని ఈ బృందంలో కాంగ్రెస్‌కు చెందిన వివేక్ తంఖా, దిగ్విజయ్ సింగ్, సిపిఎంకు చెందిన జాన్ బ్రిట్టాస్, ఆర్‌జెడికు చెందిన మనోజ్ కె. ఝా, టిఎంసికు చెందిన సాకేత్ గోఖలే ఉన్నారు. ఈ నోటీసుపై పార్టీలకు అతీతంగా 55 మంది ప్రతిపక్ష ఎంపీలు సంతకం చేశారు. 21 పేజీల ఈ నోటీసులో ప్రధానంగా జస్టిస్ శేఖర్‌పై మూడు ఆరోపణలు చేశారు. విద్వేష పూరిత ప్రసంగంతో రాజ్యంగాన్ని ఉల్లంఘించడం, మత సామరస్యాన్ని దెబ్బతీశారని, మైనార్టీలను లక్ష్యంగా చేసుకుని, వారిపై పక్షపాతం, వివక్ష ప్రదర్శించారని విమర్శించారు. అలాగే, జ్యూడిషియల్ లైఫ్ విలువల పునరుద్ధరణ 1997 చట్టంను ఉల్లంఘిస్తూ యూనిఫాం సివిల్ కోడ్‌కు సంబంధించిన రాజకీయ విషయాలపై బహిరంగంగా చర్చించడం లేదా బహిరంగంగా తన అభిప్రాయాలను వ్యక్తం చేయడం చేశారని నోటీసులో విమర్శించారు.

రాజ్యాంగంలోని ఆర్టికల్ 124(4), 124(5), ఆర్టికల్ 217(1)(బి), ఆర్టికల్ 218 ప్రకారం 'అణిచితవేత చర్యలకు పాల్పడే ఒక జడ్జిని పదవి నుంచి తొలగించవచ్చు' అని నోటీసులో పేర్కొన్నారు. న్యాయ నైతికత, నిష్పాక్షికత, న్యాయవ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలిగించడం కోసం ఈ విధంగా చేయవచ్చునని తెలిపారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 51 ఎ(ఇ)లో పొందుపర్చిన సామరస్యాన్ని ప్రోత్సహించడం, వ్యక్తుల గౌరవానికి భంగం కలిగించకుండా ఉండటం అనే ఆదేశిక సూత్రాలకు విరుద్ధంగా ఉందని నోటీసులో విమర్శించారు. కాబట్టి జస్టిస్ యాదవ్‌ను తొలగించే ప్రక్రియను ప్రారంభించే ప్రతిపాదనను అంగీకరించాలని రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖర్‌ను ఈ నోటీసులో కోరారు. అలాగే జస్టిస్ యాదవ్ ప్రసంగంపై దర్యాప్తు చేయడానికి విచారణ కమిటీని కూడా ఏర్పాటు చేయాలని కోరారు.

అదానీని కాపాడడమే మోడీ లక్ష్యం

- పరిహారం ఇచ్చాకే పోలవరం కట్టాలి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఉమామహేశ్వరరావు
- ఏజెన్సీ జిల్లా ఏర్పాటుపై ఇక పోరుబాట : మంతెన సీతారాం
- ఏలూరు జిల్లా మహాసభ సందర్భంగా ప్రదర్శన, బహిరంగ సభ

ప్రదర్శన అగ్రభాగాన మహిళలు

బహిరంగ సభలో అభివాదం చేస్తున్న నేతలు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

అదానీని కాపాడడమే మోడీ లక్ష్యమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఉమామహేశ్వరరావు విమర్శించారు. గడిచిన పదేళ్లలో ప్రజలకు ఉపయోగపడే పని ఏదైనా మోడీ చేశారా? అని ప్రశ్నించారు. ఒకే దేశం, ఒకే ఎన్నిక, ఒకే సంస్కృతి అంటూ దేశాన్ని చిన్నాభిన్నం చేయాలని చూస్తున్నారని విమర్శించారు. 22 మంది ఎంపిలతో మోడీకి చంద్రబాబు ఆక్సిజన్ ఇస్తున్నారని, అయితే పోలవరం నిర్వాసితుల గురించి మాత్రం ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. ఇది జాతీయ ప్రాజెక్టు అని, పునరావాసం కల్పించాల్సిన బాధ్యత కేంద్రానిదేనన్నారు. రూ.35 వేల కోట్లు ఉంటే తప్ప పునరావాసం పూర్తి కాదన్నారు. ఖనిజ, వృక్ష సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతున్నారని వివరించారు. రాజ్యాంగాన్ని కాపాడుకోకపోతే బానిసలా బతకాల్సి వస్తుందన్నారు. మూడు రోజులపాటు జరగనున్న సిపిఎం ఏలూరు జిల్లా 26వ మహాసభలో భాగంగా తొలిరోజు శుక్రవారం మండల కేంద్రమైన బుట్టాయగూడెం శివారు కన్నాపురం రోడ్డులోని పెట్రోలు బంకు నుంచి సినిమా హాలు సెంటర్ వరకూ భారీ ప్రదర్శన నిర్వహించారు. గిరిజన నృత్యాలు, విల్లంబుల ప్రదర్శన, నాయకుల నినాదాలతో ప్రదర్శన సాగింది. ఈ సందర్భంగా సినిమా హాలు సెంటర్‌లో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో ముఖ్యఅతిథులుగా వి.ఉమామహేశ్వరరావుతోపాటు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం పాల్గొన్నారు. వి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ... తమకు తామే మంచి ప్రభుత్వం అని టిడిపి కూటమి ప్రభుత్వం స్టిక్కర్లు అంటించుకుంటుందని, సూపర్ సిక్స్‌లో భాగమైన ఉచిత బస్సు వంటివేమీ అమలు కాలేదని అన్నారు. రోడ్లు బాగు చేయమంటే టోలు గేటు పెట్టి తోలు తీస్తామంటున్నారని వ్యాఖ్యానించారు. విద్యుత్ ఛార్జీలు పెంచబోమని చెప్పి రూ.13 వేల కోట్లు భారం వేశారని, మరో రూ.ఐదు వేల కోట్లు వడ్డింపునకు సిద్ధంగా ఉన్నారని వివరించారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం ఏ ఒక్కటీ అమలు కాలేదని విమర్శించారు. రూ.మూడు లక్షల కోట్లు విలువ చేసే విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని రూ.పది వేల కోట్లుకు కట్టబెట్టాలని చూస్తున్నారన్నారు.

పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి అంచనాలు, డిజైన్ల గురించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాట్లాడుతున్నాయే తప్ప సర్వం కోల్పోతున్న లక్షలాది మంది నిర్వాసితుల పునరావాసం గురించి మాట్లాడడం లేదని, నిర్వాసితులకు పునరావాసం కల్పించిన తర్వాత ప్రాజెక్టు నిర్మించాలని డిమాండ్ చేశారు. మంతెన సీతారాం మాట్లాడుతూ.. పోలవరం, రంపచోడవరం నియోజకవర్గాలను కలిపి కొత్త జిల్లాగా ఏర్పాటు చేయాలని త్వరలో ఉద్యమించనున్నామన్నారు. ఆదివాసీల భూ ఉద్యమం 30 ఏళ్లుగా సజీవంగా ఉందని, మున్ముందు కూడా అలానే ఉంటుందని తెలిపారు. భూమే అన్ని సమస్యలకూ పరిష్కారమన్నారు. భూమే అన్ని సమస్యలకూ పరిష్కారమన్నారు. ఇప్పటి వరకూ 20 శాతం భూమి గిరిజనులకు దక్కిందని, మిగిలింది కూడా పోరాటాల ద్వారా సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఏజెన్సీలో యువత భూ ఉద్యమాల దిశగా ఆలోచించాలన్నారు. భూమి ఉంటే చదువు, ఇల్లు అన్నీ సమకూరుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.లింగరాజు, డిఎన్‌విడి.ప్రసాద్, తెల్లం రామకృష్ణ, మొడియం నాగమణి, జి.రాజు, జిల్లా నేతలు పాల్గొన్నారు.

హత్య కేసులో ఆరుగురికి జీవిత ఖైదు

ప్రజాశక్తి-పెద్దదోర్నాల (ప్రకాశం జిల్లా)

హత్య కేసులో ఆరుగురికి జీవిత ఖైదుతో పాటు జరిమానాను మార్కాపురం అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టు శుక్రవారం విధించింది. ప్రకాశం జిల్లా దోర్నాల మండలం బొమ్మలాపురం గ్రామానికి చెందిన ఒంగోలు ఎఫ్రేమ్ (35) సోదరి కెలీటాను సుమారు 15 ఏళ్ల క్రితం పరిసపోగు దావీదు వివాహం చేసుకున్నారు. పెళ్లయిన నాలుగో నెలలోనే దావీదు రైలు ప్రమాదంలో మరణించారు. తమ సోదరుడి మరణానికి ఎఫ్రేమే కారణమని అదే గ్రామానికి చెందిన దావీదు సోదరులు కర్ణ, జేరావు, ఆనందరావు, జాన్, నరేష్, విల్సన్ పగ పెంచుకున్నారు. 2015 సెప్టెంబర్ 6న ఒంగోలు ఎఫ్రేమ్ కాలకృత్యాలు తీర్చుకోవడానికి గ్రామ శివార్లకు వెళ్లగా దావీదు సోదరులు అతన్ని విచక్షణారహితంగా కొట్టారు. ఎఫ్రేమ్ తీవ్ర గాయాలపాలై చికిత్స పొందుతూ మరణించాడు. దీంతో పెద్దదోర్నాల పోలీసులు దావీదు సోదరులు ఆరుగురిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. అప్పటి యర్రగొండపాలెం సిఐ కె రవికుమార్ అన్ని కోణాల్లో దర్యాప్తు చేశారు. మార్కాపురం అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్ట్ జడ్జి ఎం శుభవాణి ఆరుగురు నిందితులకు పై మేరకు శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చారు. ఈ కేసులో క్రియాశీలక పాత్ర పోషించిన సిఐ కె రవికుమర్, కోర్టు లైజన్ హెడ్ కానిస్టేబుల్ ఐవి శ్రీనివాసరావు, దోర్నాల కానిస్టేబుల్ పి నాగేశ్వరరావు, హెడ్ కానిస్టేబుల్ ఈ నారాయణ, ప్రస్తుత తర్లుపాడు కానిస్టేబుల్ లక్ష్మణ్ నాయక్‌లను జిల్లా ఎస్‌పి ఆర్ దామోదర్ ప్రత్యేకంగా అభినందించారు.

జలదిగ్బంధంలో గ్రామాలు

- బిఎన్‌కండ్రిక మండలంలో తీవ్ర నష్టం

ప్రజాశక్తి - బిఎన్ కండ్రిగ (తిరుపతి)

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో తిరుపతి తూర్పు మండలాల్లో బుధవారం రాత్రి నుంచి శుక్రవారం తెల్లవారుజాము వరకూ అత్యధిక వర్షం కురిసింది. రెండు రోజుల పాటు ఆగకుండా కురిసిన వర్షానికి పొలాలన్నీ వరద నీటిలో మునిగిపోయాయి. పలుచోట్ల రహదారులు కోతకు గురయ్యాయి. వర్షం నేపథ్యంలో పాఠశాలలకు శుక్రవారం సెలవు ప్రకటించారు. ప్రాజెక్టులు, చెరువులన్నీ నిండుకుండలను తలపిస్తున్నాయి. బిఎన్‌కండ్రిక మండలంలోని కనమనంబేడు, పెద్దపాలేడు, జంబుగోళం, జీఎన్‌కండ్రిగ, ఆర్‌అనంతాపురం, గాజులపెళ్లూరు, పార్లపల్లి, కాటూరు, నెలవాయి, కల్లిపెట్టు, ఆలత్తూరు, పివికండ్రిగ గ్రామాల్లో సుమారు రెండు వేల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి.

అలత్తూరు, పివికండ్రిగ, పుత్తేరి, జంబుగోళం, జీఎన్కండ్రిగ, పెద్దపాలేడు, కొత్తకండ్రిగ, గ్రామాలకు వెళ్లే రోడ్డు ధ్వంసమైంది. కాదలూరు, మాంబట్టు, పాములమిట్ట, వాటంబేడు, కారిజాత గ్రామాల్లోకి వరద నీరు రావడంతో రాకపోకలకు ఆటంకం ఏర్పడింది. కాళంగి నదిలో నీటి ప్రవాహం ఉధృతంగా ఉంది.

కాకినాడకు స్విగ్గీ బోల్ట్ సేవల విస్తరణ

ప్రజాశక్తి - బిజినెస్ బ్యూరో

అహార ఉత్పత్తుల డెలివరీ వేదిక స్విగ్గీ తన 10 నిమిషాల్లో ఫుడ్ డెలివరీ సర్వీసు బోల్ట్‌ను కాకినాడకు విస్తరించినట్లు తెలిపింది. ఈ నగరంలోని ప్రముఖ రెస్టారెంట్‌లు క్యుఎస్‌ఆర్‌ల నుండి ఇకపై అత్యంత వేగంగా ఆహారాన్ని డెలివరీ చేయనున్నట్లు స్విగ్గీ ప్రాంతీయ ప్రతినిధి సిద్ధార్థ బాకో పేర్కొన్నారు. తమ సంస్థ దేశ వ్యాప్తంగా ప్రస్తుతం 400 పైగా నగరాలు, పట్టణాలకు బోల్ట్ సేవలను విస్తరించిందన్నారు. 40,000 కంటే ఎక్కువ రెస్టారెంట్‌ల నుండి 10 లక్షల వస్తువులను డెలివరీ చేస్తోందన్నారు. కాకినాడలోని కస్టమర్లు నగరంలోని 106 రెస్టారెంట్లలోని మూడు వేల వంటకాలను ఎంచుకోవడానికి వీలుందన్నారు.

ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం

- భారాలకు నిరసనగా బిల్లుల దహనం

ప్రజాశక్తి-యంత్రాంగం

ట్రూ అప్ ఛార్జీలు, ఎలక్ట్రిసిటీ డ్యూటీ పేరుతో ప్రజలపై భారాలను వెంటనే రద్దు చేయాలని సిపిఎం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెరిగిన విద్యుత్ ఛార్జీలకు నిరసనగా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం పలు జిల్లాల్లో విద్యుత్ బిల్లులు దహనం చేసి నిరసన తెలిపారు. ఈ భారాలను ఉపసంహరించుకోకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

విద్యుత్ సర్దుబాటు ఛార్జీలతో పాటు అదానీతో విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ విజయనగరంలోని కోట జంక్షన్‌లోని ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రెడ్డి శంకరరావు మాట్లాడుతూ.. ప్రజలపై విద్యుత్ భారాలను తగ్గించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ ట్రూ ఆప్ ఛార్జీల పెంపు ఉపసంహరించుకునే వరకు ఉద్యమిస్తామని, ప్రజలంతా ఈ పోరాటంలో పాల్గొనాలని కోరారు. అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ, అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరం మండలం బంగారమ్మపాలెంలో, పల్నాడు జిల్లాలో కరెంటు బిల్లులను దహనం చేశారు. పిడుగురాళ్ళ, సత్తెనపల్లి, చిలకలూరిపేటలో విద్యుత్ బిల్లులను దహనం చేసి నిరసన తెలిపారు. అమరావతిలో అంబేద్కర్ విగ్రహం వద్ద విద్యుత్ బిల్లులను తగులబెట్టారు. కేంద్ర ప్రభుత్వం చేసిన విద్యుత్ సంస్కరణల బిల్లును ఉపసంహరించుకోవాలని, విద్యుత్ స్కామ్‌లో బాధ్యులైన ఆదానీని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. తిరుపతి జిల్లా రేణిగుంట మండలం తిమ్మయ్యగుంట గ్రామంలో విద్యుత్ బిల్లులను దహనం చేసి నిరసన తెలిపారు. కర్నూలు శ్రీరామనగర్, కర్నూలు న్యూ సిటీ పరిధిలోని కల్లూరు 84, 85 సచివాలయాల ఎదుట కరెంటు బిల్లులను తగులబెట్టారు. పశ్చిమగోదావరి జిల్లాలో పలుచోట్ల ఆందోళనలు చేపట్టి విద్యుత్ బిల్లులు దహనం చేశారు. ఆచంట, తాడేపల్లిగూడెం, ఆకివీడు, పెంటపాడుతోపాటు యలమంచిలి మండలం బాడవ, పెనుమంట్ర మండలం బ్రాహ్మణచెర్వు గ్రామాల్లో ఈ నిరసనలు సాగాయి.

పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో విద్యుత్ బిల్లులను దహనం చేస్తున్న నాయకులు, స్థానిక ప్రజలు

ఎవరిని 'రీ సెటిల్' చేస్తారు?

- అమరావతి రైతుల్లో చర్చ
- ప్రజాశక్తి కథనంతో కలకలం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సిఆర్‌డిఏ పరిధిలో ప్రభుత్వం తీసుకొచ్చిన రీసెటిల్‌మెంట్ పాలసీ డ్రాఫ్ట్‌పై 'రాజధానిలో బ్యాంకు షరతులు' శీర్షికతో ప్రజాశక్తిలో ప్రచురితమైన వార్తా కథనం రైతుల్లో కలకలం రేపింది. రాజధాని ప్రాంతంలోని గ్రామాల్లో శుక్రవారం ఈ విషయం చర్చనీయాంశంగా మారింది. కొత్తగా రీసెటిల్‌మెంట్ పాలసీని ప్రభుత్వం ఎందుకు తీసుకువచ్చిందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రభుత్వం రూపొందించిన డ్రాఫ్ట్‌ను లోతుగా పరిశీలించాలన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. కొత్తగా వచ్చే ప్రాజెక్టులకు భూములు తీసుకునే విషయమే అయితే పూలింగు, లేదా నెగోషియబుల్ పాలసీ ఉందని, కొత్తగా రీసెటిల్‌మెంట్ విధానం ఎందుకని రైతులు ప్రశ్నిస్తున్నారు. రీసెటిల్ అంటేనే నివాస ప్రాంతాన్నిగానీ, లేదా ప్రజలను గానీ వేరే ప్రాంతానికి తరలించడమేనని, ప్రస్తుతం రాజధానిలో ఎవరిని తరలించడానికి ఈ పాలసీని తీసుకొచ్చారో స్పష్టం చేయాల్సిన అవసరం ఉందని అంటున్నారు. దీనిపై సిఆర్‌డిఎ అధికారులు ఇప్పటి వరకూ కనీస చర్చ కూడా పెట్టలేదని పలువురు ప్రజాశక్తికి తెలిపారు. ఇప్పటికే భూములన్నీ ఇచ్చేశామని, రైతులకు వచ్చిన ప్లాట్లనూ ప్రాజెక్టుల కోసం తీసుకుంటే, అంతే భూమిని వేరేచోట ఇస్తామనే విధంగా పాలసీలో పొందుపరిచారని, అంటే ఎక్కడో సుదూరంగా ఇస్తే ఎలా అని వారు అడుగుతున్నారు. ఇంత అర్జంటుగా సెటిల్‌మెంట్ పాలసీ ఎందుకు తెచ్చారో కూడా చెప్పడం లేదని, బహిరంగ చర్చలో చెప్పేటట్లయితే ముందుగానే వారనుకున్న నిర్ణయాలు చెప్పేసి ఆమోదించినట్లు రాసుకుంటారని, దీనివల్ల రైతులకు, రాజధాని ప్రజలకు నష్టం జరుగుతుందనే అభిప్రాయం వారిలో ఉంది.

కొత్తగా ఏర్పాటు చేసే రోడ్లు, రైలు మార్గాలు, అంతర్జాతీయస్థాయిలో ప్రైవేటు డెవలపర్లకు ఇచ్చే ప్రాజెక్టులు రైతులకు ఇచ్చే రిటర్నబుల్ ప్లాట్లలోనే ఉంటాయని, వాటిని తీసుకోవడం, ఎక్కడైనా గ్రామాల్లో అడ్డుగా ఉన్న ఇళ్లను తొలగించడం వంటి పనుల కోసమే దీన్ని తెచ్చారని అంటున్నారు. అదే జరిగితే కొందరు సర్వం కోల్పోతారని, అది ఎంతవరకు సమంజసమని రైతులు ప్రశ్నిస్తున్నారు. గత ప్రభుత్వంలో రాష్ట్రం కోసం తాము పోరాడామని, ఇప్పుడు తమకోసం తాము పోరాడాల్సిన పరిస్థితి వచ్చిందనే అభిప్రాయం వారిలో వ్యక్తమవుతోంది. ప్రపంచబ్యాంకు షరతుల ప్రకారం ఈ విధానాన్ని తీసుకురావడమంటే ఖచ్చితంగా అమలు చేసి తీరుతారని అంటున్నారు.

విద్యుత్ రంగంలో పెట్టుబడులకు పలువురు ఆసక్తి

- మంత్రి గొట్టిపాటి రవికుమార్
- నార్వే, బ్రిక్స్ దేశాల పారిశ్రామికవేత్తలతో భేటీ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు పలువురు పారిశ్రామికవేత్తలు ఆసక్తి చూపుతున్నారని విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. నార్వే, రష్యా, బ్రెజిల్, చైనా (బ్రిక్స్) దేశాలకు చెందిన పారిశ్రామికవేత్తల బృందంతో పాటు ఎస్‌ఎఇఎల్ సోలార్ కంపెనీ ప్రతినిధులు మంత్రిని శుక్రవారం కలిశారు. తాడేపల్లిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన ఎపి ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ, ఇండస్ట్రియల్ పాలసీలతోపాటు పునరుత్పాదక విద్యుత్‌లో పెట్టుబడుల అవకాశాల గురించి వారికి మంత్రి వివరించారు. రాష్ట్రంలో 600 మెగావాట్ల సామర్థ్యం కలిగిన విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తామని ఎస్‌ఎఇఎల్ సోలార్ కంపెనీ ప్రతినిధులు మంత్రితో చెప్పారు. సుమారు 12 రాష్ట్రాల్లో పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టులను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. క్లీన్ ఎనర్జీ పాలసీ రాష్ట్రంలో పెట్టుబడులకు రక్షణ ఉంటుందని తెలిపారు. అనుమతుల మంజూరులో, ఇతర అన్ని అంశాల్లో పారదర్శకత ఉంటుందని చెప్పారు. పారిశ్రామికవేత్తలకు, పెట్టుబడులకు ముందుకొచ్చే దేశ, విదేశీ కంపెనీలకు ప్రభుత్వ పరంగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

వ్యవసాయ కార్మికులకు సంక్షేమ బోర్డు

- ఎపి వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

వ్యవసాయ కార్మికులకు సంక్షేమ బోర్డును తక్షణమే ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దడాల సుబ్బారావు, వి వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నా.. నేటికీ పెద్దలు ఆక్రమించుకున్న భూములను స్వాధీనం చేసుకుని పేదలకు పంచిన దాఖలాల్లేవన్నారు. కూటమి ప్రభుత్వం ప్రకటించిన సూపర్-6ను సూపర్-7గా మార్చాలని, అన్ని గ్రామాల్లో వ్యవసాయ కార్మిక కుటుంబాలకు సరిపడా ఉపాధి పనులు కల్పించి వలసలను అరికట్టాలని డిమాండ్ చేశారు. అతివృష్టి, అనావృష్టి కారణంగా వ్యవసాయ రంగంలో పెద్దయెత్తున యాంత్రీకరణ ప్రవేశపెట్టడంతో రాష్ట్రవ్యాప్తంగా కోటి మందికి పైగా ఉన్న వ్యవసాయ కార్మికుల సమస్యలు, సంక్షేమ బోర్డు గురించి కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ఎక్కడా చర్చించినట్లు దాఖలాల్లేవన్నారు.

విజయవాడలో వైసిపి నేతల అరెస్టు

ప్రజాశక్తి-విజయవాడ : రైతులకు, ప్రజలకు టిడిపి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని వైసిపి చేపట్టిన ఆందోళన ఉద్రిక్తతలకు దారి తీసింది. కలెక్టరేట్‌కు వినతిపత్రాలు ఇచ్చేందుకు వెళ్తున్న వైసిపి నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. పలువురిని ముందస్తు హౌస్ అరెస్టు చేశారు. ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్ నేతృత్వంలో జిల్లాలోని ఏడు నియోజకవర్గాల రైతులతో కలిసి వైసిపి శ్రేణులు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టరేట్‌కు ర్యాలీగా బయలుదేరాయి. మ్యూజియం రోడ్డు వద్ద వారిని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు, వైసిపి నేతలకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ర్యాలీకి బయలుదేరిన అవినాష్‌ను మొగల్‌రాజుపురంలోని నైస్ బార్ వద్ద పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఆయన రోడ్డుపై బైఠాయించడంతో అరెస్ట్ చేసి ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్‌ను హౌస్ అరెస్ట్ చేశారు. మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణును ఇంటి నుంచి బయటకు రానీవ్వకుండా అడ్డుకున్నారు. మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్‌మోహన్‌రావు, పిఎసి సభ్యులు షేక్ ఆసిఫ్, అవుతు శ్రీనివాసరెడ్డి .కార్పొరేటర్లు, కొందరు మహిళా నేతలను పోలీసులు అరెస్ట్ చేసి ఇబ్రహీంపట్నం, నున్న, అజిత్‌సింగ్ నగర్ పోలీసు స్టేషన్లకు తరలించారు. పోలీసుల తీరుకు నిరసనగా మ్యూజియం రోడ్డు వద్ద మేయర్ రాయన భాగ్యలక్ష్మి, డిప్యూటీ మేయర్లు బెల్లం దుర్గ, అవుతు శ్రీశైలజారెడ్డి రోడ్డుపై బైఠాయించారు. మేయర్, డిప్యూటీ మేయర్లను అరెస్ట్ చేసి గవర్నర్‌పేట స్టేషన్‌కు తరలించారు. ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్, జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి తన్నీరు నాగేశ్వరరావులను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. పోలీసుల కళ్లుగప్పి గోడ దూకి కలెక్టరేట్‌లోకి వెళ్లారు. అప్రమత్తమైన పోలీసులు డిఆర్‌ఒను కలవనీయకుండా అడ్డుకునే ప్రయత్నం చేశారు. తాము వినతి పత్రం ఇచ్చి తీరాల్సిందేనంటూ పట్టుపట్టడంతో ఇందుకు పోలీసులు అనుమతించారు. దీంతో వారుడిఆర్‌ఒకు వినతి పత్రం అందజేశారు. టిడిపి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలయ్యేలా చూడాలని కోరారు.

వైసిపి ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్‌ను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

పిఎం జన్‌మన్ యూనిట్ ధర పెంచాలి

- ముఖ్యమంత్రికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి లేఖ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రత్యేకంగా వెనుకబడిన ఆదివాసీ తెగలు (పివిజిటి) అభివృద్ధికి 2023 నవంబర్లో కేంద్రం ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ (పిఎం జన్‌మన్) కింద ఇళ్ల నిర్మాణ విలువను రూ.5 లక్షలకు పెంచాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు కోరారు ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు శుక్రవారం లేఖ రాశారు. ఈ పథకం కింద రాష్ట్రంలో కొండు, పోర్జ, గబద, చెంచు, కొండరెడ్డి, సవర, తోటి (పివిజిటి) తెగలు అర్హులని, వీరంతా అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాల్లో ఉన్నారని తెలిపారు. జన్‌మన్ పథకంలో పేర్కొన్న 12 రకాల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను త్వరితగతిన లబ్ధిదారులకు అందించాలని కోరారు. పివిజిటి తెగల అభివృద్ధికి గత ప్రభుత్వాలు అమలు చేసిన కన్జర్వేషన్ కమ్ డెవలప్‌మెంట్ (సిసిడిపి) స్థానంలో పిఎం జన్‌మన్ పథకం అమలుకు ప్రభుత్వం పూనుకున్నదని, ఒక ఇంటి నిర్మాణానికి రూ.2.39 లక్షలు నిర్ధారించి పథకం అమలు చేస్తోందని తెలిపారు. అత్యంత వెనుకబడిన మారుమూల ప్రాంతాల్లో కొండలపై నివసించే పివిజిటి తెగలకు ఇంటి నిర్మాణం తీవ్రమైన భారమని పేర్కొన్నారు. మార్కెట్లో రవాణా ఖర్చులతో ఇసుక ధర పెరిగిందని, పివిజిటి తెగలు అడవిపై ఆధారపడి జీవిస్తున్న వారికి కనీసం కూలికెళ్లి డబ్బులు కూడబెట్టి ఇల్లు నిర్మించుకునే అవకాశం కూడా ఏజెన్సీ ప్రాంతంలో లేదని పేర్కొన్నారు. ప్రభుత్వం కేటాయించిన రూ.2.39 లక్షలతో ఇంటి నిర్మాణం సాధ్యం కాదని, పెరిగిన ధరలకు అనుగుణంగా యూనిట్ కాస్ట్‌ను రూ.5 లక్షలకు పెంచాలని కోరారు. ఇప్పటికే ఇంటిని నిర్మించుకుంటున్న వారికి పెండింగ్ బిల్లులు సకాలంలో చెల్లించాలని, ఇళ్ల నిర్మాణ ప్రారంభానికి వీలుగా అడ్వాన్స్ చెల్లించాలని విజ్ఞప్తి చేశారు.

గిరిజన గురుకులాల్లోని అవుట్‌సోర్సింగ్ టీచర్లను కాంట్రాక్టులోకి మార్చాలి

- ముఖ్యమంత్రికి సిపిఎం లేఖ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గిరిజన సంక్షేమ గురుకులాల్లో పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్ టీచర్లను కాంట్రాక్టులోకి మార్చాలని, వేతనాలు పెంచాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు కోరారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు శుక్రవారం లేఖ రాశారు. రాష్ట్ర వ్యాప్తంగా 161 గిరిజన సంక్షేమ గురుకులాల్లో 1,653 మంది అవుట్‌సోర్సింగ్ టీచర్లు దాదాపు పదేళ్లుగా సేవలందిస్తున్నారని, వీరంతా అవుట్‌సోర్సింగ్ నాన్ టీచింగ్ సిబ్బంది కన్నా తక్కువ వేతనాలతో పనిచేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర విద్యారంగంలో ఏ ఇతర విభాగంలోనూ అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో బోధనా సిబ్బంది లేరని, గిరిజన సంక్షేమ గురుకులాల్లోనే అవుట్‌సోర్సింగ్ విధానాన్ని గత ప్రభుత్వం ప్రవేశపెట్టిందని తెలిపారు. కాంట్రాక్టు పద్ధతిలోకి మార్చాలని, 2022 పిఆర్‌సి ప్రకారం మినిమం టైమ్‌స్కేల్ అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ అవుట్‌సోర్సింగ్ టీచర్లు నవంబరు 16 నుండి రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. దీనిపై జోక్యం చేసుకుని వారి సమస్యలు పరిష్కరించేలా అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ తరపున విజ్ఞప్తి చేశారు.

గిరిజన 'టీచర్స్', లెక్చరర్ల అసోసియేషన్ కమిటీ ఎన్నిక

- అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా లక్ష్మీనాయక్, మల్లికార్జున నాయక్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకులాల అవుట్‌సోర్సింగ్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ అసోసియేషన్ నూతన రాష్ట్ర కమిటీ ఏర్పాటైంది. విజయవాడలో శుక్రవారం జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో ఈ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా కె లక్ష్మీనాయక్, జె మల్లికార్జున నాయక్‌లను, కార్యనిర్వాహక అధ్యక్షులుగా ఎన్ సునీతను ఎన్నుకున్నారు. ఎపి స్టేట్ గవర్నమెంట్ కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్, టీచర్స్ జెఎసి ఛైర్మన్ ఎవి నాగేశ్వరరావు గౌరవాధ్యక్షులుగా ఎన్నికయ్యారు. సలహాదారులుగా ఎస్‌కె షాకీర్, ఉపాధ్యక్షులుగా వెంకటరమణ, అనంతకుమారి, పోతురాజు, ఎస్‌కె ఖాజా, లక్ష్మీనారాయణ, పురుషోత్తమరెడ్డి, కార్యదర్శులుగా కుమార్ యాదవ్, పోసిరావు, గణేష్, రమేష్, మహేష్, రామకృష్ణను ఎన్నుకున్నారు. రాష్ట్ర కమిటీ సభ్యులుగా రత్నాకర్, మోహన్, దివాకర్, రాజేశ్వరి, కె తాతాజీ, కె సత్యనారాయణరెడ్డి, ఎన్ శ్యామ్యూల్‌జాన్, టి పాపాయమ్మ, బుచ్చిరాజు, కమల్, ఎస్‌ఎన్ పీటర్‌పాల్, మేరికుమారి, ఇ రామకృష్ణ, జి బ్రహ్మయ్య, ఎన్ రమేష్, డి రామకృష్ణ, జి లక్ష్మయ్య, జి వెంకటేష్, మల్లేశ్వరి, పీటర్‌పాల్, బ్రహ్మనాయక్, బి తార, షేక్ మహ్మదా, కళ్యాణ శ్రీనివాస్, హరిత, సరోజ, శ్రీనునాయక్, కుళాయప్ప, మంత్రిబాయి, సిహెచ్ లోకన్న, ఎం విజయ్‌నాయక్, సాయి విక్రాంత్ ఎన్నికయ్యారు.



రైతు పార్థివ దేహాన్ని సందర్శించిన సిపిఎం నాయకులు, రైతు వినోద్ (ఫైల్ ఫోటో)

నిర్వాసిత రైతు ఆత్మహత్య

- పరిహారం అందడంలో ఆలస్యం

ప్రజాశక్తి-గుడ్లూరు రూరల్

పరిహారం అందడంలో జాప్యం జరగడంతో నిర్వాసిత రైతు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన నెల్లూరు జిల్లా గుడ్లూరు మండలం చేవూరు గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికుల తెలిపిన సమాచారం మేరకు.. చేవూరు గ్రామానికి చెందిన రైతు నక్కల వినోద్ (40)కు నాలుగెకరాల 89 సెంట్లు భూమి ఉంది. ఈ భూమిని భూ సేకరణలో ప్రభుత్వం తీసుకుంది. రెండెకరాల 60 సెంట్లకు మాత్రమే ప్రభుత్వం పరిహారం అందించింది. మిగతా రెండెకరాలు 23 సెంట్లకు పరిహారంలో జాప్యం చేసింది. దీంతో కావలిలోని భూ సేకరణ కార్యాలయం చుట్టూ వినోద్ కాళ్లు అరిగేలా తిరిగారు. మీరు నష్టపరిహారం ఇస్తేనే తన అప్పులు తీర్చుకోగలనని అధికారులను వేడుకున్నారు. ఈ నంబరు కోర్టులో పెండింగ్లో ఉందని అధికారులు తెలిపారు. దీంతో వారం రోజులు క్రితం 'స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పద్మావతి మేడం చర్యల కారణంగా నేను ఆత్మహత్య చేసుకుంటున్నాను" అని అందరికీ మెసేజ్ పెట్టారు. అయినా ప్రభుత్వం, అధికారులు స్పందించకపోవడంతో మనస్తాపం చెందిన వినోద్ ఆత్మహత్య చేసుకున్నారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

మృతుని కుటుంబానికి రూ.25 లక్షలు నష్టపరిహారం చెల్లించాలి : సిపిఎం

రైతు కుటుంబానికి 25 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం డిమాండ్ చేసింది. వినోద్ ఆత్మహత్య ముమ్మాటికి ప్రభుత్వ హత్యేనని పేర్కొంది కోర్టులో ఒక రైతు కేసు వేస్తే ఆ రైతు వరకే పెండింగ్లో పెట్టాలని, ఆ సర్వే నంబర్ మొత్తం పెండింగ్లో పెట్టడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించింది. చేవూరులో 224 ఎకరాలు భూమి పరిష్కారం కాక రైతులు నానా అవస్థలు పడుతున్నారని వెంటనే ఇవ్వాలని కోరింది. వినోద్ భార్యకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, వారిద్దరి బిడ్డలకు ఉచితంగా విద్య అందించాలని, ఆత్మహత్యకు కారణమైన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేసింది.

సబ్‌కలెక్టర్ పరామర్శ

మృతుని కుటుంబ సభ్యులను కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ పరామర్శించారు. అనంతరం వారికి రావాల్సిన రెండు ఎకరాల 23 సెంట్లు భూమికి సంబంధించిన డబ్బులను అధికారులతో చర్చించి త్వరగా వచ్చే ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. మిగిలిన 223 ఎకరాల భూములు గురించి రైతులతో చర్చించి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామని రైతులకు భరోసా ఇచ్చారు.

మౌనిక మృతిపై విచారణ డిజిపికి ఐద్వా లేఖ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మౌనిక మృతి వెనుక కారణాలపై విచారణ చేయాలని ఐద్వా రాష్ట్ర కమిటీ కోరింది. ఈ మేరకు డిజిపికి ఆ సంఘం ప్రధాన కార్యదర్శి డి రమాదేవి శుక్రవారం లేఖ రాశారు. గుంటూరు జిల్లా తాడేపల్లిలో ఈ నెల 10న మౌనిక అనుమానాస్పదంగా మృతి చెందారని తెలిపారు. ఆమె భర్త రాజారవీందర్ ఎపిఎస్‌పిలో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నారన్నారు. తన భార్య మరణించిన విషయాన్ని పై అధికారులకు సమాచారం అందించకుండా ఆమె అంత్యక్రియలు నిర్వహించారని తెలిపారు. ఈ ఘటనపై ఎఫ్ఐఆర్ నమోదు చేసేలా సంబంధిత అధికారులకు ఆదేశాలివ్వాలన్నారు.

'షార్'లో గగన్ యాన్ నిర్మాణ పనులు ప్రారంభం

ప్రజాశక్తి-సూళ్లూరుపేట

భారత అంతరిక్ష ప్రయోగ సంస్థ అంతరిక్షంపై పట్టు సాధించడానికి ఇస్రో అంతరిక్షంలోకి మనిషిని పంపాలనే లక్ష్యంతో ముందుకు పోతుంది. ఇందులో భాగంగా రూపొందిస్తున్న గగన్ యాన్ రాకెట్ ప్రయోగానికి సంబంధించి ముందుగా మానవ రహిత గగన్ యాన్ ప్రయోగం కోసం ఇస్రో షార్ సెంటర్‌లో పనులు ప్రారంభించింది. దీని కోసం హెచ్‌ఎల్వియ్యం 3- జి 1 రాకెట్‌ను సిద్ధం చేస్తుంది. ఈ రాకెట్‌లో కీలకమైన దశగా భావించే మొదటి సాలిడ్ మోటార్ సెగ్మెంట్‌ను షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ జెండా ఊపిన అనంతరం ఉత్పత్తి ప్లాంట్ నుండి లాంచ్ కాంప్లెక్స్ వరకు తరలించారు.

అమాంతం పడి.. లేచిన మార్కెట్లు

- ఇంట్రాడేలో సెన్సెక్స్ 1100 పాయింట్ల పతనం

న్యూఢిల్లీ: వారాంతం సెషన్‌లో దేశీయ స్టాక్ మార్కెట్లు అమాంతం పడిపోయి.. తుదకు లాభాల్లో ముగిశాయి. ఉదయం నష్టాలతో మొదలైన బిఎస్ఇ సెన్సెక్స్ ఇంట్రా ట్రేడింగ్‌లో 1129 పాయింట్లు క్షీణించి 81వేల దిగువకు జారింది. పిఎస్‌బిలు, లోహ, ఫైనాన్సియల్, ప్రయివేటు బ్యాంక్, ఆటో స్టాక్స్ అమ్మకాల ఒత్తిడికి గురయ్యాయి. మధ్యాహ్నం తర్వాత సూచీలు అనుహ్యంగా పుంజుకున్నాయి. దీంతో బిఎస్ఇ సెన్సెక్స్ 843 పాయింట్లు పెరిగి 82,133 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో 80,083 కనిష్ట స్థాయిని తాకింది. ఈ క్రమంలో కనిష్ఠాల నుంచి దాదాపు 2 వేల పాయింట్లు పుంజుకున్నట్లయ్యింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 220 పాయింట్లు పెరిగి 24,768 వద్ద ముగిసింది. ముఖ్యంగా ఎయిర్‌టెల్, ఐసిఐసిఐ బ్యాంక్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ షేర్లు ప్రధానంగా లాభాలకు మద్దతును అందించాయి. సెన్సెక్స్ 30 సూచీలో టాటా స్టీల్, ఇండస్ ఇండ్ బ్యాంక్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, బజాజ్ ఫిన్‌సర్వ్ తప్ప మిగిలిన అన్ని షేర్లూ లాభాల్లో ముగిశాయి.

భారీగా వృద్ధి అంచనాలు

- 2028-29 నాటికి 29 లక్షల కోట్లు
- నేల విడిచి సాము అన్న వ్యాఖ్యలు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

వృద్ధి అంచనాలను ప్రణాళిక శాఖ అధికారులు భారీగా రూపొందించారు. కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ప్రవేశపెట్టిన నివేదిక ప్రకారం... 2028-29 నాటికి ఏకంగా 29 లక్షల కోట్ల జిఎస్‌డిపి రాష్ట్రంలో నమోదు కానుంది. ఈ స్థాయిలో అంచనాలను రూపొందించడం పట్ల విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వాస్తవ పరిస్థితులను పరిగణలోకి తీసుకోలేదని, నేల విడిచి సాము చేశారన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. వ్యవసాయం, పరిశ్రమలు, సేవా రంగాల్లో పరిస్థితిని విశ్లేషించిన ఈ నివేదికలో . అన్నింటికన్నా సేవా రంగంలో వృద్ధి గణనీయంగా పెరుగుతుందని పేర్కొన్నారు. సేవా రంగంలో ప్రస్తుతం 5.34 లక్షల కోట్ల వరకు జిఎస్‌డిపి నమోదుకాగా, 2028-29 నాటికి 12.2 లక్షల కోట్లకు పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్ర జిఎస్‌డిపిలో సేవారంగానికి 40 శాతం వాటాగా ఉండగా, ఐదేళ్లకు ఇది 45 శాతానికి పెరుగుతుందని అంచనాల్లో పేర్కొన్నారు.

వ్యవసాయ రంగంలో 2023-24 నాటికి 4.54 లక్షల కోట్లు జిఎస్‌డిపిగా నమోదుకాగా, మొత్తం జిఎస్‌డిపిలో 34.1 శాతం వాటాగా ఉన్నట్లు తేల్చారు. ఇది 2028 నాటికి 7.66 లక్షల కోట్లకు చేరుకోవడంతోపాటు 28.3 శాతం వాటాగా ఉంటుందని అంచనా వేశారు. పారిశ్రామిక రంగంలో కూడా ప్రస్తుతం 3.41 లక్షల కోట్ల జిఎస్‌డిపి నమోదుకాగా, 2028-29 నాటికి ఇది 7.22 లక్షల కోట్లకు చేరుకుంటుందని అంచనా వేశారు. మొత్తం జిఎస్‌డిపిలో పరిశ్రమల వృద్ధి వాటా కూడా 26.7 శాతానికి చేరుకుంటుందని అంచనా వేశారు.

వృద్ధి కూడా అధికంగానే

ఈ మూడు రంగాల్లో వృద్ధి కూడా 2028 నాటికి గణనీయంగా పెరుగుతుందని అంచనాల్లో చూపించారు. మొత్తం వృద్ధి రేటు తాజాగా 10.44 శాతంగా ఉండగా, 2028-29 నాటికి 15.27 శాతానికి చేరుకుంటుందని వివరించారు. ప్రస్తుతం వ్యవసాయ వృద్ధి రేటు 6.04 శాతంగా ఉండగా, 11.05 శాతానికి చేరుకుంటుందని, పరిశ్రమల వృద్ధి 8.46 శాతం నుంచి 16.15 శాతానికి, సేవా రంగంలో వృద్ధి ఇప్పుడున్న 11.01 శాతం నుంచి 2028-29 నాటికి 17.95 శాతానికి చేరుకుంటుందని ప్రణాళిక శాఖ అంచనాలు సిద్ధంచేసింది.

భవిష్యత్ వృద్ధిపై ప్రభుత్వ అంచనాలు (రూ. కోట్లలో)

రంగం	2023-24	వృద్ధి	2028-29	వృద్ధి
వ్యవసాయం	4,54,000	6.04	7,66,000	11.05
ఇండస్ట్రీ	3,41,000	8.46	7,22,000	16.15
సర్వీసెస్	5,34,000	11.01	12,20,000	17.95
జిఎస్‌డిపి	14,39,000	10.44	29,29,000	15.27

అవినాష్‌రెడ్డి పిఎ ఇంటి వద్ద పోలీసుల మోహరింపు

ప్రజాశక్తి-పులివెందుల టౌన్

కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్.అవినాష్‌రెడ్డి వ్యక్తిగత కార్యదర్శి బండి రాఘవరెడ్డి పట్టణంలోని ఇంటి వద్ద అర్ధరాత్రి నుంచి పోలీసులు మోహరించారు. శుక్రవారం విచారణకు హాజరు కావాలని ఆయనకు 41ఎ నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. మరోమారు విచారణకు రావాలంటూ పులివెందులలోని రాఘవరెడ్డి ఇంటికి వెళ్లి 41ఎ నోటీసులు అందజేశారు. ఉదయం పది గంటలకు కడపలోని తాలూకా పోలీసుస్టేషన్‌లో హాజరు కావాలని నోటీసులో పేర్కొన్నారు. హైకోర్టు ఇచ్చిన బెయిల్ గడువు గురువారంతో ముగిసింది. బెయిల్ ముగిసినందున విచారణకు హాజరు కాకుండా తప్పించుకొని వెళ్లే అవకాశం ఉందనే అనుమానంతో పోలీసులు రాఘవరెడ్డి ఇంటి వద్దనే మకాం వేశారు. విచారణకు హాజరవుతానని పోలీసులకు తెలిపి ఇంటి నుంచి రాఘవరెడ్డి వెళ్లిపోయారు. పోలీసులు కూడా ఆయన వాహనాన్ని అనుసరిస్తూ వెళ్లారు.

రాఘవరెడ్డి ఇంట్లో పోలీసులు

ఎంపిని అరెస్టు చేసి వాహనాన్ని వాహనం ఎక్కిస్తున్న పోలీసులు

నీటి సంఘాల ఎన్నికల్లో రగడ

- పన్ను కట్టేందుకు వచ్చిన వ్యక్తిని అడ్డుకున్న టిడిపి మద్దతుదారులు
- సంఘటనా స్థలానికి వెళ్లిన ఎంపి అవినాష్
- బలవంతంగా వైసిపి కార్యాలయానికి తరలించిన పోలీసులు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్/వేముల

సాగునీటి సంఘాల ఎన్నికల్లో ప్రక్రియలో భాగంగా పులివెందులలో హైటెన్షన్ నెలకొంది. వేముల తహశీల్దార్ కార్యాలయానికి నోడ్యూస్ సర్టిఫికెట్ కోసం వచ్చిన వైసిపి మద్దతుదారులను టిడిపి మద్దతుదారులు అడ్డుకున్నారు. విషయం తెలుసుకున్న కడప పార్లమెంటు సభ్యులు వైఎస్ అవినాష్‌రెడ్డి వేముల తహశీల్దార్ కార్యాలయానికి వెళ్తుండగా పోలీసులు అడ్డుకొని, అరెస్టు చేసి పులివెందులలోని వైసిపి కార్యాలయానికి తరలించారు. వైసిపి నాయకుల కథనం ప్రకారం..శుక్రవారం పులివెందుల నియోజకవర్గం వేముల మండలంలోని గొల్లలగూడూరు గ్రామానికి చెందిన వైసిపి మద్దతుదారుడు ఇ.సి.మహేశ్వర్‌రెడ్డి నీటి సంఘాల ఎన్నికలలో పోటీ చేసేందుకు తహశీల్దార్ కార్యాలయంలో నీటి పన్ను కట్టేందుకు వెళ్లగా టిడిపి మద్దతుదారులు ఆయన్ను అడ్డుకుని బయటకు పంపారు. మహేశ్వర్‌రెడ్డి చేతిలోని కాగితాలను లాక్కొని చించివేశారు. కవరేజ్ చేస్తున్న మీడియా ప్రతినిధులపై దాడి చేశారు. మీడియాపై దాడి చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ఎంపి అవినాష్‌రెడ్డి వేముల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా అవినాష్‌రెడ్డి మాట్లాడుతూ.. పోలీసులను అడ్డం పెట్టుకొని నీటి సంఘాల ఎన్నికలలో రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. నీటి సంఘాల ఎన్నికల సందర్భంగా నోడ్యూస్ సర్టిఫికెట్ ఇవ్వకుండా విఆర్ఒలను టిడిపి మద్దతుదారులు కార్యాలయంలో అందుబాటులో లేకుండా చేశారన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహిస్తే గెలవలేమని ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఈ విషయమై ఇదివరకే కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామన్నారు.

HDFC BANK
We understand your world

బంగారు ఆభరణాల వేలం ప్రకటన

ప్రత్యేకంగా ఋణగ్రహీతలకు, సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయడమైనది ఏమనగా దిగువ పేర్కొన్న ఖాతాలకు సంబంధించి తనఖా పెట్టిన బంగారు ఆభరణాలు వేలం వెయ్యడానికి ప్రతిపాదించబడినది. ప్రత్యేకంగా ఋణగ్రహీతలకు తాము స్వయంగా సంతకం చేసిన ఋణ ఒప్పంద పత్రంలోని నియమ నిబంధనల ప్రకారం, తాము తీసుకున్న ఋణాలను చెల్లించకపోవడం, ఋణ బకాయిలు చెల్లించవలసిందిగా హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంకు లిమిటెడ్ (బ్యాంకు) నోటీసులు జారీ చేసినప్పటికీ బకాయి చెల్లింపులో విఫలం చెందడంతో సదరు తాకట్టు పెట్టిన బంగారు నగలు వేలం వేయబడతాయి. దిగువ పేర్కొన్న ఖాతాల్లోని ఋణం మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా ఋణగ్రహీతలకు 7 రోజుల తుది గడువుతో నోటీసు(లు) జారీచేయబడింది. ఒకవేళ సదరు ఋణ మొత్తం చెల్లించడంలో విఫలమైన పక్షంలో తనఖా పెట్టిన మొత్తం బంగారాన్ని మరో నోటీసు జారీచేయకుండా వేలం వేసే హక్కు బ్యాంకు కలిగియుంది. బ్యాంకుకు చెల్లించవలసిన ఋణ మొత్తం చెల్లించడంలో ఋణగ్రస్తులు నిర్లక్ష్యం వహించడంతో, ఋణ ఒప్పంద నియమాల ప్రకారం బ్యాంకుకున్న హక్కులను అమలు చేస్తూ, తాకట్టు పెట్టిన బంగారం మొత్తాన్ని వేలం వేయడం ద్వారా అమ్మకాలు చేపట్టి రుణగ్రహీతలు బ్యాంకుకు చెల్లించవలసిన ఋణం మొత్తాన్ని రాబట్టుకోవాలని నిర్ణయించింది.

దిగువ తెలిపిన షెడ్యూల్ ప్రకారం దిగువ తెలిపిన శాఖల వద్ద తేది: **23-12-2024**, మII గంII **03:30** నిIIల నుండి వేలం నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో దిగువ తెలిపిన తేదీన తనఖా పెట్టిన సెక్యూరిటీ వేలం నిర్వహించకపోయినా లేదా పూర్తి కాకపోయినా, ఏదేని తదుపరి తేదీన సదరు వేలం నిర్వహించుటకు లేదా కొనసాగించుటకు బ్యాంకు హక్కు కలిగి ఉంటుంది.

క్ర. సం.	లోన్/రిఫరెన్స్ నం.	రుణగ్రహీత పేరు	ఋణం (రూ.)	వేలం జరుగు ప్రదేశం
1	75464385	మల్లెల మణికంత	69000	HDFC బ్యాంక్ లిమిటెడ్ తిరుపతి బ్రాంచ్ (0214)-19-8-180, గ్రౌండ్ ఫ్లోర్, కృష్ణ టవర్స్, ఎయిర్ బైపాస్ రోడ్, తిరుపతి, ఆంధ్రప్రదేశ్ 517501
2	74554746	తంబు యానాదయ్య	36000	HDFC బ్యాంక్ LTD నెల్లూరు బ్రాంచ్ (0473) D.No. 16-3-207 & 208, రామలింగాపురం మెయిన్ రోడ్, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్ 524003
3	75251562	సుంకర రాధ	854000	HDFC బ్యాంక్ LTD, కడప బ్రాంచ్ (0704)-D నెం: 1/725, మానస ఇన్ ఎదురుగా, ఆర్ ఎస్ రోడ్, ద్వారకా నగర్, కడప, ఆంధ్రప్రదేశ్ 516001
4	75129596	ఎస్ కృష్ణయ్య	492800	
5	75286458	కాటేనేని దివ్య	107900	
6	74502570	వేల్పుల గణేష్	46000	
7	74357981	ఉయ్యాల నాగ మల్లారెడ్డి	40000	
8	74516661	సొల్లపురం పల్లవి	145000	HDFC బ్యాంక్ LTD అనంతపురం బ్రాంచ్ (0705)-11/165-1, M S మాన్షన్, సుభాష్ రోడ్, మేడా పెట్రోల్ బంక్ ప్రక్కన, అనంతపురం, ఆంధ్రప్రదేశ్ 515001
9	74541715	ఉప్పర రామ కృష్ణ	50000	
10	74567554	కుంటాల నాగార్జున	40000	
11	74539003	సాకే రమేష్	28000	
12	74428054	అంకే అశోక్ కుమార్	26000	
13	75432468	కందిమల్ల మహేష్	394600	HDFC బ్యాంక్ LTD కర్నూలు బ్రాంచ్ (0742) D.No. 40/304, కృష్ణ జ్యోత్స్నా కాంప్లెక్స్, భాగ్యనగర్, కర్నూలు, ఆంధ్రప్రదేశ్ 518002
14	74535115	తల్లారి వెంకటయ్య	25000	HDFC బ్యాంక్ LTD గూడూరు బ్రాంచ్ (0973) Sr కాంప్లెక్స్, RTC బస్టాండ్ దగ్గర, షిర్డీ సాయి నగర్, గూడూరు నెల్లూరు జిల్లా, గూడూరు, ఆంధ్రప్రదేశ్ 524101
15	75361767	ఎన్ కావ్య	82000	HDFC బ్యాంక్ LTD హిందూపూర్ బ్రాంచ్ (0993)-7-7-71, S.V.D.రోడ్, జిల్లా-అనంతపురం, హిందూపూర్, ఆంధ్రప్రదేశ్ 551201
16	74388838	లక్ష్మణరావు గోండు	90800	HDFC బ్యాంక్ LTD శ్రీకాకుళం బ్రాంచ్ (1012)-6-1-57, మొదటి అంతస్తు, శ్రేయ, కృష్ణ పార్క్ దగ్గర, పాలకొండ రోడ్, శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్ 532001
17	73711044	కూనాల రాఘవ రెడ్డి	34000	HDFC బ్యాంక్ LTD ప్రొద్దుటూరు బ్రాంచ్ (1013)-కృష్ణ ఆర్కేడ్, గాంధీ రోడ్, సుందరాచర్లు క్లబ్ ఎదురుగా, ప్రొద్దుటూరు, ఆంధ్రప్రదేశ్ 516360
18	74530290	షేక్ కరిష్మా బేగం	45000	HDFC బ్యాంక్ లిమిటెడ్ ఒంగోలు బ్రాంచ్ (1023)-డోర్ నెం 31-1-67, A R N కాంప్లెక్స్, కర్నూలు రోడ్, ఒంగోలు, ఆంధ్రప్రదేశ్ 523001
19	74502183	గంగినేని సుబ్బారావు	31000	
20	74541549	సూర్యసత్య నారాయణ యువరాజుచిరవరపు	25000	HDFC బ్యాంక్ లిమిటెడ్ చిన్నమిరం బ్రాంచ్ (1033) H. నం 7-9, JP రోడ్, చిన్నమిరం, భీమవరం పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ 534204
21	74501217	షేక్ చాంద్ బాషా	37000	HDFC బ్యాంక్ లిమిటెడ్ నరసరావుపేట బ్రాంచ్ (1034)-విద్యా టవర్స్, అంజలి టాకీస్ ఎదురుగా, అరండల్ పేట్, నర్సరావుపేట, ఆంధ్రప్రదేశ్ 522601
22	75350454	ఏటూరి హరి క్రిష్ణ	77200	HDFC బ్యాంక్ LTD పుట్టపర్తి బ్రాంచ్ (1035)-షాప్ నం.9-15, సాయి శ్రీ ఆర్కేడ్ II, గోపురం ఎదురుగా, పుట్టపర్తి, అనంతపురం జిల్లా, ఆంధ్రప్రదేశ్ 515134
23	75215316	రాజశేఖర్ రెడ్డి కంభపు	24500	HDFC బ్యాంక్ LTD ఏలూరు రోడ్ - విజయవాడ బ్రాంచ్ (1456)-30-22-43, బ్లాక్ నెం-13, విజేత హాస్పిటల్ దగ్గర, దుర్గా అగ్రహారం, ఏలూరు రోడ్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ 520008
24	75272523	యక్కలూరి వెంకట అరుణ్ కుమార్ రెడ్డి	223000	HDFC బ్యాంక్ LTD తాడిపత్రి బ్రాంచ్ (1622)-నం.15-687-1, బుగ్గయ్య కాంపౌండ్, తాడిపత్రి, ఆంధ్రప్రదేశ్ 515411
25	74103112	భోగతి సాయి ప్రత్యూష	205000	
26	74539750	చాగం సుభద్ర	119000	
27	74504496	నస్రీన్ ముంతాజ్ బేగం	108000	HDFC బ్యాంక్ LTD మచిలీపట్నం బ్రాంచ్ (1632)-7-169, రాబర్ట్సన్‌పేట్, జిల్లా-కృష్ణా, మచిలీపట్నం, ఆంధ్రప్రదేశ్ 521001
28	75313268	పెపేటి పున్న బాబు	24000	
29	74517231	పి శ్రీకాంత్	76000	HDFC బ్యాంక్ లిమిటెడ్ ఆదోని బ్రాంచ్ (1933)-నం.15-461, జి.శ్రీ వైష్ణవదేవి నిలయం, ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ వెనుక, ఆదోని, ఆంధ్రప్రదేశ్ 518301
30	74528001	నేమాని అరుణ	50000	
31	74517477	పి శ్రీకాంత్	41000	
32	75431705	గొర్ల వెంకటేశులు	221600	HDFC బ్యాంక్ LTD రాయదుర్గ్ బ్రాంచ్ (2025) నం.10-1-136/3, గ్రౌండ్ ఫ్లోర్, లక్ష్మీ ప్లాజా, కనేకర్ రోడ్, రాయదుర్గ్, ఆంధ్రప్రదేశ్ 515865
33	74508023	ఎరుకుల ధనుంజయ	220000	
34	75182553	నడిమిండ్ల వెంకటేష్	154000	
35	75310272	శక్ష వలి	150956	
36	74573629	కురుబ వంశీ	136000	
37	75438984	గొర్ల వెంకటేశులు	130900	
38	74504170	ఎస్ మణికంఠ	78300	
39	74103472	మైల్లే సంధ్య	60600	
40	74563185	హరిజన బసవరాజు	51500	
41	74516505	కుశంపూడి కాశివిశ్వనాధ రాజు	72000	HDFC బ్యాంక్ LTD అమలాపురం బ్రాంచ్ (2119)-3-2-1, K అగ్రహారం, బ్యాంక్ స్ట్రీట్, అమలాపురం, ఆంధ్రప్రదేశ్ 533201
42	74552394	శ్రీనువాసరావు ముత్యాల	29000	
43	74154122	సిద్దం చిన్నా	30500	HDFC బ్యాంక్ LTD బద్వేల్ బ్రాంచ్ (2275) - D.No.8-3-34, మైదుకూరు రోడ్, M.V.పల్లి, గోపవరం మండలం, బద్వేల్, ఆంధ్రప్రదేశ్ 516227
44	74553327	యెల్లికేరి తిప్పేస్వామి	27000	HDFC బ్యాంక్ LTD కళ్యాణదుర్గ్ బ్రాంచ్ (2280)-8-231-6, S.No.443/2, S.V.S రెసిడెన్సీ, అనంతపురం రోడ్, కళ్యాణదుర్గ్, ఆంధ్రప్రదేశ్ 515761
45	73713225	పట్నాల ప్రదీప్	49000	HDFC బ్యాంక్ LTD పాలకొల్లు బ్రాంచ్ (2383)-H. నం. 12-4-5/1, భారతీయ విద్యాభవన్ స్కూల్ పక్కన, శ్రీరాంపేట, పాలకొల్లు, ఆంధ్రప్రదేశ్ 534260
46	74547636	మల్లంపాటి లీలాఫణీంద్ర రెడ్డి	25000	HDFC బ్యాంక్ లిమిటెడ్ పొన్నూరు బ్రాంచ్ (2412)-17-1-25/1, షరాఫ్ బజార్, పొన్నూరు, ఆంధ్రప్రదేశ్ 522124
47	74709096	దూదేకుల షఫీయుల్లా	250000	HDFC బ్యాంక్ లిమిటెడ్ యెమ్మిగనూర్ బ్రాంచ్ (2438)-డి నెం: 2112,1/2112, సై నెం: 432, 433, వీవర్స్ కాలనీ, యెమ్మిగనూర్, కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్ 518360
48	74486418	మాలా రాఖేష్ కుమార్	91000	
49	73671214	కారుమంచి మస్తాన్‌వలి	36000	
50	74079906	మేకా ప్రతాప్ కుమార్	67500	HDFC బ్యాంక్ LTD T నగర్-రాజమండ్రి బ్రాంచ్ (2476)-D నెం 6-8-7, గ్రౌండ్ ఫ్లోర్, నిడమర్తి వీధి, T నగర్, రాజమండ్రి, ఆంధ్రప్రదేశ్ 533101
51	74155060	షేక్ అయాషా	24400	HDFC బ్యాంక్ LTD తెనాలి బ్రాంచ్ (2477)-2-20-21, నెహ్రూ రోడ్, గాంధీ చౌక్, తెనాలి, ఆంధ్రప్రదేశ్ 522201
52	74515440	బుచ్చంగారి పొట్టెయ్య	90500	HDFC బ్యాంక్ LTD కావలి బ్రాంచ్ (2513)-2-18-3, తిమ్మలపెంట రోడ్, జిల్లా - నెల్లూరు, కావలి, ఆంధ్రప్రదేశ్ 524201
53	75103112	పి గీతాంజలి	23000	HDFC బ్యాంక్ LTD K T రోడ్-తిరుపతి బ్రాంచ్ (2703)-6-1-69 C, K T రోడ్, తిరుపతి, ఆంధ్రప్రదేశ్ 517501
54	74539121	డొంక సత్యవతి	60000	HDFC బ్యాంక్ LTD నర్సీపట్నం బ్రాంచ్ (2948)-D. నం. 36-32, రామారావు పేట, నర్సీపట్నం, ఆంధ్రప్రదేశ్ 531116
55	74821767	రాజు కొడమల	17500	HDFC బ్యాంక్ LTD గిద్దలూరు బ్రాంచ్ (2993)-గ్రౌండ్ ఫ్లోర్, ముబారక్ కాంప్లెక్స్, రాచెర్ల రోడ్, గిద్దలూరు, ఆంధ్రప్రదేశ్ 523357
56	74536028	దొంతు సతీష్	70500	HDFC బ్యాంక్ లిమిటెడ్ జంగారెడ్డిగూడెం బ్రాంచ్ (3034)-అశ్వారావుపేట రోడ్, ప్రసాద్ కాంప్లెక్స్, జంగారెడ్డిగూడెం, ఆంధ్రప్రదేశ్ 534447
57	75446636	మోతషం తలుపుల	38400	HDFC బ్యాంక్ LTD కదిరి బ్రాంచ్ (3035)-D నం:1/649, 1వ అంతస్తు, నామా లాడ్జ్, కాలేజ్ రోడ్, కదిరి, ఆంధ్రప్రదేశ్ 515591
58	75290815	బోనాల మల్లికార్జున	65000	HDFC బ్యాంక్ LTD పులివెందుల బ్రాంచ్ (3244)-4-11-94-1, అంబక్‌పల్లి రోడ్, గౌతం మోడల్ స్కూల్ పక్కన, పులివెందుల, ఆంధ్రప్రదేశ్ 516390
59	74562131	గొంట్ల శ్రీనివాసులు	74000	HDFC బ్యాంక్ LTD కోవూరు బ్రాంచ్ (3944)-గ్రౌండ్ ఫ్లోర్, చావిడివారి వీధి, రైల్వే ఫీడర్స్ రోడ్, కోవూరు, నెల్లూరు జిల్లా., ఆంధ్రప్రదేశ్ 524137
60	75343219	కొవ్వూరి తరుణ్ వీర కుమార్ రెడ్డి	118500	HDFC బ్యాంక్ LTD రావులపాలెం బ్రాంచ్ (4010)-D.No. 8-1129, MB కాంప్లెక్స్, NH 5, రావులపాలెం, ఆంధ్రప్రదేశ్ 533238
61	75244297	వల్లెపు సుమలత	380000	HDFC బ్యాంక్ LTD వేదయపాలెం-నెల్లూరు బ్రాంచ్ (4189)-వల్లి కృష్ణ ప్లాజా, గ్రౌండ్ ఫ్లోర్, జ్యోతి నగర్, వేదాయపాలెం, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్ 524004
62	74569614	సద్దికూటి శ్రీనివాసరెడ్డి	30000	HDFC బ్యాంక్ LTD రామ్ నగర్ అనంతపురం బ్రాంచ్ (4246)-ప్లాట్ నెం 7, LP No 592/83-B, S.No 61, మారుతీ నగర్, అనంతపురం, ఆంధ్రప్రదేశ్ 515001
63	73221300	శివాజీ సిహెచ్	120000	HDFC బ్యాంక్ LTD ఆత్మకూర్ బ్రాంచ్ (4300)-V R కాంప్లెక్స్, 1వ అంతస్తు, మున్సిపల్ బస్టాండ్ స్టాప్, ఆత్మకూర్, నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ 524322
64	74549261	జెర్రి నాగరాజు	37000	HDFC బ్యాంక్ LTD ధోన్ బ్రాంచ్ (4494)-8-36 కొత్తపేట, ధోన్, ఆంధ్రప్రదేశ్ 518002
65	74559076	యనమల శారద	39000	HDFC బ్యాంక్ LTD బళ్లారి రోడ్, అనంతపురం బ్రాంచ్ (4519)-గ్రౌండ్ ఫ్లోర్, 6-375, జోజోడే గంగా ప్లాజా, ఆజాద్ నగర్, బళ్లారి రోడ్, అనంతపురం, ఆంధ్రప్రదేశ్ 515004
66	75257616	పరపతి లక్ష్మి	442500	HDFC బ్యాంక్ LTD కంచరపాలెం-104 ఏరియా బ్రాంచ్ (4909)-గ్రౌండ్ ఫ్లోర్, D.No: 38-40-12&13&14, S.No 43/14.కప్పరాడ విలేజ్, 104 ఏరియా, కంచరపాలెం, విశాఖపట్నం18
67	74545522	యాసం సుబ్రహ్మణ్యం	25000	HDFC బ్యాంక్ LTD పోరుమామిళ్ల బ్రాంచ్ (4988)-గ్రౌండ్. అంతస్తు, H. నం. 11-297, రంగ సముద్రం, పోరుమామిళ్ల, జిల్లా. వైయస్ఆర్ కడప, ఆంధ్రప్రదేశ్ 516193
68	75431534	ఉప్పిరెట్ల జగదీష్	262200	HDFC బ్యాంక్ లిమిటెడ్ సంతాపేట్-ఒంగోల్ బ్రాంచ్ (5098)-డి.నెం: 58/9/15, గ్రౌండ్ ఫ్లోర్, ది గ్రాండ్ టవర్స్, లేన్ ఎదురుగా రత్న మహల్ రోడ్, సంతపేట, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ 523001
69	75329405	ఉప్పిరెట్ల జగదీష్	172500	
70	75431696	ఉప్పిరెట్ల జగదీష్	77000	
71	74567190	ములికి సత్యనారాయణ	195000	HDFC బ్యాంక్ LTD అన్నవరం దేవస్థానం బ్రాంచ్ (5140)-గ్రౌండ్ ఫ్లోర్, 2-139, బుర్ర కథా మాస్టర్, మెయిన్ రోడ్, అన్నవరం, జిల్లా. తూర్పు గోదావరి, ఆంధ్రప్రదేశ్ 533406
72	74547049	ములికి సత్యనారాయణ	180900	
73	459598496	జూతురు సలీమ్ అక్తర్	450000	HDFC బ్యాంక్ LTD గుంతకల్ బ్రాంచ్ (5451)-గ్రౌండ్ ఫ్లోర్, #146-B, 9/246, DMM గేట్ రోడ్, గుంతకల్, జిల్లా. అనంతపురం, ఆంధ్రప్రదేశ్ 515801
74	74553969	జానకి రామయ్య అవిసా	25000	HDFC బ్యాంక్ LTD అన్నమయ్య సర్కిల్ బ్రాంచ్ (5869)-గ్రౌండ్ ఫ్లోర్, DNo 26-15-27, యూనిట్ నెం.3, శ్రీధర్స్ కృష్ణ టవర్, అన్నమయ్య సర్కిల్, మినీ బైపాస్ రోడ్, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్ 524003
75	74570919	పి వెంకటరమణ	101000	HDFC బ్యాంక్ LTD ధర్మవరం బ్రాంచ్ (5886)-గ్రౌండ్ ఫ్లోర్, D.No. 423-6, 423-7 & 9/173, తొగట వీధి, ధర్మవరం, అనంతపురం, ఆంధ్రప్రదేశ్ 515671
76	75360472	రెడ్డిపోగు మాధవి	106000	HDFC బ్యాంక్ LTD బెతంచెర్ల బ్రాంచ్ (6158)-గ్రౌండ్ ఫ్లోర్, సై నెం. 407/4, H.No. 2-216/1, బేతంచెర్ల, జిల్లా. కర్నూలు, ఆంధ్రప్రదేశ్ 518599
77	74556057	చిన్నముక్కు మహేష్	83500	
78	74469023	హరిజన లక్ష్మన్న	60000	HDFC బ్యాంక్ LTD ASPARI బ్రాంచ్ (6173)-గ్రౌండ్ ఫ్లోర్, సర్వే నెం. 397/B, పత్తికొండ రోడ్, BC కాలనీ, ఆస్పరి, జిల్లా. కర్నూలు, ఆంధ్రప్రదేశ్ 518347
79	74523084	షేక్ ఇజాజ్ అహమ్మద్	236900	HDFC బ్యాంక్ LTD నందికొట్కూరు బ్రాంచ్ (6506)-గ్రౌండ్ ఫ్లోర్, సర్వే నెం. 370/A, కర్నూలు - గుంటూరు రోడ్, నందికొట్కూరు, జిల్లా. కర్నూలు, ఆంధ్రప్రదేశ్ 518401
80	74467833	కనే వెంకటనాయుడు	75000	HDFC బ్యాంక్ LTD ప్రొద్దుటూరు 2 బ్రాంచ్ (6514)-గ్రౌండ్ ఫ్లోర్, అరవేటి కాంప్లెక్స్, D. నం. 9/624, మైదుకూరు రోడ్, ప్రొద్దుటూరు, జిల్లా. వైయస్ఆర్ కడప, ఆంధ్రప్రదేశ్ 516360
81	74565258	ఆలం రాజశేఖర్	58000	
82	75477053	భీమ శేష గౌడ్	35300	HDFC బ్యాంక్ LTD ఆత్మకూర్-కర్నూల్ బ్రాంచ్ (6895)-గ్రౌండ్ ఫ్లోర్, H No 1-33-C, ఇందిరా నగర్, ఆత్మకూర్, జిల్లా కర్నూలు, ఆంధ్రప్రదేశ్ 518422
83	75364942	పాకం ప్రసన్న కుమార్	395000	HDFC బ్యాంక్ లిమిటెడ్, సూళ్లూరుపేట బ్రాంచ్ (6947)-గ్రౌండ్ ఫ్లోర్, 8-3-281/2, VGS బిల్డింగ్, పరమేశ్వరినగర్, సూళ్లూరుపేట, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్ 524121
84	75388914	నల్లవర్తి వేణుకుమార్	300100	
85	75424449	పట్నాయకుని సాయి గణేష్	97800	HDFC బ్యాంక్ లిమిటెడ్ చీపురుపల్లి బ్రాంచ్ (7051)-గ్రౌండ్ ఫ్లోర్, D.No. 5-57, కెనరా బ్యాంక్ ప్రక్కన, ఆంజనేయపురం, చీపురుపల్లి, ఆంధ్రప్రదేశ్ 535218
86	74519309	బోయ రాజేశ్వరి	40000	HDFC బ్యాంక్ లిమిటెడ్ వెంకట రమణకాలనీ, కర్నూలు బ్రాంచ్ (7055)-గ్రౌండ్ ఫ్లోర్, ప్లాట్ నెం.34, R.S.నెం: 87/1, 87/3P, వార్డ్ నం. 45, D.No.45/203-A/57, వెంకటరమణకాలనీ, మెయిన్ రోడ్, కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్, జిల్లా. కర్నూలు, ఆంధ్రప్రదేశ్ 518004
87	74178656	బోదనపు కన్నయ్య	47500	HDFC బ్యాంక్ లిమిటెడ్ అత్తిలి బ్రాంచ్ (7452)-గ్రౌండ్ ఫ్లోర్, H. No: 4-98/1, కెనాల్ దగ్గర, ఎదురుగా. బస్ స్టాండ్, అత్తిలి, జిల్లా. పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్ 534134
88	75473041	కర్రి చంద్రరావు	66200	HDFC బ్యాంక్ లిమిటెడ్ జగ్గంపేట బ్రాంచ్ (8155)-గ్రౌండ్ ఫ్లోర్, విక్టరీ బజార్స్ పక్కన, డోర్ నెం:10-436, GNT రోడ్ NH-216, జగ్గంపేట, జగ్గంపేట మండలం, జిల్లా. తూర్పు గోదావరి, ఆంధ్రప్రదేశ్ 533435
89	74533794	మడబోయిన హరిసత్య సుబ్రహ్మణ్యసూని	61800	
90	74865597	బుక్కే మోహన్ నాయక్	61000	HDFC బ్యాంక్ లిమిటెడ్, NGO కాలనీ కడప బ్రాంచ్ (8162)-గ్రౌండ్ ఫ్లోర్, D.No. 42/109- 6 నుండి 10 వరకు, సై నెం: 91/1 & 752/2, ప్లాట్ నెం. 14, RTC బస్టాండ్ రోడ్, NGO కాలనీ, చిన్న చౌక్, కడప, ఆంధ్రప్రదేశ్ 516002
91	74568050	సుభాన్ అలీఖాన్	117600	HDFC బ్యాంక్ లిమిటెడ్, పెడనా బ్రాంచ్ (8169)-మొదటి అంతస్తు, డోర్ నెం: 15/12-13, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎదురుగా - బజార్ బ్రాంచ్, గుడివాడ రోడ్, మెయిన్ రోడ్, పెడన, కృష్ణ, ఆంధ్రప్రదేశ్ 521366
92	74639128	విశ్వనాధపల్లి కనకయ్య	30700	HDFC బ్యాంక్ లిమిటెడ్, అవనిగడ్డ బ్రాంచ్ (8200)-గ్రౌండ్ ఫ్లోర్, D.No: 3-394, గోపీ కృష్ణ కాంప్లెక్స్, అవనిగడ్డ, కృష్ణ, ఆంధ్రప్రదేశ్ 521121
93	75302453	VS శరణ్ కుమార్	150000	HDFC బ్యాంక్ లిమిటెడ్, చిత్తూరు టౌన్ బ్రాంచ్ (8282)-గ్రౌండ్ ఫ్లోర్, H. నం: 8-341/3, వార్డ్ నం:08, గాంధీ రోడ్, చిత్తూరు టౌన్, జిల్లా. చిత్తూరు, ఆంధ్రప్రదేశ్ 517001
94	74557033	గుర్రం గురు ప్రసాద్	56000	HDFC బ్యాంక్ లిమిటెడ్, ఉరవకొండ బ్రాంచ్ (8380)-గ్రౌండ్ ఫ్లోర్, బళ్లారి రోడ్, బజాజ్ షోరూమ్‌తో ప్రక్కన, ఉరవకొండ, అనంతపురం, ఆంధ్రప్రదేశ్ 515812
95	75334564	ఆడప రామకృష్ణ	80000	HDFC బ్యాంక్ లిమిటెడ్, చింతలపూడి బ్రాంచ్ (9146)-గ్రౌండ్ ఫ్లోర్, , రత్న షాపింగ్ మాల్, మెయిన్ రోడ్, చింతలపూడి, ఆంధ్రప్రదేశ్ 534460
96	75423220	తోట వెంకటరవికుమార్	121400	HDFC బ్యాంక్ లిమిటెడ్, నూనెపల్లి బ్రాంచ్ (9396)-H.No.28/982, ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా, నూనేపల్లి, నంద్యాల, ఆంధ్రప్రదేశ్ 518501
97	75506692	తోట వెంకటరవికుమార్	88000	

ఈ వేలం "ఎక్కడ ఉన్నది అక్కడే" మరియు "ఉన్నది ఉన్నట్లు" ప్రాతిపదికన నిర్వహించబడుతుంది మరియు సదరు బంగారు ఆభరణాల నాణ్యత, స్వచ్ఛత, క్యారెట్ విలువ, బరువు లేదా మదింపుకు సంబంధించి ఎటువంటి ప్రాతినిధ్యాలు లేదా వారెంటీలు ఎట్టి పరిస్థితుల్లో బ్యాంకు ఇవ్వదు మరియు ఇవ్వబోదు. తాము ఇవ్వజూపిన విలువ మొత్తాన్ని బిడ్డు రూపంలో దాఖలు చేయడానికి ముందు సదరు బంగారు ఆభరణాల నాణ్యత, స్వచ్ఛత, క్యారెట్ విలువ, బరువు లేదా మదింపు గురించి తమకు తాము ధృవీకరించుకోడం, పరిశీలించుకోడం మరియు సంతృప్తి చెందడం మొదలగు అంశాలు కొనుగోలుదారుల యొక్క ఏకైక మరియు సంపూర్ణ బాధ్యత. వేలం నిర్వహించడానికి నిర్దేశించిన సమయానికి 45 నిమిషాల ముందు వేలందారులు తమ సొంత ఖర్చు మరియు వ్యయంతో, వేలం జరిగే చిరునామాలో నిపుణుల సలహాతో కానీ లేకుండా కానీ బంగారు ఆభరణాలను క్షుణ్ణంగా పరిశీలించుకోవచ్చు. బ్యాంకు సముచితం అని భావించి నిర్ధారించిన కనీస రిజర్వు ధరకు లోబడి వేలం నిర్వహించబడుతుంది. బ్యాంక్ తన అభీష్టానుసారం విధించటానికి సబబుగా భావించే అదనపు నిబంధనలు మరియు షరతులకు లోబడి సదరు వేలానికి సంబంధించిన వేలం ప్రక్రియ మరియు అమ్మకం (ఒకవేళ ఉంటే) నిర్వహించబడుతుంది. ఒకవేళ పైన పేర్కొన్న రుణగ్రహీత(లు), ఋణ ఒప్పందం ప్రకారం బ్యాంకుకు చెల్లించాల్సిన తన వ్యక్తిగత ఋణ ఖాతా లోని ఋణం మొత్తాన్ని వేలానికి ముందు చెల్లిస్తే, తదుపరి నోటీసు లేకుండా, సదరు ఋణానికి సంబంధించి తనఖా పెట్టిన ఆభరణాలు వేలం నుండి ఉపసంహరించబడతాయి. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా మరియు ఎటువంటి కారణం చూపకుండా వేలాన్ని వాయిదా వేయడం లేదా రద్దు చేయడం మరియు ఎటువంటి కారణం చూపకుండా ఏదైనా ఒక బిడ్డును కానీ లేదా అన్ని బిడ్లను కానీ రద్దు చేయడం లేదా తిరస్కరించడం వంటి సంపూర్ణ విచక్షణాధికారాలు బ్యాంకు అధీకృత అధికారి కలిగియున్నారని తెలియచేయడమైనది.

అధీకృత అధికారి
HDFC బ్యాంకు లిమిటెడ్

ప్రదేశం: హైదరాబాద్, తేది: 14-12-2024

సంపాదకీయం

శభాష్ గుకేశ్!

చదరంగంలో భారత కీర్తి పతాకను సమున్నతంగా ఎగరేసిన గ్రాండ్ మాస్టర్ దొమ్మరాజు గుకేశ్‌కు అభినందనలు. సింగపూర్‌లో జరిగిన ఫిడే 18వ ప్రపంచ చాంపియన్‌షిప్ ఫైనల్‌లో ప్రస్తుత వరల్డ్ చాంపియన్, చైనాకు చెందిన 32 ఏళ్ల ఆటగాడు డింగ్ లిరెన్‌ను ఓడించి గుకేశ్ చరిత్ర సృష్టించాడు. అతి పిన్న వయసులో ప్రపంచ చెస్ చాంపియన్‌షిప్ గెలుచుకున్న ఆటగాడిగా గ్యారీ కాస్పరోవ్ నాలుగు దశాబ్దాల రికార్డును గుకేశ్ బద్దలుకొట్టాడు. అంతేకాదు ఈ ప్రతిష్టాత్మక టైటిల్‌ను సాధించిన భారతీయులలో రెండవ ఆటగాడిగా రికార్డుకెక్కాడు. అయిదు సార్లు (2000, 2007, 2008, 2010, 2013) ప్రపంచ చాంపియన్‌గా నిలిచిన జీనియస్ విశ్వనాథన్ ఆనంద్ తరువాత ఈ టైటిల్ సాధించిన రెండవ భారతీయ ఆటగాడిగా, మూడవ ఆసియా వాసిగా రికార్డుకెక్కాడు. ఆసియాలో ఇప్పటివరకు ముగ్గురే ముగ్గురు ప్రపంచ చెస్ చాంపియన్లు. వీరే విశ్వనాథన్ ఆనంద్, డింగ్ లిరెన్ (చైనా), గుకేశ్. చెన్నైలో విశ్వనాథన్ ఆనంద్ చెస్ అకాడెమీ 'వెస్ట్ బ్రిడ్జ్'లో రెండేళ్ల కఠోర శిక్షణ, అద్భుతమైన ప్రతిభ, అంకితభావం, చివరి క్షణం వరకు పోరాడాలనే కసే అతడ్ని చదరంగంలో ఉన్నత శిఖరాలకు చేర్చాయనడంలో ఏమాత్రం అతిశయం లేదు. ఈ పద్దెనిమిదేళ్ల గ్రాండ్ మాస్టర్ ఇప్పుడు కోట్లాది మంది యువ చెస్ ఆటగాళ్లకు ప్రేరణగా నిలిచాడు. 14 రౌండ్ల ప్రపంచ చెస్ టైటిల్ కోసం ప్రస్తుత చాంపియన్ డింగ్ లిరెన్‌ను సవాల్ చేసిన గుకేశ్ మొదటి రౌండ్‌లో ఓటమి చవిచూసినప్పటికీ చెక్కు చెదరని మనో నిబ్బరంతో ఆట కొనసాగించాడు. తరువాతి రెండు రౌండ్లు డ్రా చేసుకుని నాలుగో రౌండ్‌లో విజయం సాధించడం ద్వారా స్కోరును సమం చేశాడు. మ్యాచ్‌పై పట్టు కోసం ఇరువురూ తీవ్రంగా పోరాడారు. పోటాపోటీ వ్యూహాలతో 13వ రౌండ్ ముగిసే సరికి చెరో ఆరున్నర పాయింట్లతో సమ ఉజ్జీలుగా నిలిచారు. దీంతో చివరి 14వ రౌండ్ నిర్ణయాత్మకంగా మారింది. కీలకమైన ఫైనల్ రౌండ్‌లో నల్ల పావులతో ఆడిన గుకేశ్ 58 ఎత్తుల్లో తన ప్రత్యర్థిని చిత్తు చేసి టైటిల్ చేజిక్కించుకున్నాడు. గేమ్ డ్రా దిశగా మరలుతున్న సమయంలో 55వ ఎత్తులో డింగ్ బిషప్‌ను తప్పుడు స్థానంలో ఉంచి పొరపాటు చేశాడు. దానిని అడ్వాంటేజ్‌గా తీసుకున్న గుకేశ్ ఇక వెనుదిరిగి చూడలేదు. ఆ తరువాత మూడు ఎత్తుల్లోనే ప్రత్యర్థికి చెక్ పెట్టాడు. డింగ్‌కు ఓటమిని అంగీకరించడం మినహా మరో గత్యంతరం లేని స్థితి కల్పించాడు. ప్రపంచ చెస్ చాంపియన్‌షిప్ టైటిల్ పోరు ఇద్దరు ఆసియన్ల మధ్యే జరగడం ఇదే మొదటిసారి.

చెన్నైలో పుట్టిన గుకేశ్ మూలాలు ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు గోదావరి జిల్లాలో ఉన్నాయి. ఆయన తండ్రి డాక్టర్ రజనీకాంత్ ఇఎన్‌టి నిపుణులు, తల్లి పద్మజ మైక్రోబయాలజిస్టు. గుకేశ్‌కు చిన్నప్పటి నుంచే చదరంగం పట్ల మక్కువ ఎక్కువ. తొమ్మిదేళ్ల ప్రాయంలోనే ఆసియా స్కూల్ ఆఫ్ చెస్ చాంపియన్‌షిప్ అండర్ 9 విభాగంలో విజేతగా నిలిచాడు. 2018లో ప్రపంచ యూత్ చెస్ చాంపియన్‌షిప్ టైటిల్‌ను, ఆ తరువాత ఆసియా యూత్ చెస్ చాంపియన్‌షిప్‌ను సాధించాడు. 2017లో అంతర్జాతీయ స్థాయికి ఎదిగి అతి పిన్న వయస్కుడైన మూడవ గ్రాండ్ మాస్టర్ హోదా సాధించాడు. అంచెలంచెలుగా ఎదుగుతూ 18 ఏళ్ల వయసులో ఫిడే ప్రపంచ చెస్ చాంపియన్ టైటిల్ సాధించడం అనితర సాధ్యం. ప్రపంచ చదరంగ చరిత్రలో విశ్వనాథన్ ఆనంద్, గుకేశ్ పేర్లు సువర్ణాక్షరాలతో లిఖించబడతాయి. ఇటీవల కాలంలో మరికొందరు చిచ్చర పిడుగులు కూడా ముందుకు రావడం చదరంగంలో భారత్ రారాజుగా వెలుగొందుతుందన్న ఆశావహ పరిస్థితి కనిపిస్తోంది. గుకేశ్‌తో బాటు టాప్ 15 ర్యాంకుల్లో ఉన్న గ్రాండ్ మాస్టర్స్ అర్జున్ ఎరిగైసి, ఆర్. ప్రజ్ఞానంద వంటి యువ ఆటగాళ్లలో ప్రపంచ చాంపియన్లుగా ఎదిగేందుకు అవసరమైన ప్రతిభాపాటవాలు పుష్కలంగా ఉన్నాయి. చెస్‌లో ఇటువంటి యంగ్ జీనియస్‌లకు గుకేశ్ విజయం స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది.

మహనీయుల మాట

నేడు ఎం.బి జయంతి

రాజ్యసభ సభ్యునిగా, సిపిఎం అగ్ర నేతగా మార్క్స్, లెనిన్ సిద్ధాంతాలకు కట్టుబడి జీవితాంతం పీడిత ప్రజల విముక్తి కోసం అవిశ్రాంతంగా పోరాడిన... తెలంగాణ రైతాంగ పోరాటంలో ప్రముఖ పాత్ర వహించిన కమ్యూనిస్టు యోధుడు మాకినేని బసవపున్నయ్య జయంతి నేడు.

జననం : 14.12.1914
మరణం : 12.4.1992

వ్యాఖ్య

అసద్ పతనం, సిరియా కల్లోలం

సిరియాలోకి తహ్రీర్ అల్ షామ్, ఇంకా ఇతర సాయుధ వర్గాలు వేగంగా చొచ్చుకు పోవడంతో బషర్ అల్ అసద్ ప్రభుత్వం కూలిపోవడానికి దారితీసింది. ఆ విధంగా పశ్చిమాసియా లోని ఆఖరి లౌకిక ప్రభుత్వాన్ని కూలగొట్టడంలో అమెరికా కృతకృత్యమైంది. ఆఫ్ఘనిస్థాన్‌లోనూ పశ్చిమాసియా ఉత్తర ఆఫ్రికా ప్రాంతంలోని ఇరాక్, లిబియాలలో ఇక ఇప్పుడు సిరియాలోనూ లౌకిక ప్రభుత్వాలను కూల్చడంలోనే గాక తీవ్ర మతశాఖా యుద్ధాలను రాజేయడానికి కూడా అమెరికా సైనిక జోక్యం కారణమైంది. అమెరికా, అలాగే దాని సహాయంతో చెలరేగిన భస్మాసుర తీవ్రవాద బృందాలు సృష్టించిన విధ్వంసకాండ ప్రతి చోటా శాంతి, సుస్థిరతలకు ముప్పుగా పరిణమిస్తున్నది.

2011లో మొదలైన అంతర్యుద్ధం తర్వాత సిరియా మూడు ప్రాంతాలుగా విభజితమైంది. ఆ భూభాగంలో 65 శాతం మాత్రమే అసద్ ప్రభుత్వ అదుపులో వుండింది. రష్యా ఇరాన్ దానికి సహాయం అందించాయి. ఆ విధంగానే ఆ ప్రభుత్వం భూభాగాన్ని అదుపులో వుంచుకుంటూ తీవ్రవాద బృందాల దాడులను తిప్పికొట్టగలిగింది.

అంతర్గత పరిస్థితులు

25 శాతం భూభాగంతో కూడిన రెండవ ప్రాంతం అమెరికా మద్దతుగల సిరియన్ డెమొక్రటిక్ ఫోర్సెస్ (ఎస్.డి.ఎఫ్) అదుపులో సాగింది. తక్కిన ప్రాంతం ప్రత్యేకించి వాయువ్య భాగాలు హయత్ తహ్రీర్ అల్ షామ్ (హెచ్.టి.ఎస్) అధీనంలో వుంటూ వచ్చింది. అల్ ఖైదా, అల్ నుస్రా ఫ్రంట్‌ల నుంచి పుట్టిందే ఈ సంస్థ. 2016లో ప్రత్యేక సంస్థగా ప్రకటించుకున్న హెచ్.టి.ఎస్ ప్రబలమైన మిలిటెంట్ గ్రూపుగా రూపుదాల్చింది. అమెరికా, రష్యా, టర్కీలు దాన్ని తీవ్రవాద సంస్థగా ప్రకటించినా అసద్‌ను వ్యతిరేకించే దేశాలు దానికి లోపాయికారిగా అండనిస్తూ వచ్చాయి.

ఇడ్లిబ్ స్థావరంగా చేసుకున్న హెచ్.టి.ఎస్ గత ఏడాది కాలంగా ఆయా శక్తులను సమీకృతం చేసేందుకు చురుగ్గా పని చేస్తూ దాడికి దిగింది. టర్కీ మద్దతుగల సిరియన్ నేషనల్ ఆర్మీ (ఎస్.ఎన్.ఎ) అనే మరో తీవ్రవాద వర్గం కూడా అదే సమయంలో మరో వైపు నుంచి దాడి చేయడం ఈ దాడికి ఊపునిచ్చింది. సిరియా ప్రభుత్వానికి ప్రధాన మద్దతుదారులైన రష్యా, ఇరాన్‌లు తమ తమ సరిహద్దు దేశాలలో సాగుతున్న సంఘర్షణలలో తలమునకలవుతున్నాయి. సిరియా ప్రభుత్వ రక్షణలో కీలక పాత్ర వహించే హిజ్బుల్లా ఇజ్రాయిల్ దురాక్రమణకు వ్యతిరేకంగా పోరాటంలో నిమగ్నమైంది. ఈ కారణాలన్నీ కూడా అప్పటికే సంక్షోభంలో వున్న సిరియా ప్రభుత్వ మద్దతు మరింత బలహీనపడటానికి దారితీశాయి.

> అమెరికా మద్దతుగల సామ్రాజ్యవాద శక్తులు ఈ అసంతృప్తిని ఉపయోగించుకుని ప్రభుత్వాన్ని అస్థిరపరచేందుకు పూనుకున్నాయి. అల్ ఖైదా, దాని స్థానిక సహచర సంస్థగా వున్న అల్ సస్రా వంటి తీవ్రవాద సంస్థలను ప్రయోగించి అంతర్యుద్ధాన్ని రగిలించాయి. ఈ ప్రాంతంలో సామ్రాజ్యవాదానికి ప్రధాన దోస్తుగా వున్న ఇజ్రాయిల్ కూడా ఈ కల్లోల సృష్టిలో పాత్ర పోషించింది. ఈ అంతర్యుద్ధంలో వేల మంది ప్రాణాలు కోల్పోయారు. మరెంతో మంది గాయపడ్డారు. అరవై లక్షల మందికి పైగా సిరియన్లు శరణార్థులై దేశం వదలి పారిపోవలసిన పరిస్థితి ఏర్పడింది. ఈ విధ్వంసం వల్ల కలిగిన నష్టం వందల కోట్లలో వుంటుంది. దశాబ్ది పైగా సాగిన ఈ అంతర్యుద్ధం ముగిసిన తర్వాత కూడా సిరియా ప్రభుత్వం ప్రజల బాధలు తీర్చలేకపోయింది.



PEOPLE'S DEMOCRACY
THE WEEKLY PAPER OF THE COMMUNIST PARTY OF INDIA (MARXIST)

అసద్ నిరంకుశ పాలన

అసద్ కూడా జనరంజకమైన అధ్యక్షుడేమీ కాదు. ఆయన ప్రారంభించిన నయా ఉదారవాద విధానాలు ప్రజలలో అసంతృప్తికి కారణమైనాయి. బల ప్రయోగంతో ఆ నిరసనలను అణచివేయడానికి ప్రభుత్వం ప్రయత్నించింది. ప్రజాస్వామిక హక్కులన్నీ కోత కోస్తూ నిరంకుశ పాలనను రుద్దింది. అమెరికా మద్దతుగల సామ్రాజ్యవాద శక్తులు ఈ అసంతృప్తిని ఉపయోగించుకుని ప్రభుత్వాన్ని అస్థిరపరచేందుకు పూనుకున్నాయి. అల్ ఖైదా, దాని స్థానిక సహచర సంస్థగా వున్న అల్ సస్రా వంటి తీవ్రవాద సంస్థలను ప్రయోగించి అంతర్యుద్ధాన్ని రగిలించాయి. ఈ ప్రాంతంలో సామ్రాజ్య వాదానికి ప్రధాన దోస్తుగా వున్న ఇజ్రాయిల్ కూడా ఈ కల్లోల సృష్టిలో పాత్ర పోషించింది.

ఈ అంతర్యుద్ధంలో వేల మంది ప్రాణాలు కోల్పోయారు. మరెంతో మంది గాయపడ్డారు. అరవై లక్షల మందికి పైగా సిరియన్లు శరణార్థులై దేశం వదలి పారిపోవలసిన పరిస్థితి ఏర్పడింది. ఈ విధ్వంసం వల్ల కలిగిన నష్టం వందల కోట్లలో వుంటుంది. దశాబ్ది పైగా సాగిన ఈ అంతర్యుద్ధం ముగిసిన తర్వాత కూడా సిరియా ప్రభుత్వం ప్రజల బాధలు తీర్చలేకపోయింది.

హిజ్బుల్లాకు ఆయుధ సరఫరాను అడ్డుకుని ముప్పు తగ్గించే పేరిట ఇజ్రాయిల్ గడచిన ఒక్క ఏడాదిలో సిరియా లోతట్టు భాగాలపై బాంబులు కురిపించింది. ఈ దాడులను ప్రతిఘటించడం లేదా తిప్పికొట్టడం కూడా సిరియా చేయలేక పోయింది. అన్ని వైపులా సంక్షోభాలలో చిక్కుకు పోయిన సిరియా సైనికులు ఎదురు దాడులకు కూడా సిద్ధం కాలేదు.

తన నిరంకుశ స్వభావం కారణంగా సిరియా ప్రభుత్వం ప్రజల విశ్వాసం కోల్పోయింది. అదే దాని ప్రధాన బలహీనత అయ్యింది. ఈ కారణాల వల్లనే తీవ్రవాద వర్గాలు దాడి ప్రారంభించినపుడు సిరియా సాయుధ బలగాల్లో మిగిలినవేవైనా వున్నా కూడా ఎలాంటి ప్రతిఘటన చేయలేక తేలిగ్గా లొంగిపోయాయి. అధ్యక్షుడు అసద్ కూడా దేశం వదలి పారిపోయి రష్యాలో ఆశ్రయం పొందారు.

ఇజ్రాయిల్ దాడులు, టర్కీ వ్యూహాలు

అసద్ పతనం తర్వాత వెనువెంటనే ఇజ్రాయిల్ సిరియాపై సాయుధ దాడులు తీవ్రం చేసింది. డిసెంబరు10-11 తేదీల మధ్య 48 గంటలలో ఇజ్రాయిల్ 480కి పైగా వైమానిక దాడులు జరిపింది. ఇవి గత ఏడాది మొత్తం మీద చేసిన దాడుల కన్నా ఎక్కువే. సిరియా ఆయుధాలు మందుగుండు తీవ్రవాదుల చేతుల్లో పడకుండా చూసేందుకే తాను దాడులు తీవ్రం చేసినట్టు ఇజ్రాయిల్ చెప్పుకుంటున్నది. తన ఆక్రమణలోని గోలన్‌హైట్స్ సమీపంలో సిరియాతో గల మధ్యంతర ప్రాంతాన్ని ఇజ్రాయిల్ ఆక్రమించుకుంది. ఆ ప్రాంతాన్ని దాటి తమ సైన్యాలు సిరియా భూభగాలలో ప్రవేశించాయని కూడా ఇజ్రాయిల్ అధికారికంగా ప్రకటించింది. ఇది మరోసారి ఐక్యరాజ్యసమితి తీర్మానాలను ఇజ్రాయిల్ పచ్చిగా ఉల్లంఘించడమే. సిరియాలో సాధ్యమైనంత ఎక్కువ భూభాగం ఆక్రమించి గ్రేటర్ ఇజ్రాయిల్ ఏర్పాటు చేయాలని కరుడుగట్టిన యూదు జాత్యహంకార మితవాద వర్గాలు ఊగిపోతున్నాయి.

> సిరియా భవిష్యత్తు ఎలా వుండాలనేది ఆ దేశ ప్రజలే నిర్ణయించుకోవాలి తప్ప ఎలాంటి బయటి శక్తుల ప్రభావం గానీ జోక్యం గానీ బెదిరింపులు గానీ వుండకూడదు. తమ మహాధిపత్య దురాశలను నెరవేర్చుకోవడానికి గాను సిరియాను ఒక రంగస్థలంగా ఉపయోగించుకోవడానికి సామ్రాజ్యవాదానికి, యూదు జాత్యహంకారానికి అవకాశం ఇవ్వకూడదు.

మరో వంకన టర్కీ కూడా తన నియంత్రణ ప్రాంతం పెంచుకోవాలనీ, ప్రాంతీయ పేరాశలను నెరవేర్చుకోవాలనీ ఉవ్విళ్లూరుతున్నది. కుర్దులపై దాడి చేసి వారి భూభాగాలు ఆక్రమించుకోవాలని ఎస్ఎన్ఎను పురికొల్పుతున్నది. స్వయం పాలక కుర్దిస్థాన్ కావాలంటూ కుర్దుల నుంచి వస్తున్న డిమాండువల్ల కలిగే ముప్పు లేకుండా చేసుకోవాలన్నది దాని కోర్కె. ఉత్తర సిరియాలో టర్కీ మద్దతుగల కుర్ద్ నాయకత్వంలోని దళాలు కేవలం మూడు రోజులలో రెండు వందల మందికి పైగా ప్రాణాలు తీసినట్టు మీడియా కథనాలు చెబుతున్నాయి.

పాక్షిక ఘర్షణలు తీవ్రం

సున్నీలు షియాలు, కుర్దులు, అలవైట్లు, డ్రూజ్‌లు, క్రైస్తవులు సిరియాలో జీవిస్తున్నారు. తమ ప్రయోజనాల కోసం పరస్పరం పోట్లాడుకునే తీవ్రవాద గ్రూపుల కారణంగా రానున్న రోజుల్లో పాక్షిక ఘర్షణలు తీవ్రమవడం తథ్యం. ఈ పరిస్థితి దిగజారి మరో అంతర్యుద్ధం మారేందుకు ఎంతైనా అవకాశముంది. అసద్ ప్రభుత్వ పతనం తర్వాత ఆశలు పెట్టుకున్న సిరియా ప్రజలకు అది హానికరమవుతుంది. మహ్మద్ అల్ బషీర్ ప్రధాన మంత్రిగా 2025 మార్చి వరకూ ఒక తాత్కాలిక ప్రభుత్వ ఏర్పాటును తీవ్రవాద బృందాలు ప్రకటించాయి. ప్రజలు ఐక్యంగా నిలవాలనీ తదనుగుణంగా తాను పాలన అందిస్తానని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. హెచ్‌టిఎస్ వంటి తీవ్రవాద బృందాల పాలనలోని దేశాలు, ప్రాంతాల అనుభవం రీత్యా అలాంటి వాగ్దానాలకు మనం ఏ మాత్రం నమ్మలేము.

సిరియా భవిష్యత్తు ఎలా వుండాలనేది ఆ దేశ ప్రజలే నిర్ణయించుకోవాలి తప్ప ఎలాంటి బయటి శక్తుల ప్రభావం గానీ జోక్యం గానీ బెదిరింపులు గానీ వుండకూడదు. తమ మహాధిపత్య దురాశలను నెరవేర్చుకోవడానికి గాను సిరియాను ఒక రంగ స్థలంగా ఉపయోగించుకోవడానికి సామ్రాజ్యవాదానికి, యూదు జాత్యహంకారానికి అవకాశం ఇవ్వకూడదు.

(డిసెంబరు 11 'పీపుల్స్ డెమొక్రసీ' సంపాదకీయం)

కవిత్వం

అయ్యో... రైతున్నాడా..!!?

రైతున్నాడా?
ఏమో ఆ భూమికే తెలియాలి
రైతు బతుకుతున్నాడా?
ఏమో ఆ చేనుకే తెలిసుండాలి
రైతు తింటున్నాడా?
ఏమో ఆ గింజనే ప్రశ్నించాలి
మట్టి మనిషి ఊసే తెలియదు
ఎక్కడని వెతకను
ఏమని చెప్పను?

రైతు పచ్చగున్నాడా?
ఏమో ఆ పంటకే ఎరుకవ్వాలి
రైతు దున్నుతున్నాడా?
ఏమో ఆ నాగలికే తెలియాలి
రైతు నవ్వుతున్నాడా?
ఏమో ఆ నష్టంతోనే అడగాలి
ఆకలి తీరుతోంది అది చాల్లే
ఎలా చెప్పను
ఏదని ఇవ్వను!

పిడికెడు నిండా అన్నం
కడుపు నిండా చలువదనం
గింజ రాశికి రాకపోతేనేం
గిట్టుబాటు గ్రహపాటైతేనేం
రైతున్నాడా? నేటి ప్రశ్న
జవాబు దొరకని నేటి నైజం
మెతుకు మైమరచే దీనత్వం!

రైతున్నాడు
మెతుకు మెతుకులో మిళితమై
గింజ గింజతో ఏకమై
మట్టి గడ్డతో మమేకమౌతూ
పనిముట్లుతో కదం తొక్కుతూ
నినాదాల హోరుతో
అడుగులు కదుపుతున్నాడు
ఉన్నాడు రైతున్నాడు
కర్షక లోకం కష్టాల కడలిలో
మునిగిపోతుంటే
ఏకరువు గళం విప్పి వస్తున్నాడు.

- నరెద్దుల రాజారెడ్డి,
సెల్ : 9666016636

సందర్భం

గ్రేటెస్ట్ షో మ్యాన్‌కు నూరేళ్ల నివాళి

తె.ర

భారతీయ సినిమా రంగంలో ఆయనను గ్రేటెస్ట్ షో మ్యాన్ (ఆఫ్ ఇండియా) అన్నారు గానీ నిజానికి రాజ్‌కపూర్ సోషల్ మ్యాన్, ప్రేక్షకులలోనే గాక పరిశ్రమలోనూ అంత ప్రియతమ నటుడుగా నిలిచిపోయిన కళాకారుడు మరొకరు కనిపించరు. తన ప్రేమ కథలే గాని వివాదాలు దాదాపు వినిపించవు. 1947లో తొలి సినిమాతో మొదలై 1970ల మధ్య కాలం వరకూ ఇంకా కచ్చితంగా చెప్పాలంటే ఎమర్జన్సీకి కాస్త ముందు వరకూ ఆయన జైత్రయాత్ర సాగింది. ఈ కాలంలో తన చిత్రాలు, పాత్రలు ఈ దేశపు బహుళత్వానికి, సామాన్య ప్రజల సంస్కారానికీ సాహసానికి ప్రతీకగా నిలిచాయి. 'మేరా జూటా హై జాపానీ'తో మొదలుపెట్టి 'సర్ పే లాల్ టోపీ రూసీ' అంటూ అంతర్జాతీయతనూ ప్రవేశపెట్టాయి. ఇన్నిటితోనూ కలిపి 'ఫిర్ భీ దిల్ హై హిందూస్తానీ' అంటూ దేశీయ నిర్దిష్టతను చాటాయి. తండ్రి పృథ్వీ రాజ్‌కపూర్ తొలి తరం మహానటుడైతే సోదరులు శశి, షమ్మీ కపూర్లు సమకాలీన కథనాయకులైతే రాజ్‌కపూర్ నర్గీస్‌లతో కూడిన ఆర్.కె స్టూడియో లోగో ఒక తరం హిందీ సినిమా వైభవానికి చిహ్నంగా చరిత్రలో స్థానం సంపాదించింది. బహుశా మరే నట దర్శకుడికీ దక్కని అరుదైన స్థానం ఆయనది. 'జీనా యహా మర్నా యహా ఇస్కే శివా జానా కహా...' అంటూ రాజ్‌కపూర్ పాడిన పాట జీవన యాత్రలో మనిషి నిబద్ధతకూ నిశ్చయానికీ నిర్వేదానికి కూడా నిదర్శనం. ప్రపంచ సినిమాలో ప్రజా నటుడుగా సుస్థిర స్థానం పొందిన చార్లీ చాప్లిన్‌ను కూడా భారతీయ తెర రూపంలో ఇమిడ్చిన ఘనత ఆయన స్వంతం. బహుశా ఆ తర్వాత మరెవరూ ఒక నమూనాను ఆ విధంగా తీసుకురాలేకపోయారు.

24 ఏళ్ల వయస్సులోనే దర్శకత్వం చేపట్టిన రాజ్‌కపూర్ 'బర్సాత్' చిత్రంతో జనరంజక చిత్రాలకు కొత్త వ్యాకరణం సమకూర్చారు. నిజానికి తన మనసంతా సినిమానే వుంది గనక చదువు అబ్బదని తండ్రి పృథ్వీరాజ్ కపూర్‌ను ఒప్పించి సినిమాల్లోకి ప్రవేశించినపుడు రాజ్‌కపూర్ ఈ రంగానికే అంటిపెట్టుకుని వుంటానని, ఇచ్చిన మాట అక్షరాలా పాటించాడు. తను రూపొందించిన తొలి చిత్రం 'ఆగ్' వాణిజ్య విజయం సాధించలేకపోయింది. కానీ నర్గీస్‌తో కలిసి చేసిన 'బర్సాత్' విజయఢంకా మోగించింది. హిందీ సినిమాలో ఒక జంట అలా చెరగని ముద్ర వేయడం వారిద్దరితోనే మొదలైంది. ఆ చిత్రంతోనే టైటిల్ సాంగ్ అనే కాన్సెప్ట్ కూడా వచ్చింది. శంకర్ జై కిషన్ల కలయిక కూడా సంగీత ప్రపంచంలో మొదటి ప్రయోగం. శైలేంద్ర సింగ్ నేపథ్య గానం. రాజ్‌కపూర్ తన బృందాన్ని ఎప్పుడూ వదలిపెట్టలేదు. అన్ని చిత్రాలకూ వారినే తీసుకుంటూ ఒక వరవడి పెట్టారు. తర్వాతి కాలంలో ముఖేష్ రాజ్‌కపూర్ స్వరంగా మారారు గాని బర్సాత్‌లో మాత్రం రఫీనే పాడారు. విదేశాలలో షూటింగ్, ట్రయాంగల్ లవ్ వంటివి హిట్ ఫార్ములాలుగా చేశారు.

> సినీ రంగంలో కపూర్ గురించి చాలా చెప్పుకోవచ్చు గాని అంతకంటే కీలకమైంది సామాజిక కోణం. 'తొలి ప్రధాని నెహ్రూ చేపట్టిన విధానాలు, స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తికి కొనసాగింపుగా స్వావలంబన బాట ఆయనపై గొప్ప ప్రభావం చూపాయి. బందిపోటు దొంగల పరివర్తన కోసం 'జిస్ దేశ్ మె గంగా బహతీ హై' అంటూ సంస్కరణ పంథా తీసుకున్న రాజ్‌కపూర్ దాంతో పాటు లౌకికతత్వం, చైతన్యం ప్రతి చిత్రంలోనూ అంతర్లీనంగా జొప్పించారు. కొత్తగా పెత్తనం చేపట్టిన బడా నేతల అవినీతి పోకడలను ఆక్షేపిస్తూ 'శ్రీ 420' తీశారు. ఇప్పటికీ 420 అనేది భారత రాజకీయాలలోనూ మీడియాలోనూ జనం నోళ్లలోనూ నానుతూనే వుంటుంది. 420లే ఘరానాగా శ్రీ తగిలించుకుని పాలిస్తున్నారనే భావన వినూత్నమైంది. 'ఆవారా' కూడా అలాంటిదే. పుట్టుకతో ఎవరూ గొప్పవారు కాదనే కీలక సందేశం ఇస్తారందులో. ఇవన్నీ ఇప్పుడు తెలిసిపోయిన ఫార్ములాలే గాని ఆనాటికి నవ్య ప్రయోగాలు.

సినీ రంగంలో కపూర్ గురించి చాలా చెప్పుకోవచ్చు గాని అంతకంటే కీలకమైంది సామాజిక కోణం. 'తొలి ప్రధాని నెహ్రూ చేపట్టిన విధానాలు, స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తికి కొనసాగింపుగా స్వావలంబన బాట ఆయనపై గొప్ప ప్రభావం చూపాయి. బందిపోటు దొంగల పరివర్తన కోసం 'జిస్ దేశ్ మె గంగా బహతీ హై' అంటూ సంస్కరణ పంథా తీసుకున్న రాజ్‌కపూర్ దాంతో పాటు లౌకికతత్వం, చైతన్యం ప్రతి చిత్రంలోనూ అంతర్లీనంగా జొప్పించారు. కొత్తగా పెత్తనం చేపట్టిన బడా నేతల అవినీతి పోకడలను ఆక్షేపిస్తూ 'శ్రీ 420' తీశారు. ఇప్పటికీ 420 అనేది భారత రాజకీయాలలోనూ మీడియాలోనూ జనం నోళ్లలోనూ నానుతూనే వుంటుంది. 420లే ఘరానాగా శ్రీ తగిలించుకుని పాలిస్తున్నారనే భావన వినూత్నమైంది. 'ఆవారా' కూడా అలాంటిదే. పుట్టుకతో ఎవరూ గొప్పవారు కాదనే కీలక సందేశం ఇస్తారందులో. ఇవన్నీ ఇప్పుడు తెలిసిపోయిన ఫార్ములాలే గాని ఆనాటికి నవ్య ప్రయోగాలు. 'జాగ్తే రహో'లో అప్పటికే మహా నగరమైన కలకత్తాలో పెద్ద అపార్ట్‌మెంట్‌లోకి అనుకోకుండా ప్రవేశించిన రైతు చూసే దృశ్యాలను ఆలంబనగా చేసుకుని మొత్తం సమాజ స్వరూపాన్ని కళ్లకు కట్టారు. అది మామూలు తరహాలో తీసిన ఆర్ట్ ఫిలిం లాంటిది. నాయికగా కాకున్నా తనతో నర్గీస్ చివరిగా కనిపించిన చిత్రం కూడా అదే. ఇలా చూస్తే నవ భారతంలో రెండు పార్శ్వాలనూ ఆయన ఆవిష్కరించారని చెప్పాలి. చాప్లిన్ తరహాలో అమాయకంగా కనిపించే గడుసుతనం ఆయన పాత్రల ప్రత్యేకత. నాయికలకు సమ ప్రాధాన్యత ఇంకా చెప్పాలంటే కాస్త ఎక్కువ మొగ్గు చూపిస్తాడాయన.

ఒక దశలో రాజేశ్ ఖన్నా, దేవానంద్, దిలీప్ కుమార్ త్రయం బాలీవుడ్‌ను పాలించింది. వీరిలో దిలీప్ కుమార్ అనే యూసుఫ్ ఖాన్ కూడా కపూర్ల స్వస్థలమైన పెషావర్ నుంచి వచ్చినవారే కావడం విశేషం. అప్పుడు యూసుఫ్ ఖాన్ నుంచి ఇప్పుడు షారుక్, సల్మాన్, అమీర్ త్రయం వరకూ చూస్తే కళకు ప్రాంతాల, మతాల, దేశాల తేడా వుండదని అర్థమవుతుంది. ఇంతా చేసి రాజ్ దర్శకత్వం వహించింది పట్టుమని పది సినిమాలే. తన ఆత్మకథాత్మక చిత్రంగా సుదీర్ఘ కథాంశంతో మల్టీ స్టారర్‌గా తీసిన 'మేరా నామ్ జోకర్' దారుణంగా పరాజయం పొందింది. ఇప్పుడు దాన్ని క్లాసిక్‌గా చూస్తారుగాని ఆ నిరాశతనను బాబీ వైపు మరల్చింది. రిషి కపూర్, డింపుల్ కపాడియాల 'బాబీ' కొత్త పోకడలను తీసుకొచ్చి రికార్డులను తిరగ రాసింది. ఆ దర్శక ప్రయోక్త ఆ తర్వాత ఆ స్థాయి చిత్రాలు తీయలేదు. ప్రేమ్ రోగ్, సత్యం శివం సుందరం వంటివి పేరు, డబ్బు తెచ్చాయంటారుగాని పాత రాజ్‌ను తీసుకు రాలేకపోయాయి. నవ్య చిత్ర వైతాళికుడైన సత్యజిత్ 'బాబీ' వరకూ తాను రాజ్ చిత్రాలన్నీ గొప్ప ఆసక్తితో చూశాననీ, తర్వాత వదిలేశననీ అంటారు. ఒక విధంగా ఇది భారతీయ సినిమా రంగంలోని మార్పు కూడా. అప్పటికే రాజేశ్ ఖన్నా సూపర్ స్టార్‌డమ్‌కి చేరుకుంటే 'బాబీ'కి అటూ ఇటుగా వచ్చిన 'షోలే' అమితాబ్ శకాన్ని ఆవిష్కరించింది.

'శిర్ పర్ లాల్ టోపీ రూసీ' అని పాడిన రాజ్‌కపూర్ నిజంగానే నాటి సోవియట్ యూనియన్‌లో గొప్ప ఆదరణ పొందాడు. రష్యన్లు ఆయన పేరు కూడా పెట్టుకున్నారు. మేరా నామ్ జోకర్ ముగ్గురు హీరోయిన్లలో ఒక రష్యన్ నటిని తీసుకుని ఆయన ఆ దేశంపై తన ప్రేమను ప్రకటించారు. రాజ్‌కపూర్ కుమారులైన రిషి, రణధీర్, రాజీవ్ లే గాక మూడో నాలుగో తరంలో కరీనా కపూర్, కరిష్మా కపూర్ వంటి అమ్మాయిలు కూడా తారాపథం చేరడం అరుదైన రికార్డు. చిత్ర పరిశ్రమలోనూ సంచలనం. రణధీర్ ఇటీవల రష్యాకు వెళితే టాక్సీ డ్రైవర్ డబ్బులు తీసుకోలేదని చెప్పడం తెలిసిందే. వరస అవార్డులు తీసుకున్న రాజ్ వృద్ధాప్యంలో దాదా సాహెబ్ ఫాల్కే అందుకుంటూ అస్వస్థతతో ఆస్పత్రి పాలవడం ఆయన ప్రస్థానానికి ఆఖరి ఘట్టం. ఇప్పుడు ఆయన శత జయంతి వేడుకలో దేశం ఆయన చిత్రాల ప్రదర్శనతో నివాళి అర్పిస్తున్నది.

★

అభిప్రాయం

చిరస్మరణీయులు సోమేపల్లి

తన నానీల ద్వారా పల్లె హృదయాలను పట్టుకొని, వ్యవసాయ నానీలను పాఠకులకు అందించిన వారిలో ముఖ్యులు సోమేపల్లి వెంకట సుబ్బయ్య. వీరు తన రచనలలో కుటుంబ వ్యవస్థ, పల్లె మట్టి పరిమళాన్ని, రైతు, రైతు కూలీల జీవితాల్ని ఆవిష్కరించారు. సాహిత్యం పట్ల మక్కువతో 1997లో మినీ కవితా సంపుటి 'లోయలో మనిషి'ని వెలువరించారు. అదే సంవత్సరంలో ఆచార్య ఎన్. గోపి రూపొందించిన నానీల ప్రక్రియ పట్ల ఆకర్షితులై 2001లో 'తొలకరి చినుకులు' నానీల సంపుటాన్ని రచించారు. పల్లెటూరి రైతు కుటుంబ నేపథ్యం నుండి వచ్చిన వీరు రైతు కూలీల శ్రమైక జీవితాలను, వారి సాధక బాధలను, బంధాలు అనుబంధాల గురించి తన సాహిత్యంలో ఆవిష్కరించారు. వీరు చీట్ అను కథానికను, రంగుల ప్రపంచంలో అమ్మ, ఆశకు ఆవలి వైపు, కథాకేళి, ఇంతే సంగతులు కథలను రచించారు. తొలకరి చినుకులు, రెప్పల చప్పుడు, పచ్చని వెన్నెల, చేను చెక్కిన శిల్పాలు మరియు నాగలికి నమస్కారం వంటి నానీల కవితా సంపుటాలను రచించారు. చల్లకవ్వం, తదేక గీతం వంటి వచన కవితా సంకలనాలను, మట్టి పొరల్లోంచి అను వచన కవితా సంపుటిని, లోయలో మనిషి అను మినీ కవితా సంకలనాలను రచించారు. తన తల్లిదండ్రుల గుర్తుగా 2007 నుండి ప్రతి సంవత్సరం జాతీయ స్థాయిలో చిన్న కథల పోటీలను నిర్వహించి సాహితీ పురస్కారాన్ని అందజేశారు. ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తిస్తూనే కవిగా, రచయితగా సాహిత్యాన్ని సృజించారు. రచయితల సంఘం అధ్యక్షులుగా పలు సాహిత్య కార్యక్రమాలను నిర్వహించిన సోమేపల్లి వెంకట సుబ్బయ్య 2023 డిసెంబర్ 14వ తేదీన అనారోగ్యంతో మరణించారు.

- అనిల్ కుమార్ దారివేముల,
వార్డు వెల్ఫేర్ సెక్రెటరీ, గుంటూరు.

మీ రచనలను పంపాల్సిన మెయిల్ :
editpageps@ gmail.com

ఫెంగల్ బాధితులకు డిఎంకె ఎమ్మెల్యేల విరాళం

చెన్నై : ఫెంగల్ తుపాను సహాయక చర్యల కోసం తమిళనాడులోని డిఎంకె శాసనసభ్యులు తమ ఒక నెల వేతనం విరాళంగా ఇచ్చారు. ఈ విరాళం కింద ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్‌కు రూ.1.3 కోట్ల చెక్కును డిఎంకె ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మంత్రి దురైమురుగన్ శుక్రవారం అందజేశారు. కాగా, ముందుగా తుపాను సహాయక చర్యల కోసం స్టాలిన్ తన ఒక నెల వేతనంను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ మురుగానందంకు విరాళంగా అందచేశారు. అనంతరం డిఎంకె ఎమ్మెల్యేలు కూడా తమ వేతనాన్ని విరాళంగా అందజేశారు.

నిరాహార దీక్ష చేస్తున్న

రైతు ఉద్యమ నాయకులకి వైద్య సహాయం అందించండి

పంజాబ్, కేంద్ర ప్రభుత్వానికి సుప్రీం ఆదేశం

న్యూఢిల్లీ : దాదాపు 17 రోజుల నుంచి ఖనౌరి సరిహద్దుల్లో నిరాహార దీక్ష చేస్తున్న రైతు నాయకుల జగ్జీత్ సింగ్ దల్లేవాలకు అవసరమైన వైద్య సహాయం అందించాలని పంజాబ్ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను సుప్రీంకోర్టు శుక్రవారం ఆదేశించింది. అలాగే ఆయన ప్రాణాలకు ముప్పుగా మారిన దీక్షను విరమించే విధంగా ఒప్పించాలని సూచించింది. 'మీ ఇద్దరు ఈ సమస్యను వెంటనే పరిశీలించి, పరిష్కరించేలా చూడండి' అని పంజాబ్ అడ్వకేట్ జనరల్ గుర్మిందర్ సింగ్, కేంద్ర ప్రభుత్వ సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాలను ఉద్దేశించి సుప్రీంకోర్టు ధర్మాసనం తెలిపింది. అవసరమైతే ఆత్మహత్య చర్యల కోసం సమీపంలోని పంచకుల, పాటియాలా నగరాలకు తరలించవచ్చని తెలిపింది. కనీస మద్దతు ధరకు చట్టబద్దత హామీతో పాటు రైతుల ఇతర డిమాండ్లను కేంద్రం నెరవేర్చాలని కోరుతూ నవంబర్ 26 నుంచి దల్లేవాల నిరాహార దీక్ష చేస్తున్నారు. శంభు సరిహద్దుల్లో రోడ్లు ప్రారంభించడంపై దాఖలైన పిటీషన్‌ను జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం శుక్రవారం విచారించింది. తదుపరి విచారణను 17కు వాయిదా వేసింది.

'జమిలి'పై బహిరంగ చర్చ

● ఒమర్ అబ్దుల్లా డిమాండ్

శ్రీనగర్: జమిలి ఎన్నికలకు సంబంధించి 'ఒన్ నేషన్, వన్ ఎలక్షన్' బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమవుతున్నది. ఈ నేపథ్యంలో జమ్మూకశ్మీర్ సిఎం ఒమర్ అబ్దుల్లా దీనిపై స్పందించారు. తాజాగా ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. 'జమ్మూకశ్మీర్ స్వయం ప్రతిపత్తికి సంబంధించిన ఆర్టికల్ 370 రద్దు మాదిరిగా.. 'వన్ నేషన్, వన్ ఎలక్షన్' బిల్లు చర్చ జరగ కూడదు. ఇంకా ఈ బిల్లు పార్లమెంటు ముందుకు రాలేదు. సభలో ప్రవేశపెడితే.. ఈ బిల్లుపై బహిరంగంగా చర్చించాలి' అని అన్నారు. కాగా, తమ పార్టీ నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సి) ఎంపీలతో ఈ బిల్లు గురించి చర్చిస్తామని, పార్లమెంట్‌లో ఈ బిల్లుపై ఎలా ఓటు వేయాలో వారికి చెబుతామని ఒమర్ అన్నారు.

Bank of India Relationship beyond banking

బాపులపాడు బ్రాంచి
విజయవాడ జోన్, డి.నెం. 5-48/1, సుభకృష్ణ ఎన్‌క్లేవ్, విజయవాడ రోడ్డు, బాపులపాడు, ఫోన్: 08656-245255

అనుబంధము-IV (రూల్ 8(1) చూడండి) స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3 క్రింద సంక్రమించిన అధికారములు వినియోగించుకుంటూ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా ఉన్న దిగువ సంతకందారు సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోగా బకాయి మొత్తం **రూ. 19,08,303.20 (రూపాయలు పంతొమ్మిది లక్షల ఎనిమిది వేల మూడు వందల మూడు మరియు ఇరవై పైసలు మాత్రమే) + 30.12.2023** తేదీ నుండి వడ్డీ తిరిగి చెల్లించవలసిందిగా **ఋణగ్రహీత: మెస్సర్స్ హనుమాన్ ఎంటర్‌ప్రైజెస్ (ప్రొప్రైటర్ శ్రీ మద్దు శరత్ కుమార్) మరియు హామీదారు శ్రీ మద్దు సింహాచలం** వారిని కోరుతూ తే. **26.09.2024** తేదీ గల డిమాండ్ నోటీసు జారీ చేశారు.

బుణగ్రహీతలు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో పాటు చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు **10 డిసెంబర్, 2024**న స్వాధీనం చేసుకున్నట్లుగా బుణగ్రహీతలకు మరియు హామీదారులకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.

ప్రత్యేకించి ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకము ఆస్తితో ఎటువంటి వ్యవహారము జరుపరాదని, ఆస్తితో ఏవేని వ్యవహారము జరిపినట్లయితే **రూ. 19,08,303.20 (రూపాయలు పంతొమ్మిది లక్షల ఎనిమిది వేల మూడు వందల మూడు మరియు ఇరవై పైసలు మాత్రమే) + 30.12.2023** తేదీ నుండి వడ్డీ కోసం బ్యాంక్ ఆఫ్ ఇండియా, బాపులపాడు బ్రాంచి చార్జికి లోబడి ఉంటుందని హెచ్చరించడమైనది. సదరు చట్టం యొక్క సెక్షన్ 13 సబ్-సెక్షన్ (8) నిబంధనల ప్రకారం సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు తగిన సమయము అందుబాటులో ఉన్నదని ఋణగ్రహీత దృష్టికి తీసుకురావడమైనది.

స్థిరాస్తి యొక్క వివరములు

శ్రీ మద్దు సింహాచలం పేరున కలిగి ఉన్న ఈక్విటబుల్ మార్టగేజ్ డాక్యుమెంట్ **1033/2005 తేదీ: 27.04.2005** ప్రకారం కృష్ణా జిల్లా, సబ్ రిజిస్ట్రీ బాపులపాడు పరిధిలోని బాపులపాడు మండలం, కనుమోలు గ్రామం పంచాయితీ ఏరియా పరిధిలోని ఆర్.ఎస్. నెం. 70/3లో 0.07 సెంట్లలో 339 చ.గజాలు లేదా 335.16 చ.మీటర్లు ఖాళీ నివాస స్థలం. ఐపి బాపులపాడు బ్రాంచిలోని మెస్సర్స్ హనుమాన్ ఎంటర్‌ప్రైజెస్ (ప్రొప్రైటర్- శ్రీ మద్దు శరత్ కుమార్) ఖాతా నెం. 563930110000003 & 563965910000001లకు కూడా భద్రత చెందినది. **సరిహద్దులు: తూర్పు:** గరికపాటి వెంకటేశ్వర రావు యొక్క భూమి, **దక్షిణం:** కొల్లూరు లక్ష్మయ్య యొక్క స్థలం, **పడమర:** శ్రీ మద్దు సింహాచలం యొక్క స్థలం, **ఉత్తరం:** పుల్ల శేషు యొక్క స్థలం.

శ్రీ మద్దు సింహాచలం పేరిట రిజిస్టర్ చేయబడిన ఒరిజినల్ డాక్యుమెంట్ నెం. **1066/2006 తేదీ: 22.04.2006** ప్రకారం కృష్ణా జిల్లా, సబ్ రిజిస్ట్రీ బాపులపాడు పరిధిలోని బాపులపాడు మండలం, కనుమోలు గ్రామం పంచాయితీ ఏరియా పరిధిలోని ఆర్.ఎస్. నెం. 70/3లో 339 చ.గజాలు లేదా 284.76 చ.మీటర్ల విస్తీర్ణం కలిగిన ఖాళీ నివాస స్థలం యొక్క సమస్త భాగం. **సరిహద్దులు: తూర్పు:** శ్రీ మద్దు సింహాచలం యొక్క స్థలం, **దక్షిణం:** కొల్లూరు లక్ష్మయ్య యొక్క స్థలం, **పడమర:** పంచాయితీ బజార్, **ఉత్తరం:** బొర్ర అప్పారావు యొక్క స్థలం.

తేది: 10.12.2024 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం: బాపులపాడు — బ్యాంక్ ఆఫ్ ఇండియా

BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM
OA: 842 OF 2024

Between:
M/s Axis Bank Limited, Rep. by its Authorized Officer Mr. Chokkakula Varun Prajnavardha, Office at No - 43-9-141, 4th Floor, Sri Gayatri Towers, Srikanya Main Road, Dondaparthy, Vishakaptnam - 530016 ***APPLICANT BANK
And
1. M/s. Madinah Enterprises, Rep. by its Proprietor: Shaik Basheer, D.No. 70-1-50, Ground Floor, 6th Line, Near Puttaparthi Sai Baba Temple, Bhavaji Nagar, Guntur, Guntur District, Andhra Pradesh - 522003.
2. Mr. Shaik Basheer, S/o. Shaik Rehaman, D.No. 24-29-05, 18th Line, Nallacheruvu, Guntur, Guntur District, Andhra Pradesh - 522003. ***DEFENDANTS

SUBSTITUTED SERVICE OF SUMMONS TO THE DEFENDANTS NO. D.1 & D.2 BY WAY OF PAPER PUBLICATION.

D. 1. M/s. Madinah Enterprises, Rep. by its Proprietor: Shaik Basheer, D.No. 70-1-50, Ground Floor, 6th Line, Near Puttaparthi Sai Baba Temple, Bhavaji Nagar, Guntur, Guntur District, Andhra Pradesh - 522003.
D. 2. Mr. Shaik Basheer, S/o. Shaik Rehaman, D.No. 24-29-05, 18th Line, Nallacheruvu, Guntur, Guntur District, Andhra Pradesh - 522003.

1. WHEREAS the Applicant Bank has instituted an application U/S 19 of the Recovery of Debts Due to Banks and Financial Institutions Act 1993 against you for the recovery of sum mentioned therein together with current and future interest and other reliefs. You are hereby summoned to appear and file written statement before this Tribunal at 10.30 AM or at such time immediately thereafter according to the convenience of Tribunal on 30/12/2024, you are directed to collect the Copy or the application and annexure you for appearance before the Tribunal.
2. If you intend to file any documents, you may file the same with a list along with the written statement.
3. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader/Advocate duly instructed.
4. Take notice that, in default of your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.

Given under my hand and the seal of this Tribunal on this the 11th Day of Dec, 2024

Sd/- Signature of the Officer
Authorised to issue summons

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ

ఎనికేపాడు బ్రాంచి
1-81, జి.ఎన్.టి.రోడ్, వయా రామవరప్పాడు, ఎనికేపాడు, కృష్ణాజిల్లా-521108.

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)

Schedule 6 (Rule 8(1)) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ రెండవ చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం.54) ప్రకారము యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎనికేపాడు బ్రాంచి యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూల్ 9 ప్రకారము సంక్రమించిన అధికారములతో **బుణగ్రహీతలు:** శ్రీ మన్నెపల్లి సత్యనారాయణ మరియు శ్రీమతి మన్నెపల్లి విజయ లక్ష్మి గార్ల ఫ్లాట్ నెం. యస్.ఎఫ్-2, రెండవ అంతస్తులో 387.2 చ.గ.లలో 38 చ.గ.ల అవిభక్త వాటా, 950 చ.అ.ల ప్లింత్ ఏరియా, 115 చ.అ.ల కామన్ ఏరియా మరియు 80 చ.అ.ల పార్కింగ్ ఏరియాతో గల ఫ్లాట్ ప్రసాదంపాడు, విజయవాడ రూరల్, ఆంధ్రప్రదేశ్ వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.23,65,881.97 పై** (అక్షరాలా ఇరవై మూడు లక్షల అరవై ఐదు వేల ఎనిమిది వందల ఎనభై ఒక్క రూపాయల తొంభై ఏడు పైసలు మాత్రమే) + వడ్డీ, ఇతర ఖర్చులు, నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **తేది. 04-05-2023**న డిమాండ్ నోటీసు జారీ చేయబడింది.

ఋణగ్రహీతలు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూల్ 9 ప్రకారము **తేది. 08-12-2024**న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.23,65,881.97 పై** (అక్షరాలా ఇరవై మూడు లక్షల అరవై ఐదు వేల ఎనిమిది వందల ఎనభై ఒక్క రూపాయల తొంభై ఏడు పైసలు మాత్రమే) + వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జికి లోబడి వుండునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుబంధమైన సబ్ సెక్షన్(8) ప్రకారం కలిగియుందురనీ తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు

విజయవాడ రూరల్, ప్రసాదంపాడు, ఆర్.యస్.నెం.77/2, ద్వారకామాయి ఎన్‌క్లేవ్, 2వ అంతస్తులో 387.2 చ.గ.లలో 38 చ.గ.ల యు.డి.ఎస్, 950 చ.అ.ల ప్లింత్ ఏరియా, 115 చ.అ.ల కామన్ ఏరియా మరియు 80 చ.అ.ల పార్కింగ్ ఏరియాతో గల నివాస ఫ్లాట్ నెం. యస్.ఎఫ్-2 శ్రీ మన్నెపల్లి సత్యనారాయణ గారికి చెందినది ఈ దిగువ హద్దులలో ఆస్తి హద్దులు: సైట్ కోసం: **తూర్పు:** 33 అ.ల వెడల్పు రోడ్డు, మువ్వా శేషగిరిరావు గారి ఆస్తి, **దక్షిణం:** చీమకుర్తి విశాలక్ష్మి గారి ఆస్తి-66.6 చ.అ.లు, **పడమర:** గద్దం రామకృష్ణ గారి ఆస్తి-52.6 చ.అ.లు, **ఉత్తరం:** గురుజాపు వెంకట రమణరావు గారి ఆస్తి, 66.6 చ.అ.లు. ఫ్లాట్ కోసం: **తూర్పు:** కామన్ కారిడార్, మెట్లు మరియు లిఫ్ట్, **దక్షిణం:** ఫ్లాట్ నెం: యస్.ఎఫ్-1, శూన్యాకాశము, **పడమర:** శూన్యాకాశము, **ఉత్తరం:** శూన్యాకాశము.

తేది: 08-12-2024 — అధీకృత అధికారి
ప్రదేశము: ఎనికేపాడు, విజయవాడ — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యాక్సిస్ ఫైనాన్స్ లిమిటెడ్
గ్రౌండ్ మరియు 1వ అంతస్తు, ఆల్ఫా సెంటర్, 216, డబుల్ రోడ్డు, 2వ స్టేజ్, ఇందిరానగర్, బెంగళూరు-560002.

సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) క్రింద ప్రకటన

టు,
1) శ్రీ. కట్టా రవీంద్ర (రుణగ్రహీత మరియు తాకట్టుదారు), ఫ్లాట్ నెం.102, కృష్ణా బ్లాక్, అభినంద అపార్ట్‌మెంట్స్ వన్ సెంటర్, గొల్లపూడి కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ 521225, **మరియు ఇక్కడా కుడా:** డోర్ నెం.1-171, ఆర్ఎస్ నెం.132/1బి, అసిస్ట్ నెం.171, యద్దనపూడి కృష్ణ, ఆంధ్రప్రదేశ్-521136.
2) శ్రీమతి చంద్రకళ కట్టా (సహ-రుణగ్రహీత మరియు తనఖాదారు) డోర్ నెం.10/902, పగడాలపల్లి, కోడూరు, కడప జిల్లా, ఆంధ్రప్రదేశ్-516101.

REF: రుణ ఖాతా నెం: 0456MMA00007409

విషయం: స్థిరాస్తి అమ్మకం కొరకు సెక్యూరిటి ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నియమాలను అనుసరించి 30 రోజుల ప్రకటన

నేను, దిగువ సంతకందారు, యాక్సిస్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇకపై **"ది ఏఎఫ్ఎల్/సెక్యూర్డ్ క్రెడిటర్"** గా సూచిస్తారు), కంపెనీల చట్టం, 1956 యొక్క నిబంధన ప్రకారం ఏర్పాటు చేయబడిన కంపెనీ మరియు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ చట్టం, 1934 కింద రిజిస్టర్ చేయబడిన నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ దీని రిజిష్టర్డు ఆఫీసు: యాక్సిస్ హౌస్, యాక్సిస్ ఫైనాన్స్, గ్రౌండ్ ఫ్లోర్, సి-2, వాడియా ఇంటర్నేషనల్ సెంటర్, పాండురంగ్ బుధ్కర్ మార్గ్, వర్లీ, ముంబై 400025లో కలిగి ఉంది మరియు దీని ఆఫీసుల్లో ఒకటైన: యాక్సిస్ ఫైనాన్స్ లిమిటెడ్, గ్రౌండ్ ఫ్లోర్, ఆల్ఫా సెంటర్, నెం.216, డబుల్ రోడ్, 2వ స్టేజ్, ఇందిరానగర్, బెంగుళూరు 560002లో కలిగియుండి **సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002, (ఇకపై SARFAESI చట్టం గా పేర్కొనబడును)**లోని సెక్షన్ 13(2) క్రింద ఈ నోటీసు ఇవ్వబడుతున్నది.

1) యద్దనపూడి గ్రామం మరియు పంచాయతీ, మొవ్వ మండలం, మొవ్వ సబ్-రిజిస్ట్రీ, కృష్ణా జిల్లా, ఆంధ్ర ప్రదేశ్‌లోని ఆర్.ఎస్.నెం.132/1బి, అసిస్ట్ నెం.171, డోర్ నెం.1-171 కలిగిన ఫ్యాక్టరీతో 5300చ.అ.ల ఏ.సి.సి. షెడ్ యొక్క ప్లింత్ ఏరియాతోసహా సైట్ యొక్క 4791.6చ.గ.ల యొక్క దక్షిణం వైపునగల సైటుపై 1936చ.గ.లు (1618.74చ.మీ.ల) విస్తీర్ణం మొత్తం.
2) యద్దనపూడి గ్రామం మరియు పంచాయతీ, మొవ్వ మండలం, మొవ్వ సబ్-రిజిస్ట్రీ, కృష్ణా జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ లోని ఆర్.ఎస్.నెం.132/1బి, అసిస్ట్ నెం.171, డోర్ నెం.1-171 కలిగిన సైట్ యొక్క 4791.6చ.గ.ల యొక్క ఉత్తరం వైపునగల సైటుపై 2855.6 చ.గ.లు (2387.645చ.మీ.ల) విస్తీర్ణం మొత్తం.
(ఇకమీదట "స్థిరాస్తి/ సెక్యూర్డు అసెట్"గా పేర్కొనబడును)

సర్స్,

1) సెక్యూరిటి ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) మరియు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (సర్ఫేసి చట్టం, 2002)లోని సెక్షన్ 13(8) నియమాలను అనుసరించి పై పేరుగల చిరునామాలలోని నెం.1 నుండి 2 (ఇకమీదట సమ్మిడిగా 'మీరు'గా పేర్కొనబడును)లకు ఈ నోటీసు జారీచేయబడినది.

2) యాక్సిస్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఏఎఫ్ఎల్/సెక్యూర్డ్ క్రెడిటర్) నుండి పైన పేర్కొన్న లోన్‌ను పొందిన తర్వాత, మీరు లోన్ మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో డిఫాల్ట్ చేసారు మరియు ఆస్తి వర్గీకరణ కోసం సంబంధిత వర్తించే మార్గదర్శకాలు/సర్క్యులర్‌ల ప్రకారం నిర్దేశించిన కాల వ్యవధి కంటే ఎక్కువ డిఫాల్ట్‌గా ఉన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) జారీ చేసింది, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) జారీచేసిన సంబంధిత మార్గదర్శకాలకు అనుగుణంగా **04-03-2024**న రుణగ్రహీత యొక్క పైన పేర్కొన్న రుణ ఖాతా **నాన్-పెర్ఫార్మింగ్ అసెట్ (ఎన్‌పిఏ)**గా వర్గీకరించబడింది.

3) ఆ తర్వాత, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ సెక్యూరిటీ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (సర్ఫేసి చట్టం) లోని సెక్షన్ 13(2) క్రింద **తేది.27 మార్చ్, 2024నాటి డిమాండ్ నోటీసు** మీకు అందజేయబడింది కానీ మీరు చెల్లింపు చేయడంలో విఫలమయ్యారు. డిమాండ్ మొత్తంఅనగా **రూ.75,06,429/- (రూపాయలు డెబ్బైఐదు లక్షల ఆరువేల నాలుగు వందల ఇరవై తొమ్మిది మాత్రమే)** బాకీపడిన అసలు, బకాయిలు (వెచ్చించిన ఆలస్య ఛార్జీలతో సహా) మరియు **5 జూన్ 2024** వరకు వడ్డీ, పేర్కొన్న నోటీసు నుండి 60 రోజులలోపు చెల్లించమని కోరడమైనది మరియు సెక్యూర్డు క్రెడిటార్‌వారు సర్ఫేసి చట్టం, 2002 మరియు రూపొందించిన నియమాల నిబంధనలకు అనుగుణంగా సెక్యూర్డు అసెట్స్‌ను **19 జూలై 2024**న **లాంఛనప్రాయంగా స్వాధీనంలోకి తీసుకున్నారు.**

4) అంటే, సెక్యూర్డ్ క్రెడిటర్ దీని తేదీ నుండి 30 రోజుల గడువు ముగిసిన తర్వాత వార్తాపత్రికలో పబ్లిక్ నోటీసును జారీచేయడం ద్వారా రూల్ 8(5) ప్రకారం సెక్యూర్డు అసెట్‌ని విక్రయించవచ్చని నిర్ణయించారు.

5) ఈ **30 రోజుల** నోటీసు, ప్రీ-సేల్ దశలో, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కి అనుగుణంగా చిరునామాదారులకు అందించబడుతోంది మరియు వార్తాపత్రికలో పబ్లిక్ నోటీసు ప్రచురణ నుండి **30 స్పష్టమైన రోజుల** తర్వాత "ఎక్కడ ఉన్నదో", "ఉన్నట్లుగా" మరియు "ఏదైనా ఉంది"పై ఇ-వేలం విధానంలో బహిరంగ వేలం నిర్వహించడం ద్వారా, పైన పేర్కొన్న సెక్యూర్డు అసెట్ విక్రయించబడుతుందని మీకు ఇందుమూలంగా తెలియజేయడం మరియు తెలియజేయడం జరిగింది.

6) సెక్యూర్డు ఆస్తిని రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, సర్ఫేసి చట్టం, 2002లోని (సవరించిన 01.09.2016) సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలకు పైన పేరున్న చిరునామాదారులు మీ దృష్టిని ఆహ్వానించారు. ఒకవేళ మీరు సర్ఫేసి చట్టం, 2002లోని సెక్షన్ 13(8) ప్రకారం మీ హక్కులను వినియోగించుకోవాలని కోరుకుంటే, మీరు **రూ.79,90,014/- (రూపాయలు డెబ్బైలు తొమ్మిది లక్షల తొంభైవేల పద్నాలుగు మాత్రమే)** మరియు చట్టం ప్రకారం ఏదైనా ఒక విధానం ద్వారా సెక్యూర్డు ఆస్తిని బదిలీ చేయడానికి పబ్లిక్ నోటీసును ప్రచురించే తేదీకి ముందు అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులతో పాటు **5 డిసెంబర్ 2024** వరకు వడ్డీ చెల్లించవలసి ఉంటుంది. పబ్లిక్ నోటీసును ప్రచురించే తేదీ 30 రోజులు ఉంటుందని మీరు గమనించవచ్చు, ఆ తర్వాత పేర్కొన్న నిబంధనలలోని రూల్ 9(1) ప్రకారం విక్రయ నోటీసును ప్రచురించిన వెంటనే సెక్యూర్డ్ అసెట్ యొక్క మీ విమోచణ హక్కు రద్దు చేయబడుతుంది.

తేది: 05-12-2024 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం: క్రిష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్. — యాక్సిస్ ఫైనాన్స్ లిమిటెడ్

TATA

టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
సంప్రదించాల్సిన చిరునామా: 11వ అంతస్తు, టవర్ ఎ, పెనిన్‌సుల బిజినెస్ పార్కు, గణపత్రావ్ కదం మార్గ్, లోవర్ ప్యారెల్, ముంబయి 400013, సిఐఎన్ నం.: U67190MH2008PLC187552, సంప్రదించాల్సిన నెం.(022) 61827414, (002) 61827375.

స్వాధీనతా నోటీసు (స్థిరాస్తి కొరకు)
(సెక్యూరిటీ ఇంట్రెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 8(1) ప్రకారం)

ఏదైతే, దిగువసంతకందారు **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, క్రింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీచేసి, రుణగ్రహీతలను సదరు నోటీసు తేది నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడిన మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరడమైనది. రుణగ్రహీత, మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజలకు ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువసంతకందారు సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుతూ పేర్కొన్న చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకోవడమైనది.
ప్రత్యేకించి రుణగ్రహీత, మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది, **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారికి దిగువ పేర్కొన్న మొత్తాలను మరియు డిమాండ్ నోటీసు తేది నుండి దానిపై వడ్డీ మరియు ఫైనల్ వడ్డీ, చార్జీలు, ఖర్చులు మొ॥వాటిని చెల్లించుటకు లోబడి ఉంటుంది.
రుణగ్రహీత జాగ్రత్త వహించవల్సింది ఏమనగా సెక్యూర్డ్ అస్సెట్స్‌ను విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను అహ్వానించడమైనది.

లోన్ అకౌంట్ నం.	అబ్లిగర్స్/చట్టబద్ధ వారసులు/ చట్టబద్ధ ప్రతినిధుల పేరు	మొత్తం మరియు డిమాండ్ నోటీసు తేది	భౌతిక స్వాధీనతా తేది
TCHHF080 3000100 000448	శ్రీ.బడ్డేపుడి ఆంజనేయులు రుణగ్రహీత మరియు శ్రీమతి.బడ్డేపుడి హనువాయమ్మ (సహ-రుణగ్రహీత)	20.07.2023 నాటికి మొత్తం రూ॥1,33,73,183/- (ఒక కోటీ ముప్పై మూడు లక్షల డెబ్బై మూడు వేల ఒక వందా ఎనభై మూడు రూపాయలు మాత్రమే) డిమాండ్ నోటీసు తేది : 19.07.2023	11 డిసెంబరు, 2024

సెక్యూర్డ్ అసెట్స్/ స్థిరాస్తుల వివరణ : ఆంధ్రప్రదేశ్, గుంటూరు జిల్లా, చిలకలూరిపేట సబ్ రిజిస్ట్రీ, చిలకలూరిపేట మున్సిపాలిటీ ఏరియా, చిలకలూరిపేట (గతంలో పసుమర్రు గ్రామంలో ఉండేది ప్రస్తుతం చిలకలూరిపేట మున్సిపాలిటీలో) వద్ద శ్రీ.బడ్డేపుడి ఆంజనేయులు పేరు మీద ఉన్న సేల్ డీడ్ నం.2540/2019 బేరింగ్ డో.నం.35-471, బ్లాక్ నం.35, సబ్ డివిజన్ డో.నం.809/సి1 తదనంతరం డో.నం.809/సిలో స్థలం కొలత 573.22 చ.గ.లు. మరియు ఆర్‌సిసి భవనం మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ మరియు క్రింది విధమైన **హద్దులు : సరిహద్దులు : తూర్పు :** ఎన్‌హెచ్ 5 రోడ్డు మార్జిన్, **దక్షిణం :** కుంచల అన్నపూర్ణ ఆస్తి, **పడమర :** కొమ్మినేని రెసిడెన్సీ అపార్టుమెంట్, **ఉత్తరం :** కోటప్పకొండ రోడ్డు మార్జిన్.

ప్రదేశం : గుంటూరు జిల్లా — సం/- అధీకృత అధికారి
తేది:11.12.2024 — టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate

ఎఆర్ఎమ్ బ్రాంచ్ (13591)
మెలొడీ సినిమా థియేటర్ ఎదురుగా, సూర్యాభాగ్, విశాఖపట్నం. ఫోన్: 8332956773

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:
ఋణగ్రహీత: మెస్సర్స్ మారుతీ కాటన్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రాతినిధ్యం వహిస్తున్న డైరెక్టర్ శ్రీ పచ్చల శ్రీనివాసరావు, తండ్రి: పి. శివ శంకరరావు, ఎస్.నెం. 172/4, 172/5 & 172/6, గ్రాజుచీపురుపల్లి, రాజాం మండలం, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్-535128. **డైరెక్టర్/హామీదారు: 1. శ్రీ పచ్చల శ్రీనివాసరావు, తండ్రి: పి. శివ శంకరరావు,** డి.నెం. 5-72-75, పండరీపురం, 1వ లేన్ కట్ రోడ్డు, గుంటూరు సిటీ, ఆంధ్రప్రదేశ్-522002, **2. శ్రీమతి పచ్చల సునీత, భర్త: శ్రీ పచ్చల శ్రీనివాసరావు,** డి.నెం. 5-72-75, పండరీపురం, 1వ లేన్ కట్ రోడ్డు, గుంటూరు సిటీ, ఆంధ్రప్రదేశ్-522002.
డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ నోటీసు (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును).

కెనరా బ్యాంక్, ఎఆర్ఎమ్ బ్రాంచ్, విశాఖపట్నం యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సదరు సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13 (8) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత/సంస్థ మెస్సర్స్ మారుతీ కాటన్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్, తనఖాదారు మరియు హామీదారులు (పైన తెలిపిన పేర్లు) వారిని లోను అకౌంట్‌కు సంబంధించిన బకాయి **రూ.13,34,73,975.66/- (అక్షరాల పదమూడు కోట్ల ముప్పై నాలుగు లక్షల డబ్బై మూడు వేల తొమ్మిది వందల డబ్బై ఐదు రూపాయలు మరియు అరవై ఆరు పైసలు)** మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి **చట్టంలోని సెక్షన్ 13(2)** క్రింద **07.07.2023 తేదిన మీకు డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో ఋణగ్రహీత/సంస్థ తనఖాదారు మరియు హామీదారులు (పైన తెలిపిన పేర్లు) విఫలమైనందున **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి **తేది. 22.09.2023** న మీ సెక్యూర్డ్ ఆస్తులను సదరు చట్టం నందలి సెక్షన్ 13(4) క్రింద లాంఛనాత్మక **స్వాధీనం తీసుకున్నారు** మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును **సాక్షి & ది హిందూ** వార్తాపత్రికలలో తేది.23.09.2023 న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది. **12.12.2024** నాటికి చెల్లించవలసిన బకాయి **రూ.17,37,47,748.68/- (అక్షరాల పదిహేడు కోట్ల ముప్పై ఏడు లక్షల నలభై ఏడు వేల ఏడు వందల నలభై ఎనిమిది రూపాయలు మరియు అరవై ఎనిమిది పైసలు)** + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల గౌరవనీయ హైకోర్టు, హైదరాబాద్ న్యాయవ్యవస్థ నిర్దేశించిన రిట్ పిటీషన్ నెం. 8155/2018 ప్రతిపాదనకు అనుగుణంగా ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయ-ఎవారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటి. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తేది: 12-12-2024, ప్రదేశం: విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

Bank of India Relationship beyond banking

బాపులపాడు బ్రాంచి
విజయవాడ జోన్, డి.నెం. 5-48/1, సుభకృష్ణ ఎన్‌క్లేవ్, విజయవాడ రోడ్డు, బాపులపాడు, ఫోన్: 08656-245255

అనుబంధము-IV (రూల్ 8(1) చూడండి) స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3 క్రింద సంక్రమించిన అధికారములు వినియోగించుకుంటూ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా ఉన్న దిగువ సంతకందారు సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోగా బకాయి మొత్తం **రూ. 19,08,303.20 (రూపాయలు పంతొమ్మిది లక్షల ఎనిమిది వేల మూడు వందల మూడు మరియు ఇరవై పైసలు మాత్రమే) + 30.12.2023** తేదీ నుండి వడ్డీ తిరిగి చెల్లించవలసిందిగా **ఋణగ్రహీత: మెస్సర్స్ హనుమాన్ ఎంటర్‌ప్రైజెస్ (ప్రొప్రైటర్ శ్రీ మద్దు శరత్ కుమార్) మరియు హామీదారు శ్రీ మద్దు సింహాచలం** వారిని కోరుతూ తే. **26.09.2024** తేదీ గల డిమాండ్ నోటీసు జారీ చేశారు.

బుణగ్రహీతలు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో పాటు చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు **10 డిసెంబర్, 2024**న స్వాధీనం చేసుకున్నట్లుగా బుణగ్రహీతలకు మరియు హామీదారులకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.

ప్రత్యేకించి ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకము ఆస్తితో ఎటువంటి వ్యవహారము జరుపరాదని, ఆస్తితో ఏవేని వ్యవహారము జరిపినట్లయితే **రూ. 19,08,303.20 (రూపాయలు పంతొమ్మిది లక్షల ఎనిమిది వేల మూడు వందల మూడు మరియు ఇరవై పైసలు మాత్రమే) + 30.12.2023** తేదీ నుండి వడ్డీ కోసం బ్యాంక్ ఆఫ్ ఇండియా, బాపులపాడు బ్రాంచి చార్జికి లోబడి ఉంటుందని హెచ్చరించడమైనది. సదరు చట్టం యొక్క సెక్షన్ 13 సబ్-సెక్షన్ (8) నిబంధనల ప్రకారం సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు తగిన సమయము అందుబాటులో ఉన్నదని ఋణగ్రహీత దృష్టికి తీసుకురావడమైనది.

స్థిరాస్తి యొక్క వివరములు

శ్రీ మద్దు సింహాచలం పేరున కలిగి ఉన్న ఈక్విటబుల్ మార్టగేజ్ డాక్యుమెంట్ **1033/2005 తేదీ: 27.04.2005** ప్రకారం కృష్ణా జిల్లా, సబ్ రిజిస్ట్రీ బాపులపాడు పరిధిలోని బాపులపాడు మండలం, కనుమోలు గ్రామం పంచాయితీ ఏరియా పరిధిలోని ఆర్.ఎస్. నెం. 70/3లో 0.07 సెంట్లలో 339 చ.గజాలు లేదా 335.16 చ.మీటర్లు ఖాళీ నివాస స్థలం. ఐపి బాపులపాడు బ్రాంచిలోని మెస్సర్స్ హనుమాన్ ఎంటర్‌ప్రైజెస్ (ప్రొప్రైటర్- శ్రీ మద్దు శరత్ కుమార్) ఖాతా నెం. 563930110000003 & 563965910000001లకు కూడా భద్రత చెందినది. **సరిహద్దులు: తూర్పు:** గరికపాటి వెంకటేశ్వర రావు యొక్క భూమి, **దక్షిణం:** కొల్లూరు లక్ష్మయ్య యొక్క స్థలం, **పడమర:** శ్రీ మద్దు సింహాచలం యొక్క స్థలం, **ఉత్తరం:** పుల్ల శేషు యొక్క స్థలం.

శ్రీ మద్దు సింహాచలం పేరిట రిజిస్టర్ చేయబడిన ఒరిజినల్ డాక్యుమెంట్ నెం. **1066/2006 తేదీ: 22.04.2006** ప్రకారం కృష్ణా జిల్లా, సబ్ రిజిస్ట్రీ బాపులపాడు పరిధిలోని బాపులపాడు మండలం, కనుమోలు గ్రామం పంచాయితీ ఏరియా పరిధిలోని ఆర్.ఎస్. నెం. 70/3లో 339 చ.గజాలు లేదా 284.76 చ.మీటర్ల విస్తీర్ణం కలిగిన ఖాళీ నివాస స్థలం యొక్క సమస్త భాగం. **సరిహద్దులు: తూర్పు:** శ్రీ మద్దు సింహాచలం యొక్క స్థలం, **దక్షిణం:** కొల్లూరు లక్ష్మయ్య యొక్క స్థలం, **పడమర:** పంచాయితీ బజార్, **ఉత్తరం:** బొర్ర అప్పారావు యొక్క స్థలం.

తేది: 10.12.2024 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం: బాపులపాడు — బ్యాంక్ ఆఫ్ ఇండియా

TATA

టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిష్టర్డు చిరునామా : 11వ అంతస్తు, టవర్ ఏ, పెనిన్‌సులా బిజినెస్ పార్క్, గణ్‌పత్‌రావు కదం మార్గ్, లోయర్ ప్యారెల్, ముంబయి-400013.
బ్రాంచ్ చిరునామా : టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం.54-15/4సి/1, 5వ అంతస్తు, అర్‌కె గల్లెరియా, శ్రీనివాస్ బ్యాంక్ కాలనీ, సర్వీస్ రోడ్, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ బిల్డింగ్, విజయవాడ-520008.

స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన
3	లోన్ నం.: HL0053H16100063 పఠాన్ రఫీ ఖాన్ (రుణగ్రహీత), పఠాన్ గౌసియ (సహ రుణగ్రహీత)	నోటీసు తేది : 07.10.2023 మొత్తం బకాయి : రూ.17,21,528.21/- (పదిహేడు లక్షల ఇరవై ఒక్క వేల ఐదు వందల ఇరవై ఎనిమిది రూపాయల ఇరవై ఒక్క పైసలు మాత్రమే) 07/05/2022 నాటికి చెల్లింపుతో పాటు రియలైజేషన్ వరకు @ 14.80 శాతం వడ్డీ.	భౌతికం	శ్రీ వెంకటరమణ నిలయం, రెండవ అంతస్తు, ఫ్లాట్ నం.ఎస్ఎఫ్-3 మొత్తం ఆ ముక్క మరియు పార్సిల్ కొలత 750 చ.అ.లు. ఎస్వై.నం.178, పెద్దపులిపాక పంచాయతీ, పెనమలూరు మండలం, విజయచాముండేశ్వరి గుడి వద్ద, విజయవాడ, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్- 521137 తూర్పు : ఓపెన్ టు స్కై, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై, దక్షిణం: ఫ్లాట్ నం.ఎస్ఎఫ్-2 ఉమ్మడి గోడ మరియు కామన్ కారిడార్.	రూ.14,76,563/- (పద్నాలుగు లక్షల డెభై ఆరు వేల ఐదు వందల అరవై మూడు రూపాయలు మాత్రమే)	రూ.1,47,656.3/- (ఒక లక్షా నలభై ఏడు వేల ఆరు వందల యాభై ఆరు రూపాయల మూడు పైసలు మాత్రమే)	30/12/ 2024, సా.5 గం.కు ముందు	10,000/-	24/12/2024 (11AM – 4PM)	31/12/2024 (11 AM- 2PM)	లేదు

ఉద్దేశించిన బిడ్డర్లు/కొనుగోలుదారులు సెక్యూర్డ్ క్రెడిటర్ శాఖ మరియు వేలం ప్రాపర్టీలను సందర్శించి, తన స్వంత విచారణ చేసి, అదనపు ఛార్జీలు, భారాలు మరియు ఏవైనా థర్డ్ పార్టీ ఆసక్తులను నిర్ధారించుకోవాలని మరియు బిడ్‌లను సమర్పించే ముందు అన్ని అంశాలలో తనను తాను/ ఆమెను/తానే సంతృప్తి చెందాలని సూచించారు. ఆస్తి పన్నులు, విద్యుత్/నీటి బకాయిలు మరియు ఏవైనా ఇతర బకాయిలు వంటి అన్ని చట్టబద్ధమైన బకాయిలు, ఏదైనా ఉంటే విజయవంతమైన బిడ్డర్ నిర్ధారించి చెల్లించాల్సిన ఆస్తికి జతచేయబడుతుంది.
ఆసక్తిగల బిడ్డర్లు తమను తాము పోర్టల్‌తో నమోదు చేసుకోవాలి మరియు లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ముందుగానే పొందవలసి ఉంటుంది, ఇది వేలం సేవా ప్రదాత సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ చిరునామా : ప్లాట్ నం.68, 3వ అంతస్తు, గోర్గావ్, హర్యాణ-122003 నుండి ఇ-బిడ్డింగ్‌కు తప్పనిసరి. హెల్ప్ లైన్ నం.:7291981124,25,26 సపోర్ట్ ఇ మెయిల్ ఐడి : Support@bankeauctions.com సంప్రదించాల్సిన వ్యక్తి : ధర్ని పి., ఇ మెయిల్ ఐడి : dharani.p@c1india.com సంప్రదించాల్సిన నం.: 9948182222 కాబోయే బిడ్డర్లు వారి నుండి మాత్రమే ఇ-వేలంపై ఆన్‌లైన్ శిక్షణను పొందవచ్చని దయచేసి గమనించండి. ఉద్దేశించిన కొనుగోలుదారు/బిడ్‌దారు "పూనావల్ల హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్", బ్యాంక్-ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ ఖాతాలో ఎన్ఇఎఫ్‌టి/ఆర్‌టిజిఎస్ ద్వారా బయానా (ఇఎమ్‌డి) మొత్తాన్ని సమర్పించాలి. ఖాతా సంఖ్య-000651000460 మరియు ఐఎఫ్ఎస్‌సి కోడ్- ICIC0000006, 20, ఆర్.ఎన్. ముఖర్జీ రోడ్- కోల్‌కతా-700001 ఏదైనా జాతీయం చేయబడిన లేదా షెడ్యూల్ చేయబడిన బ్యాంకులో 30/12/2024న లేదా అంతకు ముందు డ్రా చేయబడింది మరియు https://www.bankeauctions.com వద్ద తమ పేరు నమోదు చేయించుకోవాలి మరియు యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ఉచితంగా పొందండి మరియు సర్వీస్ సర్వీస్ ప్రొవైడర్ నుండి ఇ వేలం శిక్షణ పొందండి. వెబ్‌సైట్‌లో నమోదు చేసుకున్న తర్వాత, కొనుగోలుదారు/బిడ్‌దారు కింది పత్రాల కాపీలను అప్‌లోడ్ చేసి, ఇ మెయిల్ పంపి స్వీయ-ధృవీకరించిన హార్డ్ కాపీని పొందవలసి ఉంటుంది చిరునామా- 2వ అంతస్తు, ఫ్లాట్ నెం.16, డో.నం.40-6 /2-16 ఎదురు, సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ మొగల్రాజపురం, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520010 మొబైల్ నెం. +91 9567626050 ఇ-మెయిల్ rahul.r1 @grihumhousing.com. తదుపరి వివరాలు షరతులు మరియు నిబంధనల కొరకు దయచేసి https://www.bankeauctions.com & www.grihumhousing.com ఇ వేలంలో భాగం అయ్యేందుకు సందర్శించండి సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)
రూల్ 2002 యొక్క రూల్ 8(6) క్రింద రుణగ్రహీత/సహ రుణగ్రహీత/తనఖాదారు(లు)/హామీదారు(లు)కు 15 రోజుల నోటీసుగా కూడా పరిగణించాలి.

తేది : 14.12.2024, ప్రదేశం : విజయవాడ — సం/- అధీకృత అధికారి, గృహం హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో పూనావాలా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పేర్కొనబడింది)

జిఓ 117 రద్దు చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

భారం తగ్గిస్తామన్నారు. మౌలిక సదుపాయాలు హార్డ్‌వేర్ అయితే టీచర్లు సాఫ్ట్‌వేర్ వంటి వారని అన్నారు. రాబోయే ఐదేళ్లలో ఆంధ్ర మోడల్ ఎడ్యుకేషన్ తమ లక్ష్యమని, ఉపాధ్యాయుల సహకారంతోనే ఇది సాధ్యమని చెప్పారు.పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ మాట్లాడుతూ.. ఫలితాల సాధన, హాజరుశాతం పెంపుదలకు కృషి చేయాలని సూచించారు. ఒక్క ప్రభుత్వ పాఠశాల కూడా మూతపడదని, టీచర్ కూడా తగ్గకూడదని మంత్రి తమకు ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. బదిలీలు, పదోన్నతులు ఎలా ఉండాలనే అంశంపై సంఘాల అభిప్రాయం తీసుకున్నామని చెప్పారు. వారి సూచనల మేరకు ప్రత్యేక యాప్ రూపొందించామని, ఏప్రిల్, మే నెలల్లో పూర్తి పారదర్శకంగా బదిలీలు నిర్వహిస్తామని వెల్లడించారు. ప్రతి తరగతి గదికి ఒక టీచర్ ఉండేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. నాలుగైదు గ్రామాలకు కలిపి మోడల్ స్కూల్ ఏర్పాటు చేసేలా కసరత్తు చేస్తున్నామని వెల్లడించారు. స్కావెంజర్స్ జీతాల విషయంలో ఉపాధ్యాయ సంఘాల సూచనను పరిశీలిస్తామని సర్వశిక్షా అభియాన్ ప్రాజెక్టు డైరెక్టర్ బి శ్రీనివాసరావు అన్నారు. కొత్తగా ఏర్పాటు చేసే మోడల్ స్కూళ్లకు రవాణా సౌకర్యం కల్పించాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు కోరారు. ప్రాథమిక పాఠశాల స్థాయిలో తెలుగు మీడియం అమలు చేయాలని, ఆటలను ప్రోత్సహించేందుకు రూరల్ పాఠశాలల్లో పిఇటిలను నియమించాలని కోరారు. ఈ సమావేశంలో పాఠశాల విద్య కమిషనర్ విజయరామరాజు, ఎమ్మెల్సీలు కంచర్ల శ్రీకాంత్, పి అశోక్ బాబు, వేపాడ చిరంజీవిరావు, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, యుటిఎఫ్, ఎస్‌టియు, ఎపిటిఎఫ్-1938, ఆప్టా, పిఆర్‌టియు, ఎపిటిఎఫ్, ఎపియుఎస్, వైఎస్‌ఆర్‌టిఎఫ్ నాయకులు ఎన్ వెంకటేశ్వర్లు, కెఎస్ఎస్ ప్రసాద్, ఎల్ సాయిశ్రీనివాస్, ఎం రఘునాథరెడ్డి, జి హృదయరాజు, ఎస్ చిరంజీవి, ఎజిఎస్ గణపతిరావు, ఎ ప్రకాశరావు, ఎం కృష్ణయ్య, ఎఎం గిరిప్రసాద్, సిహెచ్ మంజుల, కె భానుమూర్తి, ఎస్ బాలాజీ, జివి సత్యనారాయణ, పి అశోక్ కుమార్, జి సుధీర్ పాల్గొన్నారు.

అల్లు అర్జున్ అరెస్టు

(మొదటి పేజీ తరువాయి)

పోలీస్ స్టేషన్‌కు తరలించి ఆయన స్టేట్‌మెంట్ నమోదు చేసుకొన్నారు. ఆ తర్వాత గాంధీ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించి నాంపల్లి కోర్టులో మెజిస్ట్రేట్ ముందు హాజరుపర్చారు. న్యాయమూర్తి 14 రోజులు రిమాండ్ విధించారు. అయితే, అప్పటికే ముందస్తు బెయిల్ కోసం అల్లు అర్జున్ హైకోర్టులో దాఖలు చేసిన లంచ్‌మోషన్ పిటిషన్‌పై వాదనలు జరుగుతుండడంతో కాసేపు కోర్టు హాలులోనే ఉన్న పోలీసులు సాయంత్రం ఐదు గంటలకు అల్లు అర్జున్‌ను చంచల్‌గూడ జైలుకు తరలించారు. జైలు ఫార్మాలిటీ ముగించుకుని లోపలికి వెళ్లిన కాసేపటికే హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. దీంతో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. జైలు వద్దకు పెద్ద సంఖ్యలో చేరుకున్న అల్లు అరవింద్ కుటుంబ సభ్యులు, అభిమానులు, పలువురు సినీ ప్రముఖులు బెయిల్ ఉత్తర్వుల కోసం ఎదురుచూశారు. 'తక్షణమే విడుదల చేయాలి' అని న్యాయమూర్తి ఆదేశించడంతో బెయిల్ ఉత్తర్వులు అందగానే అల్లు అర్జున్ విడుదల ఖాయమని భావించారు. దీనికి తగ్గటుగానే జైలు అధికారులు ఏర్పాట్లు కూడా చేశారు. అయితే, బెయిల్ ఉత్తర్వులు అందడంలో జాప్యం చోటుచేసుకుంది. వెబ్‌సైట్‌లోకూడా అప్‌లోడ్ కాలేదు. దీంతో అసహనానికి గురైన అల్లు అర్జున్ తండ్రి అరవింద్ జైలు వద్ద నుండి వెళ్లిపోయారు. రాత్రి పదకొండు గంటల వరకు బెయిల్ ఉత్తర్వులు అందకపోవడంతో శుక్రవారం రాత్రికి జైలులోనే అల్లు అర్జున్‌ను ఉంచాలని అధికారులు నిర్ణయించారు. ఆ మేరకు ప్రకటన కూడా చేశారు. అయితే, అధికారులు ఈ ప్రకటన చేసిన కాసేపటికే బెయిల్ ఉత్తర్వులు అందాయి. అయితే, ఆయన్ను విడుదల చేయడానికి అధికారులు నిరాకరించారు. ఈ కేసులో ఇప్పటికే సంధ్య థియేటర్ యాజమాన్యంతోపాటు ఇద్దరు మేనేజర్లను అరెస్టు చేసిన పోలీసులు రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో ఇప్పుడు అల్లు అర్జున్‌ను చిక్కడపల్లి పోలీసులు అరెస్టు చేశారు. పోలీస్ స్టేషన్ వద్దకు అభిమానులు, ప్రముఖ నిర్మాత దిల్ రాజు, అల్లు అర్జున్ మామ చంద్రశేఖర్ రెడ్డి, అల్లు అరవింద్, పలువురు దర్శకులు వచ్చారు.

అల్లు అర్జున్ ఇంటికి చిరంజీవి

అరెస్టు విషయం తెలుసుకున్న కేంద్ర మాజీ మంత్రి చిరంజీవి, ఆయన భార్య హుటాహుటిన అల్లు అర్జున్ ఇంటికి చేరుకొని, ఆయన భార్యను ఓదార్చారు. అక్కడే ఉండి అడ్వకేట్లతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ అల్లు అర్జున్‌కు బెయిల్ వచ్చేవరకూ అక్కడే ఉన్నారు.

చట్టం తన పని తాను చేసుకుపోతుంది : తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి

ఢిల్లీ టూరులో ఉన్న తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి... అల్లు అర్జున్ అరెస్టుపై స్పందించారు. గతంలో అగ్రనటులు సంజయ్‌దత్, సల్మాన్ ఖాన్ అరెస్ట్ కాలేదా? అని ప్రశ్నించారు. 'బెనిఫిట్ షోకు అల్లు అర్జున్ వచ్చి కారెక్కి ర్యాలీ చేయడం వల్ల తొక్కిసలాటలో మహిళ చనిపోయింది. బాలుడు చావుబతుకుల్లో ఉన్నాడు. ఇంత జరిగినా కేసు పెట్టకుండా ఉండాలా? చట్టం తన పని తాను చేసుకుపోతుంది. సినిమా స్టార్లకు, పొలిటికల్ స్టార్లకు ప్రత్యేక చట్టాలు ఏమీ ఉండవు. చట్టం అందరకూ సమానమే' అని పేర్కొన్నారు.

అరెస్టు సమ్మతం కాదు : వైఎస్ జగన్

క్రిమినల్ కేసులు నమోదు చేసి అల్లు అర్జున్‌ను అరెస్టు చేయడం సమ్మతం కాదని వైసిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆయన అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఎక్స్ వేదికగా శుక్రవారం పోస్టు చేశారు. ఈ ఘటనకు నేరుగా అల్లు అర్జున్‌ను బాధ్యుడిని చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.

అశ్వనీ వైష్ణవ్ ఖండన

అల్లు అర్జున్ అరెస్టును కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఖండించారు ఎక్స్ వేదికగా స్పందించారు. 'క్రియేటివ్ ఇండస్ట్రీపై కాంగ్రెస్‌కు గౌరవం లేదనే విషయం అల్లు అర్జున్ అరెస్టుతో మరోసారి రుజువైందని పేర్కొన్నారు.

భారత్ సంస్కరణలను వేగవంతం చేయాలి

ప్రపంచ బ్యాంకు ప్రధాన ఆర్థికవేత్త ఇండెర్మిట్ గిల్

ప్రపంచ బ్యాంకు ప్రధాన ఆర్థికవేత్త ఇండెర్మిట్ గిల్

జెనివా : భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రధాని మోడీ తరచూ చెబుతుంటారు. ఇందులో భాగంగానే ఆయన వికసిత్ భారత్ అనే నినాదాన్ని ఎత్తుకున్నారు. భారత్ అధిక ఆదాయ దేశంగా మారడానికి నిర్మాణాత్మక సంస్కరణలను వేగవంతం చేయాలని భారతదేశ విధాన రూపకర్తలను ప్రపంచ బ్యాంకు ప్రధాన ఆర్థికవేత్త ఇండెర్మిట్ గిల్ కోరారు. ఈ నేపథ్యంలోనే కేంద్రం, అనేక రాష్ట్ర ప్రభుత్వాలు నయా ఉదారవాద ఆర్థిక విధానాల్ని వేగవంతం చేస్తున్నాయి. ప్రపంచంలోనే భారత్ అధిక ఆదాయ దేశంగా మారాలంటే.. కొన్నింటికి ప్రాధాన్యతనివ్వాలని, వాటిల్లో ప్రధానంగా నూతన సాంకేతికత, ఆవిష్కరణల ద్వారా ఉత్పాదకతను మెరుగుపరచడం వంటివి చేయాలని గిల్ సూచించారు. ముఖ్యంగా పెద్ద సంస్థల వృద్ధిని ప్రోత్సహించాలి. ఎందుకంటే అవి కొత్త కొత్త ఆవిష్కరణలకు ఇంజన్‌లుగా ఉంటాయని ఆయన సలహానిచ్చారు. భారత్ వేగంగా అభివృద్ధి చెందాలంటే.. నిర్మాణాత్మక సంస్కరణలను ప్రవేశపెట్టడానికి ఆర్థిక సంక్షోభ కాలాలను అవకాశాలుగా ఉపయోగించుకోవాలని ఆయన నొక్కి చెప్పారు. తాజాగా సిఐఐ (కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ) యొక్క గ్లోబల్ ఎకనామిక్ పాలసీ ఫోరమ్ 2024లో గిల్ మాట్లాడుతూ.. భారతదేశ ఆర్థిక వ్యవస్థలో మూడు ప్రధాన నిర్మాణ అసమర్థతలను ఆయన ఎత్తిచూపారు.

మొదటిది : మూలధనాన్ని తక్కువగా ఉపయోగించడం, ఉత్పాదకత లేని సంస్థల కార్యకలాపాల్ని కొనసాగించడం, సమర్థవంతమైన సంస్థలకు వనరుల పున:కేటాయింపు పరిమితం చేయడం.

రెండవది : ప్రత్యేకించి మహిళల టాలెంట్‌ను తక్కువగా ఉపయోగించడం.

మూడవది : భారత్‌లో శక్తిసామర్థ్య నిష్పత్తులు ఎక్కువగా ఉన్నాయని, అందుకే ప్రపంచవ్యాప్తంగా శక్తిసామర్థ్యాలున్న దేశాల్లో భారత్ కూడా ఒకటిగా నిలిచింది, వాటిని సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని ఆయన తెలిపారు. అయితే ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక వృద్ధి క్షీణిస్తోందని, గత రెండు దశాబ్దాలుగా అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థల్లోనూ వృద్ధిరేటు కూడా సగానికి తగ్గిందని గిల్ అన్నారు.

మరోవైపు ప్రపంచ బ్యాంకు విధానాలకనుగుణంగానే భారత్ వృద్ధిలో ప్రైవేటు భాగస్వామ్యం మరింత పెంచాలని పలు నివేదికలు తెలియజేస్తున్నాయి. భారత్ 2030 నాటికి 7 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారడానికి మౌలిక సదుపాయాల అభివృద్ధికి 2.2 ట్రిలియన్ డాలర్ల పెట్టుబడి అవసరం అని రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ నైట్ ఫ్రాంక్ ఇండియా (ప్రపంచంలోనే అతిపెద్ద ప్రైవేట్ యాజమాన్యంలోని ప్రాపర్టీ కన్సల్టెన్సీ)' గురువారం విడుదదల చేసిన తాజా నివేదిక తెలిపింది. 'భారత్ 2030 నాటికి భారత్ 7 ట్రిలియన్ డాలర్ల ఆర్థికవ్యవస్థగా వృద్ధి చెందాలంటే.. మౌలిక సదుపాయాల వృద్ధికి 2.2 ట్రిలియన్ డాలర్ల పెట్టుబడి అత్యవసరమని ఈ నివేదిక పేర్కొంది. ఇంత పెట్టుబడి పెడితే.. 2024-2030 నాటికి సిఎజిఆర్ (కాంపౌండ్ యాన్యువల్ గ్రోత్ రేట్): సమ్మిళిత వృద్ధి 10.1 శాతం వృద్ధి చెందుతుందని ఈ నివేదిక స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో నైట్ ఫ్రాంక్ ఇండియా సిఎండి శిశిర్ బైజల్ మాట్లాడుతూ.. 'మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం బడ్జెట్‌లో కేటాయింపులను పెంచింది. దీంతో లాజిస్టిక్స్ పెర్ఫార్మెన్స్ ఇండెక్స్ (ఎల్‌పిఐ)లో భారత్ ర్యాంకింగ్ కూడా పెరిగింది. 2014లో 54 నుండి 2023లో 38వ ర్యాంకింగ్‌కి మెరుగుపడింది. దీనికి ప్రధాన కారణం గత కొన్ని సంవత్సరాలుగా భారతదేశ మౌలిక సదుపాయాలను గణనీయంగా విస్తరించేందుకు విధాన నిర్ణేతలు దూకుడుగా ముందుకు సాగడమే' అని ఆయన అన్నారు. అలాగే భారత ఆర్థిక వృద్ధి, మౌలిక సదుపాయాల వృద్ధిలో ప్రైవేటు భాగస్వాముల పాత్ర కీలకంగా ఉందని బైజల్ చెప్పారు.

మౌలిక సదుపాయల పెట్టుబడులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎక్కువగా ఆధారపడితే ద్రవ్యలోటు లక్ష్యాలను దెబ్బతీయవచ్చునని నైట్ ఫ్రాంక్ నివేదిక పేర్కొంది. ప్రైవేటు భాగస్వామ్యాన్ని పెంచడానికే 2025 నాటికి స్థూల ఆర్థిక లోటును 4.5 శాతానికి తగ్గించాలని కేంద్ర ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుందని ఈ నివేదిక పేర్కొంది.

తమిళనాడులో ఓ ఆసుపత్రిలో భారీ అగ్నిప్రమాదం : ఏడుగురు మృతి

చెన్నై : తమిళనాడులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో ఏడుగురు మృతి చెందారు. 20 మందికిపైగా గాయాలపాలయ్యారు. ఈ ఘటన గురువారం అర్ధరాత్రి సమయంలో జరిగిందని పోలీసులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి దిండిగల్ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్ పూంగోడి తెలిపిన వివరాల ప్రకారం.. తమిళనాడులోని దిండిగల్ జిల్లా గాంధీనగర్ ప్రాంతంలో ఉన్న ఓ ప్రైవేటు ఆసుపత్రిలో ఈ ప్రమాదం జరిగింది. సమాచారం అందిన వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటల్ని ఆర్పివేశారు. ఆసుపత్రిలో చిక్కుకుపోయిన రోగులను రక్షించి ఇతర ఆసుపత్రులకు తరలించామని కలెక్టర్ పూంగోడి తెలిపారు. పొగ కారణంగా స్పృహ కోల్పోయిన కొందరు సిబ్బందిని సైతం రక్షించి చికిత్స నిమిత్తం వేరే ఆసుపత్రికి తరలించామని ఆయన పేర్కొన్నారు. మృతుల్లో ఓ బాలుడు కూడా ఉన్నట్లు తెలిసింది. ఆసుపత్రి భవనంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా ఈ ప్రమాదం సంభవించినట్లు పోలీసులు భావిస్తున్నారు. ఈ మేరకు ఘటనపై కేసు నమోదు చేసి వారు దర్యాప్తు చేపట్టారు.

ఫారం జి
30/667/ఎ, ప్లాట్ నం.54 ఎఫ్4 ఎఫ్5, ఇండస్ట్రియల్ ఎస్టేట్, నంద్యాల మందిర్ ఉడుములపురం, నంద్యాల-518502, ఆం.ప్ర., ఇండియా వద్ద ట్రేడింగ్ & ప్రాసెసింగ్/ డ్రిప్ ఇరిగేషన్ తయారి (పివిసి) పైపుల తయారీ యూనిట్ కలిగియుండి మెసర్స్ నంది ఇరిగేషన్ సిస్టమ్స్ లిమిటెడ్ నియోగం కొరకు రీసొల్యూషన్ ప్లాన్ దాఖలుచేయుట కొరకు ఆసక్తి వ్యక్తపరుచు ఆహ్వానం.
(ఇన్‌సాల్వెన్సీ & బ్యాంక్రప్టసీ (ఇన్‌సాల్వెన్సీ రీసొల్యూషన్ ప్రాసెస్ ఫర్ కార్పొరేట్ పర్సన్స్) రెగ్యులేషన్స్, 2016 యొక్క రెగ్యులేషన్ 36ఎ(1) క్రింద)

సంబంధిత వివరాలు		
1.	పాన్/సిఐఎన్/ఎల్ఎల్‌పి నం.తోపాటు కార్పొరేటర్ డెటర్ పేరు	నంది ఇరిగేషన్స్ సిస్టమ్స్ లిమిటెడ్, CIN: U74999TG2007PLC054905 PAN: AACCN5790R
2.	రిజిస్టర్డు ఆఫీసు చిరునామా	డోర్ నం.8-3-833/188, ప్లాట్ నం.188, 1వ అంతస్తు, ఫేజ్-2, కమలాపురి కాలనీ, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా-500073.
3.	వెబ్‌సైట్ యొక్క యుఆర్ఎల్	సిడి యొక్క వెబ్‌సైట్ ఆపరేట్‌చేయడం లేదు
4.	మెజారిటీ ఫిక్స్‌డ్ అసెట్స్ ఉన్న ప్రదేశ వివరాలు	30/667/ఎ, ప్లాట్ నం.54 ఎఫ్4 ఎఫ్5, ఇండస్ట్రియల్ ఎస్టేట్, నంద్యాల్ మందిర్ ఉడుములపురం, నంద్యాల-518502.
5.	ప్రధాన ఉత్పత్తులు/సేవల ఇన్‌స్టాల్డ్ సామర్థ్యం	వినియోగదారులకు పివిసి రిసైన్స్ రా మెటీరియల్స్ కొనుగోలులో నియోగించు & ఇతర ఏజెన్సీల ద్వారా జాబ్ వర్క్ చేయ పొందుటకు & పివిసి పైపులు సరఫరాచేసేదిగా ఉండేది.
6.	గత ఆర్థిక సం॥లో విక్రయించిన ప్రధాన ఉత్పత్తులు/సేవల నాణ్యత& విలువ	ఆర్థిక సం॥ 2023-24 రూ. 136 కోట్లు. ఆర్థిక సం॥ 2024-25 (సిఐఆర్‌పి తేదీ వరకు): సుమారు రూ.60 కోట్లు.
7.	ఉద్యోగుల/పని వారి సంఖ్య	సిఐఆర్‌పి అడ్మిషన్ తేదీ నాటికి 18.09.2024- నిల్.
8.	ప్రాసెస్ యొక్క సంధర్భాల కొరకు రుణదాతల జాబితాలు, సంబంధిత తేదీలు, గతంలో అందుబాటులోని రెండు సంవత్సరాల ఆర్థిక నివేదికలు (షెడ్యూలుతో)తోసహా తదుపరి వివరాలు లభించుట:	ఆసక్తి వ్యక్తపరుచు ఆహ్వాన వివరాలు (ప్రాసెస్ డాక్యుమెంట్)ను ఇమెయిల్ nandi.cirp@gmail.com పంపుట ద్వారా పొందవచ్చును.
9.	కోడ్ యొక్క సెక్షన్ 25(2)(హెచ్) క్రింద రీసొల్యూషన్ దరఖాస్తుల కొరకు అర్హత లభించునది:	వెబ్‌సైట్ www.ibbi.gov.in వద్ద అందుబాటులో ఉంది లేదా nandi.cirp@gmail.comవద్ద ఇమెయిల్ పంపుట ద్వారా కూడా పొందవచ్చును.
10.	ఆసక్తి వ్యక్తపరుచట స్వీకరణ కొరకు చివరి తేది	29.12.2024
11.	సదరు రీసొల్యూషన్ దరఖాస్తుల ప్రొవిజనల్ జాబితా జారీచేయు తేది	08.01.2025
12.	ప్రొవిజినల్ లిస్టుకు అభ్యంతరాలు దాఖలుచేయుట కొరకు చివరి తేది	13.01.2025
13.	ఆసక్తిగల రిసొల్యూషన్ దరఖాస్తుదారులు తుది జాబితా జారీచేసిన తేది	23.01.2025
14.	ఆసక్తిగల రీసొల్యూషన్ దరకాస్తుదారుకు రీసొల్యూషన్ ప్లాన్స్ కొరకు అభ్యర్ధన మరియు సమాచార మెమొరండం, ఎవల్యూషన్ మాట్రిక్స్ జారీచేయు తేది	28.01.2025
15.	రీసొల్యూషన్ ప్లాన్స్ దాఖలుచేయుట కొరకు చివరి తేది	27.02.2025
16.	ఇఓఐ దాఖలుచేయుటకు ప్రక్రియ ఇమెయిల్ ఐడి	nandi.cirp@gmail.com

తేది: డిసెంబర్ 14, 2024
ప్రదేశం: హైదరాబాద్
సం/- రాజేష్ చిల్లాలె
రీసొల్యూషన్ ప్రొఫెషనల్
IBBI/IPA-001/IP-P00699/2017-2018/11226
ఎఎఫ్ఎ చెల్లుబాటు తేది 25.10.2023
బి-725, వెస్టర్న్ ప్లాజా, ఓయు కాలనీ, హెచ్ఎస్ దర్గ, ఓయు కాలనీ, హైదరాబాద్-500008.

రాజ్యాంగంపై బిజెపి దాడి

- సిపిఎం ఎంపి ఆర్. సచ్చితానందం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

దేశ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ప్రస్తుతం రాజ్యాంగంపై దాడి జరుగుతోందని సిపిఎం ఎంపి ఆర్.సచ్చితానందం విమర్శించారు. ఆర్ఎస్ఎస్ సిద్ధాంతంలో భాగంగానే రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్ర పన్నుతున్నారని ధ్వజమెత్తారు. శుక్రవారం లోక్‌సభలో జరిగిన 75 ఏళ్ల రాజ్యాంగంపై చర్చలో సిపిఎం తరపు సచ్చితానందం మాట్లాడారు. 75 ఏళ్ల రాజ్యాంగం వేడుకను పురస్కరించుకుని దేశ ప్రజలకు సిపిఎం అభినందనలు తెలుపుతోందని అన్నారు. రాజ్యాంగం దాడిని ఎదుర్కొంటుందని అన్నారు. దేశ పార్లమెంటరీ ప్రజాస్వామ్య ఫరిడవిల్లడానికి ప్రధాన కారణమైన లౌకికవాదాన్ని, దేశ ప్రజలకు సమానత్వానికి దిక్సూచి అని అన్నారు. అయితే ప్రస్తుతం ఈ రెండింటిపైన తీవ్రమైన దాడికి అధికార పార్టీ పూనుకుంటుందని విమర్శించారు. దేశంలో కుల, మత, జాతి, లింగ విక్షవ లేకుండా ప్రజలందరికీ రాజ్యాంగం సమాన హక్కులు ఇచ్చిందని గుర్తు చేశారు. మైనార్టీలకు, సామాజిక అణచివేతకు గురైె దళిత, ఆదివాసీలకు రాజ్యాంగం హక్కులు కల్పించిందని తెలిపారు. అయితే ప్రస్తుతం ఆ హక్కులపై దాడి జరుగుతోందని పేర్కొన్నారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ హిందూత్వ సిద్ధాంతంతో రాజ్యాంగ ప్రాథమిక సూత్రాలకు విరుద్ధంగా వ్యహరిస్తున్నాయని విమర్శించారు. రాజ్యాంగాన్ని ఆర్ఎస్ఎస్ ఏనాడూ ఆమోదించలేదని గుర్తు చేశారు. ఆర్ఎస్ఎస్ సంఘ చాలక్ ఎంఎస్ గోల్వాల్కర్, మరో ఆర్ఎస్ఎస్ నేత, జనసంఘ అధ్యక్షుడు దీన్‌దయాల్ ఉపాధ్యాయ రాజ్యాంగానికి వ్యతిరేకంగా ప్రసంగాలు చేశారని, ఆర్టికల్స్ రాశారని గుర్తు చేశారు. ఆ సిద్ధాంతంతోనే ప్రస్తుతం దేశంలోని మంత్రులు, కీలక పదవుల్లో ఉన్న వారు రాజ్యాంగాన్ని మార్చాలని ప్రకటనలు చేస్తున్నారని విమర్శించారు. రాజ్యాంగంలో శాస్త్రీయ ఆలోచనను తొలగించాలనే ప్రయత్నం జరుగుతోందని, అందుకే ప్రభుత్వంలో ఉన్నవారు అశాస్త్రీయమైన వ్యాఖ్యలు, చర్యలు చేపడుతున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం నియమించిన రాష్ట్రాల గవర్నర్లు సైతం రాజ్యాంగ వ్యతిరేక ఆలోచనతో ఉన్నారని ధ్వజమెత్తారు. దేశంలో రాజ్యాంగ సంస్థలు దాడికి గురవుతున్నాయని, న్యాయ వ్యవస్థ, సివిల్ సర్వీస్, ఆర్మ్‌డ్ ఫోర్స్ వంటి వాటిపై కూడా దాడికి జరుగుతోందని విమర్శించారు. దేశ ప్రజల హక్కులను కాపాడాల్సిన అవసరం ఉందని, అప్పుడే ప్రజాస్వామ్యం బతుకుతుందని పేర్కొన్నారు.

ధన్‌ఖర్, ఖర్గే మధ్య

మాటల యుద్ధం

- నేను రైతు బిడ్డను.. నేను రైతుకూలీ కొడుకును
- అవిశ్వాస తీర్మానంపై చర్చకు ప్రతిపక్షం పట్టు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

రాజ్యసభలో శుక్రవారం ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖర్, ప్రతిపక్ష నేత మల్లిఖార్జున ఖర్గే మధ్య మాటల యుద్ధం సాగింది. అవిశ్వాస తీర్మానంపై చర్చ చేపట్టాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. వాయిదా తీర్మానాలను స్వీకరించాలని ప్రతిపక్షాలు కోరాయి. ఆ సమయంలో ఛైర్‌లో ఉన్న ధన్‌ఖర్ మాట్లాడుతూ.. గడిచిన 30 ఏళ్లలో ఎన్ని సార్లు రూల్ 267 వాడారో తనకు తెలుసు అన్నారు. మీ విజ్ఞతకే ఈ విషయాన్ని వదిలి వేస్తున్నట్లు చెప్పారు. రికార్డు స్థాయిలో రూల్ 267 కింద వాయిదా తీర్మానాలను ఇచ్చినట్లు ధన్‌ఖర్ పేర్కొన్నారు. ప్రతిపక్షాలు పట్టుపట్టడంతో.. ఛైర్మెన్ ధన్‌ఖర్ సీరియస్ అయ్యారు. నేను రైతు బిడ్డను, నేను ఎటువంటి బలహీనతను ప్రదర్శించబోనని అన్నారు. ఈ దేశం కోసం ప్రాణాలిస్తాను, ఓ రైతు బిడ్డ ఎలా ఈ స్థానంలో కూర్చున్నారన్న విషయాన్ని జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. మీ వెకిలి చేష్టలు అందరికీ తెలుసు అని, నేను చాలా ఓపిక పట్టాను, కానీ నేటి రైతు కేవలం పంటపొలాలకే పరిమితం కాదు అని అన్నారు. రూల్స్‌ను చదువుకోవాలని, ఒకవేళ మోషన్ మూవ్ చేస్తే అది 14 రోజులు పడుతుందన్నారు. మీరు టైం తీసుకుని వచ్చి చర్చించండి, లేదంటే నేనే మీవద్దకు వచ్చి చర్చిస్తానన్నారు.ఆ సమయంలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ మీ రైతు బిడ్డ అయితే, నేను ఓ రైతుకూలీ కుమారుడిని అని అన్నారు. రైతు బిడ్డను అవమానిస్తున్నట్లు మీరు ఆరోపిస్తున్నారని, కానీ నేను ఓ కూలీ బిడ్డను అని మీకు చెబుతున్నాని ఖర్గే అన్నారు. మీరు చేసే ప్రశంసలు వినడానికి మేం సభకు రాలేదని ఖర్గే పేర్కొన్నారు. మీరు ఎటువంటి ప్రశంసలు వినాలనుకుంటున్నారో తనకు తెలుసు అని ధన్‌ఖర్ కౌంటర్ ఇచ్చారు. ప్రతిపక్ష పార్టీ వ్యవహరిస్తున్న తీరు తనను వ్యక్తిగతంగా బాధకు గురిచేస్తోందని అన్నారు. తనకు వ్యతిరేకంగా తీర్మానం తీసుకురావడం తప్పు కాదు అని, కానీ రాజ్యాంగ వ్యతిరేకంగా ఆ ప్రక్రియ సాగుతోందని అన్నారు. ప్రతి రోజు ఛైర్మెన్‌పై ఫిర్యాదులు చేస్తున్నారన్నారు. తన ఛాంబర్‌కు వచ్చి మాట్లాడాలని, అధికార, ప్రతిపక్ష నేతలతో చర్చకు సిద్ధంగా ఉన్నట్లు ధన్‌ఖర్ తెలిపారు. ఆ సమయంలో ఖర్గే మాట్లాడుతూ.. ఛైర్మెన్ తనను గౌరవించడం లేదని, అలాంటప్పుడు మిమ్మల్ని ఎలా గౌరవిస్తానని, మీరు నన్ను అవమానిస్తున్నారని అన్నారు. ఆందోళన కొనసాగడడంతో.. సభ సోమవారానికి వాయిదా పడింది.

తక్షణమే కాల్పుల విరమణ

ఐరాస జనరల్ అసెంబ్లీ డిమాండ్

న్యూయార్క్ : గాజాలో తక్షణమే కాల్పుల విరమణ పాటించాలని ఐరాస జనరల్ అసెంబ్లీ డిమాండ్ చేసింది. ఇందుకు సంబంధించిన తీర్మానాన్ని జనరల్ అసెంబ్లీలో బుధవారం ప్రవేశపెట్టగా మొత్తం 193 సభ్యులకు గాను 158 మంది దీనికి మద్దతు తెలిపారు. తొమ్మిది మంది వ్యతిరేకించగా, 13 మంది ఓటింగ్‌కు దూరంగా ఉన్నారు.

సందీప్ ఘోష్‌కు బెయిల్

కొల్‌కతా : పశ్చిమ బెంగాల్‌లో ఆర్‌జికర్ ఆసుపత్రికి చెందిన జూనియర్ డాక్టర్‌పై హత్యాచారం జరిగిన కేసులో మాజీ ప్రిన్సిపాల్ సందీప్ ఘోష్‌కు బెయిల్ లభించింది. సీల్దాహ కోర్టులోని అదనపు చీఫ్ జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ శుక్రవారం ఈ మేరకు ఉత్తర్వులు ఇచ్చారు. అయితే ఈ హత్యాచారం కేసులో బెయిల్ మంజూరు అయినా సందీప్ ఘోష్ జైలు నుంచి విడుదలయ్యే అవకాశం లేదు. ఆర్‌జికర్ ఆసుపత్రిలో ఆర్థిక అక్రమాల కేసులో సందీప్ ఘోష్ జ్యూడిషియల్ రిమాండ్‌లో ఉన్నారు.

2026 ఎన్నికల్లో లూలా పోటీ

బ్రసీలియా: బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లూలా డసిల్వా 2026 అధ్యక్ష ఎన్నికల్లో తిరిగి పోటీ చేయనున్నారు. అధ్యక్షుని సోషల్ కమ్యూనికేషన్ సెక్రటరీ పౌలో పిమెంటా సిఎన్ఎన్ బ్రసిల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ వార్తలను ధ్రువీకరించారు. మెదడు రక్తనాళాల్లో తలెత్తిన సమస్యకు చికిత్స తీసుకున్న తరువాత లూలా ఆరోగ్యంగా బాగానే ఉన్నారని పిమెంటా తెలిపారు. ఆయన దేశానికి సమర్థవంతమైన నాయకత్వాన్ని అందిస్తున్నారని, ప్రతిపక్షాలే ఈ విషయంలో తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఆయన విమర్శించారు.

ఆరేళ్లలో రిటైరవుతా : బెర్నీ శాండర్స్



వాషింగ్టన్: వచ్చే ఆరేళ్లలో తాను రిటైరవనున్నట్లు సెనెటర్ బెర్నీ శాండర్స్ ప్రకటించారు. ఆయన ఇటీవలే అమెరికన్ పార్లమెంటుకు నాల్గవ పర్యాయం ఎన్నికయ్యారు. వచ్చే ఆరేళ్లవరకు ఆయన ఆ బాధ్యతల్లో కొనసాగుతారు. సెనేట్‌లో ప్రొగ్రెసివ్ బ్లాక్ నాయకుడు శాండర్స్ విదేశాల్లో అంతులే,ని యుద్ధాలకు మిలిటరీ బడ్జెట్‌యే కారణమని చెప్పాడు.కనీస వేతనం స్థానే సమగ్ర కార్మిక చట్టం తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు.

ఇయుతో సత్సంబంధాలు

- బ్రెగ్జిట్ మద్దతుదారుల ఆకాంక్ష

లండన్: యూరోపియన్ యూనియన్ నుండి బ్రిటన్ బయటకు రావాలని 2016 రిఫరెండమ్‌లో ఓటేసిన వారిలో అత్యధికులు ఇప్పుడు ఆ సింగిల్ మార్కెట్‌తో అనుసంధానం కావాలని కోరుకుంటున్నట్లు తాజాగా ఓ అధ్యయనం వెల్లడించింది. విదేశీ సంబంధాల యూరోపియన్ కౌన్సిల్ నిర్వహించిన ఈ అధ్యయనం తాలూకు నివేదికను రెండు రోజుల క్రితం విడుదల జేశారు. ఇయులో జనాభాపరంగా అయిదు అతి పెద్ద దేశాలైన ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, పోలండ్, స్పెయిన్ తోబాటు బ్రిటన్‌లో దాదాపు తొమ్మిది వేల మందిని సర్వే చేసినప్పుడు ఇయు, బ్రిటన్ మధ్య సన్నిహిత సంబంధాలు ఉండాలన్న డిమాండ గట్టిగా వినిపించిందని అది తెలిపింది. ఇంగ్లీష్ చానెల్‌కు ఇరువైపలా ప్రజలు ఇయు-బ్రిటన్ మధ్య సంబంధాలను పునస్సమీక్షించాల్సిన అవసరముందని ఈ అధ్యయన నివేదిక పేర్కొంది. అలా అని ఇయులో బ్రిటన్ తిరిగి చేరిపోవాలన్నట్లుగా భావించరాదని ఆ నివేదిక తెలిపింది. 2016 బ్రెగ్జిట్ రిఫరెండమ్‌లో 55 శాతం మంది ఇయు నుంచి బ్రిటన్ బయటకు రావాలన్న డిమాండ్‌కు మద్దతిచ్చారు.

(మొదటి పేజీ తరువాయి)

ఇది సంవిధాన్... సంఘ్ రూల్ బుక్ కాదు

బిజెపి మాట్లాడుతోంది. నెహ్రూ హయంలో అదెందుకు చేయలేదు? ఇదెందుకు చేయలేదు అంటున్నారు. అధికారంలో లేకున్నా, జీవించి లేకున్నా దేశం పూర్తి బాధ్యత నెహ్రూదేనా..?' 'ప్రతిదానికి నెహ్రూ పేరు ఎత్తేవాళ్లు.. దేశం కోసం వాళ్లు ఏం చేస్తున్నారో చెప్పగలరా..?' అని ప్రశ్నించారు. అయినప్పటికీ స్వాతంత్ర్య పోరాటం, జాతి నిర్మాణంలో ఆయన పాత్రను ఎవరూ చెరిపివేయలేరని అన్నారు. రాజ్యాంగం దేశానికి ఐక్యతా సందేశం ఇస్తే, బిజెపి ప్రభుత్వం విభజన రాజకీయాలు చేస్తోందని ప్రియాంక విమర్శించారు. అదానీ అంశంపై ప్రభుత్వం చర్చించేందుకు భయపడుతోందని అన్నారు. "సంభాల్ బాధిత కుటుంబాలకు చెందిన కొందరు నన్ను కలుసుకునేందుకు వచ్చారు. వారిలో ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు. ఒకరికి నా కుమారుడి వయస్సు ఉంటుంది. మరొకరికి 17 ఏళ్లు. వాళ్ల తండ్రి ఒక టైలర్. ఆయనకు ఒక డ్రీమ్ ఉంది. తన పిల్లలను బాగా చదివించి ఒకరిని డాక్టర్‌ను, మరొకరిని జీవితంలో స్థిరపడేలా చేయాలని అనుకునేవాడు. ఆయనను పోలీసులు కాల్చిచంపారు. తాను పెరిగి పెద్దయ్యాక తన తండ్రి కోరిక మేరకు డాక్టర్ అవుతానని 17 ఏళ్ల అద్నాన్ చెప్పాడు. అతని మనసులో అలాంటి ఆశలు, కలలకు అవకాశం కల్పించింది భారత రాజ్యాంగమే" అని ప్రియాంక అన్నారు.

ఉన్నావో అత్యాచారం, నిరుద్యోగం, వయనాడ్ విషాదం, ద్రవ్యోల్బణం వంటి అంశాలను ప్రియాంక తన ప్రసంగంలో ప్రస్తావించారు. ఉన్నావోలో అత్యాచార బాధితురాలి ఇంటికి వెళ్లానని, ఆమె తండ్రిని కలిసానని, వారు వ్యవసాయ భూమిని తగులపెట్టారని, సోదరులను కొట్టారని, తమకు న్యాయం జరగాలని ఆయన వాపోయారని సభ దృష్టికి ప్రియాంక తీసుకెళ్లారు. భారత రాజ్యాంగం మహిళలకు అధికారం ఇచ్చిందని, కానీ బిజెపి ఏలుబడిలో మహిళలపై దాడులు పెరిగిపోయాయని అన్నారు. తన హక్కుల కోసం వారు మరో పదేళ్లు వేచిచూడాలా? అని ప్రశ్నించారు. ప్రభుత్వం రైతులకు భద్రత కల్పించడం లేదని, నిరుద్యోగం, ద్రవ్యోల్బణానికి ఎలాంటి పరిష్కారం చూపించడం లేదని విమర్శించారు. ఈ ప్రభుత్వంలో ధనవంతులు ఇంకా ధనవంతులవుతుంటే, పేదవాళ్లు మరింత పేదవాళ్లవుతున్నారని ఆక్షేపించారు. పరోక్షంగా ప్రధానిని ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రజల్లోకి వెళ్లేందుకు 'కింగ్'కు ధైర్యం సరిపోవడం లేదన్నారు. గత 15 రోజులుగా తాను పార్లమెంటుకు వస్తున్నానని, అనేక అంశాలు సభలో ప్రస్తావించాల్సి ఉన్నప్పటికీ ప్రధానమంత్రి కేవలం 10 నిమిషాలే సభలో కనిపించారని అన్నారు. చివరగా 'సత్యమేయ జయతే' అంటూ ప్రియాంక తన చర్చను ముగించారు.

రాజ్యాంగం ఏకపార్టీ కృషి కాదు: రాజ్‌నాథ్ సింగ్

రాజ్యాంగం ఏక పార్టీ కృషి కాదని కాంగ్రెస్‌ను ఉద్దేశించి రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఒక పార్టీ రాజ్యాంగాన్ని హైజాక్ చేసేందుకు ప్రత్నించిందని విమర్శించారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏళ్లు కావస్తున్న సందర్భంగా లోక్‌సభలో జరిగిన ప్రత్యేక చర్చను ప్రభుత్వం తరపున కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభించారు. 'భారత రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26న ఆమోదించారు. రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏళ్లు అయిన సందర్భంగా ఈ సభకు, దేశ ప్రజలకు హృదయపూర్వక అభినందనలు తెలియజేసుకుంటున్నాను. సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక జీవనానికి సంబంధించిన అన్ని కోణాలను స్పృశిస్తూ జాతి నిర్మాణానికి రాజ్యాంగం మార్గం ఏర్పరిచిందని చెప్పగలను. దేశ సమున్నత విలువలకు అనుగుణంగా దేశ ప్రజలు రాజ్యాంగ నిర్మాణం చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని మా ప్రభుత్వం సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కాస్ విశ్వాస్, సబ్‌కా ప్రయాస్ స్ఫూర్తితో, భారత రాజ్యాంగంలో రాసిన ధర్మానికి అనుగుణంగా పని చేస్తోంది. ప్రగతిశీల, ఇన్‌క్లూజివ్, ట్రాన్స్‌ఫర్మేటివ్ రాజ్యాంగం మనది. పేద కుటుంబంలో పుట్టిన వ్యక్తి కూడా దేశ ప్రధాని కావచ్చు, రాష్ట్రపతి కావచ్చు" అని రాజ్‌నాథ్ తన చర్చలో పేర్కొన్నారు. వలసవాద పూర్వపు ప్రజాస్వామ్యాలు, వారి రాజ్యాంగాలు ఎంతోకాలం మనలేదని, కానీ భారత రాజ్యాంగం ఎన్ని సవాళ్లు ఎదురైనా మౌలిక స్ఫూర్తిని కోల్పోకుండా ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యంగా కీలక భూమిక పోషిస్తోందని అన్నారు. రాజ్యాంగ కస్టోడియన్‌గా సుప్రీంకోర్టు పాత్రను అంతా అంగీకరిస్తున్నామని చెప్పారు. రాజ్యాంగ పరిరక్షణ అనే మాట ఇవాళ వినిపిస్తోందని, అది అందరి బాధ్యత అని స్పష్టం చేశారు. ఎవరు రాజ్యాంగాన్ని గౌరవిస్తున్నారు, ఎవరు గౌరవించడం లేదనే విషయాన్ని కూడా మనం అవగతం చేసుకోవాల్సిన అవసరం కూడా ఉందన్నారు.

నమోదిత కార్యాలయం: 601 & 602, పెనిన్సుల బిజినెస్ పార్క్, 6వ అంతస్తు, టవర్ ఎ, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ పారెల్, ముంబాయి-400 013
డిసిబి బ్యాంక్

బహిరంగ ప్రకటన
అభరణాల వేలం కమ్ ఆహ్వాన నోటీసు

దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు డిసిబి బ్యాంక్ లిమిటెడ్ నుండి అభరణాలు ఎదురుగా వారిచే పొందిన రుణసౌకర్యాలు మొత్తం బకాయిలు చెల్లించుటకు నోటీసులు జారీచేయబడినాయి. మొత్తం బకాయిలు చెల్లించుటలో వారు విఫలమైన కారణంగా తాకట్టుపెట్టిన అభరణాల వేలం నిర్బంధంగా మేము నిర్వహిస్తున్నాము. డిసిబి బ్యాంక్ లిమిటెడ్ ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండా ఖాతా(లు) తొలగించుట/వేలం తేది(లు) మార్చే అధికారం కలదు. 21.12.2024న మ.12:00 గం.ల నుండి మ.03:00 గం.ల వరకు వేలం https://gold.samil.in ద్వారా ఆన్‌లైన్‌లో నిర్వహించబడును.

క్ర సం	ఖాతాదారుని ఐడి	ఖాతాదారుని పేరు	ప్రాంతం/ ప్రదేశం
1	106690575	ఉడమల రామకృష్ణ	అనంతపురం
2	106462205	ఆర్ రమేష్	అనంతపురం
3	106660024	షేక్ ఫారూక్	అనంతపురం
4	106640797	ఎరుకుల హరీష్	అనంతపురం
5	104360736	జె రాజ్యలక్ష్మి	అనంతపురం
6	106621623	పామిరెడ్డి మదనమోహన రెడ్డి	అనంతపురం
7	106664576	కంక సాయిబాబు	ఏలూరు
8	103015358	ఎర్రబోతుల సురేంద్రరెడ్డి	గుంటూరు
9	106344028	చేకూరి నిర్మల	గుంటూరు
10	102887523	పచ్చిగోళ్ల వెంకట వినోద్	కైకలూరు
11	102814989	నక్కిన సురేష్	కాకినాడ
12	107005772	కెంచుగుండు గణేష్	కర్నూలు
13	105351434	షేక్ అక్తరున్నిసా	కర్నూలు
14	105284690	కోట కొండ జయమ్మ	కర్నూలు
15	106473977	పఠాన్ యూసఫ్ ఖాన్	కర్నూలు
16	106300201	రామ్‌పోగు కరుణ	కర్నూలు
17	105362148	నీల పరమేశ్వరరావు	కర్నూలు
18	105362150	మోదంపురి నాగమణి	కర్నూలు
19	101289688	భావనం భాను ప్రతాప్‌రెడ్డి	నల్లపాడు
20	105430563	గోలి లీలా కృష్ణ	నల్లపాడు
21	102804787	ఆరేపల్లి గిరీష్ కుమార్	నల్లపాడు
22	106746462	కనుగుల సాయికిరణ్	ఒంగోలు
23	104420047	కోనేరు కలధరరావు	ఒంగోలు
24	104354169	కోనేరు కలధరరావు	ఒంగోలు
25	104242471	ముచ్చు అరుణ	పాయకారావుపేట
26	104321619	బలేపల్లి బి దొర	పాయకారావుపేట
27	102272173	కమన యశోద	పేరూరు
28	106695417	మొండి గణేష్	రాజమండ్రి
29	106078332	బండారు కవిత	రాజమండ్రి
30	106749782	ఉండ్రు కృష్ణవేణి	రాజమండ్రి
31	106501225	శ్రీ రామారావు దువ్వూరి	రాజమండ్రి
32	102808803	పిన్నం సత్యశ్రీ రవికుమార్	రాజమండ్రి
33	105370764	మాకినీడు నాగ విజయ బిహెచ్	రాజమండ్రి
34	105379263	బాదేటి దుర్గాప్రసాద్	రాజమండ్రి
35	102816375	కర్రి ఆంజనేయులు	రాజమండ్రి
36	104402290	పాలూరి రమణ	రాజమండ్రి
37	106710390	మల్ల వెంకట జగదీష్	రాజమండ్రి
38	105895391	ఆకుల సుజాత	రాజమండ్రి
39	106795980	బొప్పన చైతన్య కృష్ణ	రాజమండ్రి
40	105286322	మామిడిపల్లి ఆనంద్‌బాబు	రాజమండ్రి
41	102885366	పచ్చిపులుసు సతీష్ కుమార్	రాజమండ్రి
42	105389739	కోరుకొండ రామకృష్ణ	రాజమండ్రి
43	106012829	నూక చంద్రశేఖర్	శ్రీకాకుళం
44	106081989	వైశ్యరాజు నారాయణరాజు	శ్రీకాకుళం
45	105430488	గండ్ల నవ్య	తిరుపతి
46	104109793	కొల్లపురెడ్డి రాజరాజేశ్వ	విజయవాడ
47	105625616	తంపర సీతారామ్	విశాఖపట్నం
48	105088410	దలాయ్ సుమిత్ర	విశాఖపట్నం
49	102784957	ముంచెంగ్లె సుందర నాయర్	విశాఖపట్నం
50	106651045	రెబక వి ఎన్ వి సాంబమూర్తి	విశాఖపట్నం
51	106514445	కె వి ఎస్ గణేష్ శర్మ	విశాఖపట్నం
52	106345073	కండ్రేగుల కుసుమ	విశాఖపట్నం
53	104279071	యడ్ల నరసింహ సూర్యప్ర	విశాఖపట్నం
54	106487856	పనస జయలక్ష్మి	విజయనగరం
55	105391253	కరుమూరి అరవింద్‌బాబు	విజయనగరం
56	107024704	పిడుగు అప్పడుదొర	విజయనగరం
57	106418896	పాలిమరి కోటేశ్వరరావు	విజయనగరం
58	106942408	జలగడుగుల శ్రావణి	విజయనగరం
59	105398524	కర్రి ఉమామహేశ్వరరావు	విజయనగరం
60	105277510	నమ్మి గోపాలకృష్ణమూర్తి	విజయనగరం

షెడ్యూల్ వేలం తేది ముందు వరకు ఉన్న వడ్డీ మరియు చార్జీలుతో పూర్తి బకాయిలు చెల్లించే సౌలభ్యం సంబంధిత రుణగ్రహీతలు/తాకట్టుపెట్టిన వారికి చివరిగా ఒక అవకాశం ఇవ్వడమైనది విఫలమైతే ఈ అభరణాలు వేలం వేయడం జరుగుతుంది. ఒకవేళ వేలం సూచించిన వేలం తేదిలలో పూర్తికాలేకపోయినట్లయితే తదుపరి నోటీసు లేకుండా వేలం ఇతర రోజులు కొనసాగించబడును. బిడ్ల వేలం మరియు అంగీకారంలో పాల్గొనడం డిసిబి బ్యాంక్ యొక్క స్వంత అభీష్టానుసారం ఉంటుంది. దయచేసి గమనించవలసింది ఏమనగా వేలం "ఏది ఎక్కడ ఉందో", "ఆ పద్ధతి ఆధారం", "ఏది ఏమైనా ఆ పద్ధతిగా" మరియు "ఎలాంటి మద్దతు లేకుండా" జరుగును, అభరణాలకు సంబంధించి ఎలాంటి దావాలకు బాధ్యత వహించదు. వేలంలో పాల్గొనుటకు బిడ్డర్లు వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కొరకు https://gold.samil.in చూడండి.

తేది : 14.12.2024
సం/- అధీకృత అధికారి
డిసిబి బ్యాంక్ లిమిటెడ్

మీకోసం

మూడు కప్పుల నీళ్లలో రెండు తమలపాకులు, నాలుగు మిరియాలు వేసి మరిగించి, తేనె కలిపి గోరువెచ్చగా తాగితే దగ్గు, ఛాతినొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది.

జీవన సౌరభం

ఉన్నత వ్యక్తిత్వం కలిగివుంటే శత్రువు కూడా నిన్ను చూసి తలదించుకోక తప్పదు.

ప్రయోగం అంటే..

ధనుష్‌కి భౌతిక శాస్త్రం అంటే చిన్నప్పటి నుండి చాలా ఇష్టం. ఎప్పుడూ ఏదో ఒక ప్రయోగం చేస్తుండేవాడు. తనకి సైంటిస్ట్ కావాలని కోరిక. ఆ ఆలోచనను భౌతిక శాస్త్రం బోధించే రేవంత్ సార్ గుర్తించారు. ఖాళీ సమయం దొరికితే చాలు ల్యాబ్‌లోకి వెళ్ళి సైన్స్ పరికరాలను గమనించేవాడు. ధనుష్ ఆసక్తిని గమనించిన రేవంత్ సార్ అనుక్షణం ప్రోత్సహించేవారు.

ఒక రోజు ల్యాబ్‌లో రేవంత్ సార్, పిల్లలు కలిసి ప్రయోగం చేస్తుండగా ఒక్కసారిగా ల్యాబ్‌లో మంటలు వచ్చాయి. విద్యార్థులు అందరూ భయపడ్డారు. బయటికి వెళదాం అనుకుంటే డోర్ దగ్గరికి కూడా మంటలు వ్యాపించాయి. అందరూ కంగారు పడుతున్నారు. ఎటు వెళ్ళినా అటు వైపు మంటలు వస్తున్నాయి. ధనుష్ వెంటనే కుర్చీ తీసుకుని పక్కనే ఉన్న గ్లాస్ కిటికీని పగల కొట్టాడు.

కిటికీ ద్వారా ఒకరి వెంట ఒకరు అందరూ బయటకు వచ్చారు. తర్వాత నీళ్లతో మంటలు ఆర్పేసారు. తెలియని విషయం కనుగొనడమే ప్రయోగం కాదు, అనుకోని ప్రమాదం సంభవించినప్పుడు సమయస్ఫూర్తితో సమస్యను పరిష్కరించడం కూడా ప్రయోగం అని అందరూ ధనుష్‌ను మెచ్చుకున్నారు.

– కొంపల్లి విశిష్ట,
పదవ తరగతి,
జెడ్‌పిహెచ్‌ఎస్, జక్కాపూర్,
సిద్దిపేట జిల్లా.

సరైన నీడ ఏది?

పిల్లలూ, చింటూ చేపలు పట్టుకుని ఇంటికి వెళుతున్నాడు. ఎదురుగా కొన్ని నీడలు ఉన్నాయి. వాటిలో తన సరైన నీడను కనిపెట్టండి.

జవాబు : 4

నేను గీసిన బొమ్మ

డి.యశ్వంత్,
7వ తరగతి,
జెడ్‌పి హైస్కూల్,
నంగునూరు జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

భవిష్యత్తుకు భరోసా...

నేడు జాతీయ ఇంధన పొదుపు పరిరక్షణ దినోత్సవం

-కె.వెంకటప్పయ్య, మేనేజర్,
పైలెట్ సర్వీస్ స్టేషన్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్,
సెల్ : 9441249912

నేటి మన జీవితం పెట్రోలు, డీజిల్, విద్యుత్, సహజవాయువు తదితర ఇంధనాలతో ముడిపడివుంది. శక్తివనరులకు ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ అధికంగా ఉంది. మితిమీరిన రీతిలో జనాభా పెరుగుదల, అనూహ్యంగా పట్టణీకరణలు, నియంత్రణలు లేని వాహన వినియోగంతో ఇంధన అవసరాలు ఏటేటా రెట్టింపుస్థాయిలో పెరిగిపోతున్నాయి. మనిషి జీవన ప్రమాణాలు పెరగటంతో శక్తి వినియోగం అధికం కావటానికి కారణాలు. నేడు మనదేశంలో అనేక చోట్ల పెరిగిన విద్యుత్తు, ఇంధన, శక్తి డిమాండ్లతో ప్రకటిత, అప్రకటిత విద్యుత్‌కోతలు చూస్తూనే ఉన్నాం. లోఓల్టేజీ, హైఓల్టేజీ వంటి సమస్యలు ఎదురవుతూనే ఉన్నాయి. చాలాచోట్ల పవర్‌ప్లాంట్ల మూసివేతలు కూడా కొనసాగుతున్నాయి. ఇవన్నీ ఇంధన సంక్షోభానికి కారణాలుగానే చెప్పుకోవచ్చు. ఇవన్నీ ఇంధన సంక్షోభానికి సూచికలే. మనదేశంలో శక్తి ఉత్పత్తికంటే వినియోగమే ఎక్కువ. ప్రపంచం మొత్తంలో ఇంధన వినియోగంలో మనదేశం మూడోస్థానంలో ఉంది. ఓ వైపు సహజ ఇంధన నిక్షేపాలు క్రమంగా తరిగిపోతున్నాయి. ఈ పరిణామం ఇంధన భద్రకు సవాల్‌గా నిలుస్తోంది. మరోవైపు నానాటికీ అధికమవుతున్న ఇంధన వినియోగం వల్ల వాహన కాలుష్యం పెచ్చరిల్లుతోంది. ప్రజారోగ్యానికి తీవ్ర హాని వాటిల్లుతోంది. అవసరాల దృష్ట్యా ఇంధన వినియోగం తప్పనిసరి. కానీ వృథా మాత్రం జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత పౌరులుగా అందరికీ ఉంది. శిలాజ ఇంధన ఆధారిత ఆర్థిక వ్యవస్థల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిన నేపథ్యంలో ప్రత్యామ్నాయంగా సంప్రదాయేతర ఇంధన వనరులకు ప్రాధాన్యత ఎక్కువైంది. కాలుష్య రహితమైన ఆ తరహా వనరులను ఉత్పత్తి చేసుకోవాల్సివుంది.

ప్రపంచంలోనే మూడోస్థానం

శక్తి వినియోగంలో చైనా, అమెరికా తర్వాత మనదేశం మూడోస్థానంలో ఉంది. 2000 నుంచి మిలియన్ యూనిట్లు డిమాండ్ ఉండగా, 2021-22కు 13,79,812 మిలియన్లు. సరఫరా జరిగింది. 7,564 మి.యూనిట్ల లోటు నమోదైంది. వాతావరణంలో మార్పులు, వ్యవసాయ రంగంలో యాంత్రీకరణతో ఇంధన వినియోగం పెరుగుతూ వస్తోంది. వినియోగం రెట్టింపయ్యింది. 2022-23లో 15,11,214 మి.యూనిట్లకు చేరింది. అయితే అదే ఏడాది 15,03,650 మి.యూనిట్లు మాత్రమే సరఫరా జరిగింది. అంటే 7,564 మి.యూనిట్ల లోటు నమోదైంది. 2021-22 ప్రకారం సగటు వార్షిక తలసరి శక్తి వినియోగం 1,255 కిలోవాట్లు. 2020-21 కరోనా కాలంలో 12,75,534

తరిగిపోతున్న వనరులు

ప్రస్తుతం దేశవ్యాప్తంగా అన్ని రంగాల్లో నూతన సాంకేతిక ప్రమాణాలు, అధిక సామర్థ్యం కలిగిన పరికరాలను వినియోగిస్తే 15 శాతం మేర ఇంధనాన్ని ఆదా చేయొచ్చు. ఈ మేరకు ఇంధన సమర్థ వినియోగ బ్యూరో (బిఇఇ) నివేదిక తెలియజేస్తోంది. గృహాలు, వాణిజ్య సముదాయాల్లో మామూలు విద్యుత్ ఉపకరణాలను వాడటం వల్ల అధిక కరెంటు వినియోగం అవుతోంది. వాటిస్థానంలో బిఇఇ స్టార్ రేటింగ్ కలిగిన ఎల్ఈడీ లైట్లు, ఫ్యాన్లు, టీవీలు, ఫ్రిజ్‌లు, ఏసీలను వేడి నీటి కోసం సోలార్ వాటర్ హీటర్లను వినియోగించుకోవాలి. అవసరం లేనప్పుడు లైట్లు, ఫ్యాన్లు, ఏసీలను ఆపేయాలి. తద్వారా పెద్దమొత్తంలో విద్యుత్తు ఆదా అవుతుంది. వినియోగదారులకు బిల్లుల భారమూ తగ్గుతుంది. విద్యుత్ ఉపకరణాలను అంతర్జాలానికి అనుసంధానించి అవసరం మేరకు స్మార్ట్‌ఫోన్‌తోనే నియంత్రించొచ్చు. ఇళ్లపై సౌర ఫలకాలను ఏర్పాటుచేసుకుని విద్యుత్తు ఉత్పత్తి చేసే కర్బన ఉద్గారాల బెడద తగ్గి పర్యావరణానికి ఎంతో మేలు జరుగుతుంది.

> మనం నిద్ర లేచింది మొదలు...నిద్రపోయే వరకూ ఇంధన వనరులను వాడుతుంటాం. ఆఫీసుకు బయలుదేరాలంటే బండి (ద్విచక్ర వాహనం) లేదా కారు కావాలి. ఇందులో పెట్రోలు ఉంటేనే కదిలేది. ఇంట్లో, ఆఫీసు, పనిచేసే ప్రతి ప్రదేశంలోనూ కరెంట్ అవసరం..వంట చేసుకోవటానికి గ్యాస్ అవసరం. వీటిలో ఏది లేకపోయినా మన దైనందిన జీవితం అగచాట్లు, అవాంతరాలకు గురికావాల్సిందే. ఏ దేశమైనా అభివృద్ధి చెందాలన్నా, ఆర్థిక ప్రగతి సాధించాలన్నా ఇంధనం, శక్తి వనరులు కీలకం. ఇంతకాలం పెట్రోలు, డీజిల్, బొగ్గు వంటి శిలాజ ఇంధనాలపై అధికంగా ఆధారపడటంతో వాటి నిల్వలు తగ్గే కొద్దీ ధరలు నానాటికీ పెరిగిపోతున్నాయి. దాంతోపాటుగా వాతావరణం కాలుష్యం అధిగమవుతూ గగుర్పాటుకు గురిచేస్తోంది.

ప్రత్యామ్నాయ ఇంధన వనరులు

సంప్రదాయ ఇంధన వనరులైన బొగ్గు, పెట్రోలు, డీజిల్, సహజవాయువులు నానాటికీ తగ్గిపో తున్నాయి. డిమాండ్‌కు తగ్గా ఉత్పత్తి లేకపోవటమే ప్రధాన కారణం. కాలుష్య రహితమైన, పర్యావరణానికి అనుకూలమైన, పునరుత్పాదకమైన సౌరశక్తి, పవనశక్తి, బయోమాస్, టైడల్ శక్తి, జియోథర్మల్ శక్తి, వ్యర్థ పదార్థాల నుంచి తయారుచేసే శక్తి వనరులకు ప్రాధాన్యత పెరుగుతోంది. పట్టణాలు, గ్రామీణ మారుమూల ప్రాంతాలకు సైతం వీటిని సౌకర్యవంతంగా తీసుకెళ్లొచ్చు.

ఇవి పాటిస్తే మేలు

పరిశ్రమల్లో కాలం చెల్లిన మోటార్లను తొలగించి నూతన సాంకేతికతో కూడిన ఉత్పత్తి విధానాలను అనుసరించాలి. పట్టణ, నగర పాలక సంస్థల్లో పాత వీధి దీపాలను తొలగించి ఎల్ఇడి బబ్బులను అమర్చాలి. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి అవి రాత్రిళ్లు మాత్రమే వెలిగేలా నియంత్రించాలి. తద్వారా సుమారు 60 శాతం విద్యుత్తును ఆదా చేయొచ్చు. నీటి సరఫరాకు బిఈఈ స్టార్ రేటింగ్ కలిగిన మోటార్లను వినియోగించటం ద్వారా 30 శాతం కరెంట్ ఆదా అవుతుంది.

రవాణారంగంలో...

ముడి చమురును అధికంగా దిగుమతి చేసుకునే దేశాల్లో మనదేశం ఒకటి. దాదాపు 70 శాతానికి పైగా దేశీయ అవసరాలకు ముడి చమురును దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. రవాణా రంగంలో వాహనాలు నానాటికీ పెరుగుతుండటంతో వాయు కాలుష్యం పెచ్చరిల్లుతోంది. వాహనాలకు అవసరమైన చమురుకోసం మన దేశం విదేశీ మారక ద్రవ్యాన్ని ఖర్చుచేయాల్సి వస్తోంది. ప్రస్తుతం కొత్తగా తయారయ్యే వాహనాల నుంచి కర్బన ఉద్గారాలను తగ్గించేందుకు కేంద్రప్రభుత్వం బిఎస్ 6 ఇంజన్ నిబంధనలను తప్పనిసరి చేసింది. వాటివల్ల ఇంధన వినియోగమూ, ఆదా అవుతోంది. డీజిల్, పెట్రోలు వాహనాల స్థానంలో ఇథనాల్, విద్యుత్ వాహనాలు (ఇవిలు) వినియోగాన్ని వేగవంతం చేయాలి. ధరలు తక్కువగా ఉండటం, బ్యాటరీ భద్రతకు భరోసా ఉంటే ఆసక్తిచూపుతారు. రవాణారంగంలో వ్యక్తిగత వాహనాల వినియోగం తగ్గి ప్రజారవాణాకు ప్రాధాన్యత పెరగాలి. దీనికోసం ప్రభుత్వాలు బస్సులు, రైళ్ల సర్వీసులను అధికంగా పెంచాలి. ప్రత్యామ్నాయంగా నాణ్యమైన ఎలక్ట్రిల్, బ్యాటరీ వాహనాలను ప్రోత్సహించాలి. తద్వారా ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయి. పెట్రోలు, డీజిలు వాడకం తగ్గటమే కాకుండా రవాణా ఖర్చులు తగ్గి నిత్యావసర వస్తువులు ధరలు తగ్గే అవకాశంతో పాటు ఉద్యోగులకు, వ్యాపారస్తులకు నెలవారీ ఖర్చులు కూడా మిగులుతాయి.

"ఇంధనాన్ని పొదుపుగా వాడుదాం..అది మనందరి బాధ్యతగా భావిద్దాం"

రాష్ట్రాన్ని అదాని ప్రదేశ్‌గా మార్చారు

- కార్పొరేట్ల కోసమే జమిలి ఎన్నికలు : వి శ్రీనివాసరావు
- సిపిఎం ప్రకాశం జిల్లా మహాసభ సందర్భంగా చీమకుర్తిలో భారీ ప్రదర్శన, బహిరంగ సభ

ప్రదర్శనలో వి.శ్రీనివాసరావు, సిపిఎం నేతలు

ప్రజాశక్తి- చీమకుర్తి (ప్రకాశం జిల్లా)

కేంద్ర, రాష్ట్ర పాలకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అదానీ ప్రదేశ్‌గా మార్చారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. సిపిఎం ప్రకాశం జిల్లా 14వ మహాసభలో భాగంగా చీమకుర్తిలోని బూచేపల్లి కల్యాణ మండపం ప్రాంగణం (కామ్రేడ్ సీతారాం ఏచూరి నగర్)లో శుక్రవారం జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ప్రపంచాన్ని అదానీ అవినీతి కుదిపేస్తోందని, భారత ప్రతిష్టను అమెరికాలో తాకట్టు పెట్టారని వివరించారు. రాష్ట్రంలో ప్రకృతి వనరులన్నీ అదానీకి తాకట్టు పెట్టడానికి ప్రస్తుత ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. రాష్ట్రంలో మోదానీ పాలన సాగుతోందని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని అదానీ కబ్జా చేశారని తెలిపారు. పోర్టులు అదానీ పరమయ్యాయని, వేలాది ఎకరాలు అదానీకి కట్టబెడుతున్నారని వివరించారు. మోడీ గత పదేళ్లుగా చెప్పిన ఒక్క వాగ్దానాన్నీ నెరవేర్చలేదన్నారు. కార్పొరేట్ల కోసమే జమిలి ఎన్నికలను తెచ్చేందుకు మోడీ చూస్తున్నారని పేర్కొన్నారు. జమిలి ఎన్నికల వల్ల ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుందని, ఖర్చులు, భారాలు ప్రజలపై పెరుగుతాయని తెలిపారు. అధ్యక్ష తరహా పాలన కోసం మోడీ ప్రభుత్వం కుట్ర చేస్తోందన్నారు. జమిలి ఎన్నికల వల్ల ప్రాంతీయ పార్టీల ఉనికికే ప్రమాదం పొంచి ఉందని తెలిపారు. జమిలి ఎన్నికలకు టిడిపి, వైసిపి మద్దతు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వేలాది ఎకరాల భూములు కార్పొరేట్లకు ధారాదత్తం చేస్తున్నారని, ఒక్క పరిశ్రమ కూడా నెలకొల్పలేదని, ఒక్క ఉద్యోగం కూడా రాలేదని వివరించారు. స్మార్ట్ మీటర్లను పగలగొట్టండని యువగళం పాదయాత్రలో నారా లోకేష్ పిలుపునిచ్చారని, అయితే, టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్మార్ట్ మీటర్లను ఎందుకు బిగిస్తున్నారని ప్రశ్నించారు. సూపర్ సిక్స్ హామీలు అమలు ఊసే లేదని, మెగా డిఎస్‌సిపై చంద్రబాబు మొదటి సంతకం చేసి ఆరు నెలలైనా, ఎక్కడి ఫైలు అక్కడే ఉందని అన్నారు. ఇంటింటికీ ఉద్యోగం పిలుపుపోయి, ఇప్పుడు ఇంటింటికీ పారిశ్రామికవేత్త నినాదం చేస్తున్నారని, ఇది వినడానికి విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. మ్యాజిక్ పాలన చేయాలని చంద్రబాబు చూస్తున్నారన్నారు. వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారని, ప్రజల ఆదాయం పెరిగితేనే రాష్ట్రం బాగుపడుతుందని తెలిపారు. గతంలో జగన్ పాలనకు, నేటి చంద్రబాబు పాలనకు ఏ మాత్రమూ తేడాలేదని వివరించారు. జిల్లాలోని వెలుగొండ ప్రాజెక్టు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా ఉందన్నారు. మూడు లక్షల కోట్ల రూపాయలతో బడ్జెట్ ప్రవేశపెట్టి దానిలో రూ.350 కోట్లు మాత్రమే వెలిగొండకు కేటాయించారని, ఇలా అయితే ఈ ప్రాజెక్టు పూర్తి కావడానికి మరో పదేళ్లు పడుతుందని తెలిపారు. వెలిగొండ సంక్రాంతికి పూర్తవుతుందని గతంలో టిడిపి చెప్పేదని, జగన్ అధికారంలో ఉండగా ఉగాదికి పూర్తవుతుందని చెప్పేవారని, అసలు ఎప్పుడు పూర్తవుతుందో స్పష్టతే లేదని పేర్కొన్నారు. అసమానతలులేని సమాజం కోసం సిపిఎం పోరాడుతోందన్నారు. హక్కుల కోసం పోరాటాలను ఉధృతం చేస్తామని తెలిపారు. సభకు సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌డి హనీఫ్ అధ్యక్షత వహించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, కె.సుబ్బరావమ్మ, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కె.ఉమామహేశ్వరరావు, పూనాటి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

భారీ ప్రదర్శన

సభకు ముందు చీమకుర్తిలో భారీ ప్రదర్శన జరిగింది. ఆర్‌టిసి బస్టాండ్ సెంటర్ నుంచి బూచేపల్లి కల్యాణ మండపం వరకు ఈ ప్రదర్శన సాగింది. దీంతో, చీమకుర్తి ఎరుపెక్కింది. ప్రధాన ముందు భాగాన ఎర్రని జెండాలు చేతబూని మహిళలు కవాతు చేశారు. రోడ్డుకు ఇరువైపులా ఎర్రని తోరణాలు, ఎర్ర దుస్తులతో మహిళలు, నాయకుల ప్రదర్శన ఆకట్టుకుంది. డప్పు వాయిద్యాలు, మహిళల కోలాటాల నడుమ ప్రదర్శన ఉత్సాహపూరితంగా సాగింది. వాహనాలపై లెనిన్‌తోపాటు మోడీ, అదానీ విచిత్ర వేషధారణలు ఆకట్టుకున్నాయి. ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో పాడిన అభ్యుదయ గేయాలు అలరించాయి. ప్రజానాట్యమండలి నాయకులు వేదికపై నిర్వహించిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

గుకేశ్‌కు భారీ నజరానాలు

- ట్రోఫీతోపాటు రూ.11.45కోట్లు
- మూడు గేమ్‌ల గెలుపునకు రూ.5కోట్లు
- తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ రూ.5కోట్లు

ఫిడే నిర్వాహకులనుంచి ట్రోఫీ అందుకుంటున్న డి. గుకేశ్

చెన్నై: 18ఏళ్లకే ప్రపంచ చెస్ చాంపియన్ టైటిల్‌ను సాధించిన దొమ్మరాజు గుకేశ్‌కు భారీ నజరానాలు దక్కాయి. సింగపూర్ వేదికగా జరిగిన క్లాసికల్ ఫార్మాట్‌లో డిఫెండింగ్ చాంపియన్, చైనా గ్రాండ్‌మాస్టర్ డింగ్ లిరెన్‌ను ఓడించి గుకేశ్ వరల్డ్ చాంపియన్‌గా అవతరించాడు. లిరెన్‌తో జరిగిన 14 గేమ్‌ల పోరులో గుకేశ్ 7.5-6.5 పాయింట్ల తేడాతో గెలుపొందాడు. 58ఎత్తుల్లో 32 ఏళ్ల లిరెన్ ఆటకు చెక్ పెట్టి అత్యుత్తమ ప్రదర్శనతో చదరంగ రారాజుగా అవతరించాడు. చెస్ ప్రపంచ చాంపియన్‌గా నిలిచిన గుకేశ్‌కు ట్రోఫీతో పాటు రూ.11.45 కోట్ల (13 లక్షల 50 వేల డాలర్లు) ప్రైజ్‌మనీ లభించింది. అంతేకాకుండా మూడు గేమ్‌లు గెలిచినందుకు అదనంగా రూ.5.07 కోట్లు గుకేశ్‌కు అందాయి.

స్టాలిన్ రూ.5కోట్లు

ఫిడే ప్రపంచ చెస్ చాంపియన్‌షిప్ టైటిల్ గెలిచిన దొమ్మరాజు గుకేశ్‌కు రూ.5కోట్ల నగదు బహుమతి అందజేయనున్నట్లు తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రకటించారు. సింగపూర్‌లో జరిగిన వరల్డ్ చెస్ టోర్నీలో.. గుకేశ్ విశ్వవిజేతగా నిలిచిన విషయం తెలిసిందే. భారత గ్రాండ్‌మాస్టర్ గుకేశ్‌తో ఫోన్‌లో మాట్లాడారు సీఎం స్టాలిన్. వరల్డ్ టైటిల్ సాధించిన గుకేశ్‌ను ఆయన మెచ్చుకున్నారు. డిప్యూటీ సిఎం ఉదయనిధి స్టాలిన్ చేసిన సూచనను స్వీకరిస్తున్నట్లు సీఎం స్టాలిన్ తెలిపారు. చెస్ టైటిల్ విజేత గుకేశ్‌కు రూ.5 కోట్ల క్యాష్ ప్రైజ్ ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమైందన్నారు.

విశ్వనాథన్ ఆనంద్ శుభాకాంక్షలు

చరిత్రను తిరగరాస్తూ 18ఏళ్ల డి గుకేశ్ సంచలన ప్రదర్శనతో ప్రపంచ చెస్ ఛాంపియన్‌గా అవతరించాడు.

ఈ విజయంపై చెస్ దిగ్గజం విశ్వనాథన్ ఆనంద్ సోషల్ మీడియాలో మరో పోస్టుతో ఆకట్టుకున్నాడు. గుకేశ్ చిన్ననాటి ఫొటోను ఆనంద్ షేర్ చేశాడు. "ఇప్పుడీ పిల్లాడే కింగ్" అంటూ క్యాప్షన్ జోడించాడు. అండర్-13 పోటీల్లో భాగంగా ఆనంద్ చేతులమీదుగా గుకేశ్ ఐదేళ్ల కిందట ఛాంపియన్ బహుమతిని అందుకొన్నాడు. ఆ ఫొటోనే తాజాగా ఆనంద్ షేర్ చేశాడు.

ఆధిక్యత ఎవరిదో..?

- భారత్-ఆస్ట్రేలియా మధ్య మూడోటెస్ట్ నేటినుంచి
- ఉదయం 5.50గం॥లకు

బ్రిస్బేన్: బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భాగంగా బ్రిస్బేన్ వేదికగా శనివారం నుంచి మూడో టెస్ట్ ప్రారంభం కానుంది. ఐదు టెస్టుల సిరీస్‌లో భాగంగా జరిగిన తొలి రెండు టెస్టుల్లో ఇరుజట్లు ఒక్కో టెస్ట్‌లో గెలిచాయి. దీంతో మూడో టెస్ట్‌పై ఆసక్తి నెలకొంది. ఏ జట్టు ఈ టెస్ట్‌లో గెలిచి ముందంజ వేస్తుందోనని అభిమానులు వేచిచూస్తున్నారు. మూడోటెస్ట్ ప్రారంభానికి ముందే ఆసీస్ జట్టు తుదిజట్టును ప్రకటించడం విశేషం. రెండో టెస్ట్‌కు గాయం కారణంగా దూరమైన జోష్ హేజిల్‌వుడ్ మళ్లీ తిరిగి జట్టులోకి వచ్చాడు. బోలాండ్ స్థానంలో అతడు జట్టులో చేరాడు. శనివారం ప్రారంభమయ్యే టెస్ట్ సందర్భంగా క్యూరేటర్ డేవిడ్ సాండూర్స్కీ మాట్లాడుతూ... మ్యాచ్ కోసం భిన్నమైన పిచ్‌ను సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. సాధారణంగా సీజన్ ప్రారంభంలో పిచ్‌లు కొంచెం కొత్తగా ఉంటాయని.. అదే సమయంలో ఎక్కువ వేగం, బౌన్స్ కలిగి ఉంటాయన్నారు. సాధారణంగా ప్రతిసారీ ఇలాంటి పిచ్‌నే సిద్ధం చేస్తామన్నారు. ఇక్కడి పిచ్‌పై వేగంతో పాటు బౌన్స్‌ను రాబట్టవచ్చన్నారు. గబ్బాకు మంచి చరిత్రే ఉంది. పేస్, బౌన్స్‌కు స్వర్గధామం కాగా.. పిచ్‌పై బ్యాటింగ్ చేయాలంటే ఆసీస్ ప్లేయర్లు సైతం జంకుతారు. ఈ పిచ్‌పై ఎన్నో లో-స్కోరింగ్ మ్యాచులు నమోదైయ్యాయి. ఇప్పటి వరకు గబ్బా వేదిక టీమిండియా ఏడు టెస్టులు ఆడింది. ఇందులో ఐదింట్లో ఓటమిపాలై, ఒక్కసారి విజయాన్ని నమోదు చేసింది. మరో టెస్ట్ డ్రాగా ముగిసింది. 2021లో ఆస్ట్రేలియాను భారత జట్టు ఓడించింది.

జట్లు(అంచనా)...

ఇండియా: రోహిత్(కెప్టెన్), జైస్వాల్, గిల్, కోహ్లి, పంత్(వికెట్ కీపర్), నితీశ్‌కుమార్ రెడ్డి, సిరాజ్, బుమ్రా,సుందర్/అశ్విన్, పటీధర్, జడేజా

ఆస్ట్రేలియా: ఖవాజా, మెక్‌స్వీనీ, లబూషేన్, స్మిత్, హెడ్, మిచెల్ మార్ష్, అలెక్స్ కారీ(వికెట్ కీపర్), పాట్ కమిన్స్(కెప్టెన్), మిచెల్ స్టార్క్, నాథన్ లియాన్, జోష్ హేజిల్‌వుడ్.

చివరి లీగ్‌లో త్రీసా-గాయత్రి ఓటమి

బిడబ్ల్యుఎఫ్ ఫైనల్స్

హాంగ్జౌ: బిడబ్ల్యుఎఫ్ ఫైనల్స్ మహిళల డబుల్స్ చివరి రౌండ్‌లో భారత జంటకు నిరాశ తప్పలేదు. తొలి లీగ్‌లో ఓడిన భారతజంట.. రెండో లీగ్‌లో గెలిచి సెమీస్ రేసులో నిలిచినా.. శుక్రవారం జరిగిన నిర్ణయాత్మక మూడో, చివరి లీగ్ గేమ్‌లో వరుససెట్లలో ఓటమిపాలయ్యారు. 8వ సీడ్‌గా ఈ టోర్నీకి అర్హత సాధించిన త్రీసా-గాయత్రి జంట 17-21, 13-21తో జపాన్‌కు చెందిన సుయామా-షిడా పరాజయాన్ని చవిచూశారు. తొలి రెండో లీగ్ పోటీల్లో అద్భుత ప్రదర్శనను కనబర్చిన భారత జంట.. నిర్ణయాత్మక గేమ్‌లో ఆ స్థాయి ప్రదర్శనను కనబర్చలేకపోయారు. ఈ మ్యాచ్ కేవలం 49నిమిషాల్లోనే ముగిసింది.

వెంకటేష్ పుట్టినరోజు రెండోసాంగ్

నటుడు వెంకటేష్ పుట్టినరోజు సందర్భంగా 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్ర యూనిట్ శుభాకాంక్షలు తెలుపుతూ రెండోసాంగ్ ప్రోమోను శుక్రవారం విడుదల చేసింది. ఇప్పటికే ఈ చిత్రం నుంచి విడుదలైన 'గోదారి గట్టు మీద రామచిలకవే... గోరింటాకెట్టుకున్న చందమామవే' అనే పాట బాగా పాపులర్ అయ్యింది. సోషల్ మీడియాలో బారీగా రీల్స్ రూపంలో వైరల్ అవుతోంది. ఇప్పుడు 'మీను...' అంటూ సాగే పాట నుంచి ప్రోమోను మేకర్లు విడుదల చేశారు. త్వరలో పూర్తిసాంగ్ విడుదల చేస్తామని ప్రకటించారు. వెంకటేష్‌తోపాటు మీనాక్షీచౌదరి, ఐశ్వర్య రాజేష్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. జనవరి 14న ఈ సినిమా విడుదల కానుంది. దిల్ రాజు సమర్పణలో శిరీష్ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్నారు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68